Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

సోమవారం, మార్చి 03, 2025 | సంపుటి - 20 | సంచిక 152 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## తెలంగాణ అసెంబ్లీ, మండలి సమావేశాలు ప్రోరోగ్

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ మండలి సమావేశాలకు లైన్ క్లియర్ అయింది. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు జరపనుండగా దానికి గల సాంకేతిక సమస్యలు గవర్నర్ ప్రోరోగ్ తో సమసిపోయాయి. ఈ దఫా బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం ఉంటుందని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో గవర్నర్ ప్రసంగంతో సమావేశాలు మొదలు కావాలంటే గతంలో వాయిదా పడిన సభలను ప్రోరోగ్ చేయాల్సి ఉంటుంది.



మిగతాది 2లో

# సమస్యంతా కిషన్ రెడ్డితోనే

## నేను సిఎం అయ్యానని కిషన్ రెడ్డికి కడుపు మంట

### సీఎం సంచలన ఆరోపణలు..



**వరంగల్ ఎయిర్ పోర్టు తామే తెచ్చామని కిషన్ రెడ్డి అంటున్నారని మరి మెట్రో విస్తరణ రాలేదంటే ఆపింది కిషన్ రెడ్డే కదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం రాలేదంటే ఆపింది మోదీయే కదా అని దుయ్యబట్టారు. ప్రాజెక్టు వస్తే మోదీ ఖాతాలోనా? రాకపోతే రేవంత్ రెడ్డి ఖాతాలోనా? అని మండిపడ్డారు. తన కంటే చిన్నోడు రాష్ట్రానికి సిఎం అయ్యిండని కిషన్ రెడ్డికి కడుపు మంట అని రేవంత్ విమర్శించారు.**

వనపర్తి : సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రత్యర్థి పార్టీలపై తనదైన శైలిలో విరుచుకు పడ్డారు. బీఆర్ఎస్, బీజేపీలు అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నాయంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఎస్ఎల్‌బీసీలో 8 మంది ప్రాణాలు పోవడానికి కేసీఆరే కారణం అని అన్నారు. పదేళ్లు పాలమూరు వలసల గురించి కేసీఆర్ ఆలోచించారా అని ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టు కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదని సీఎం నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బీఆర్ఎస్ నేతలు దోచుకున్నారని ఆరోపించారు. పాలమూరు ద్రోహి కేసీఆర్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. తెలంగాణలో ప్రధాని మోదీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో కిషన్ రెడ్డి చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ తెలంగాణలో ఇచ్చింది రెండు ఉద్యోగాలేనని.. ఒకటి కిషన్ రెడ్డిది.. రెండోది బండి సంజయ్‌కి అని సీఎం వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏడాది కాకుండానే తమను దిగిపోమ్మంటున్నారని.. పాలమూరు బిడ్డ సీఎం అయితే

2లో




## రెండు రాష్ట్రాల్లో ఒకే ఓటర్ ఐడి నంబర్?

న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎపిక్ సంఖ్యలలో నకిలీని ఉదాహరించారు, రాష్ట్ర ఓటర్ల జాబితాలో నకిలీ ఓటర్లను జోడించడానికి బిజె, ఎన్నికల సంఘంతో కుమ్మక్కయిందని ఆరోపించారు. కాగా ఓటరు ఐడి కార్డులలో ఎపిక్ నంబర్లలో నకిలీలు ఉండటం వల్ల నకిలీ ఓటర్లు వచ్చారని ఎన్నికల సంఘం ఆదివారం స్పష్టం చేసింది. ఓటర్ల డేటాబేస్‌ను డిజిటల్ ప్లాట్ ఫామ్‌కు మార్చడానికి ముందు అనుసరించిన వికేంద్రీకృత, మాన్యువల్ యంత్రాంగం కారణంగా ఈ నకిలీలు జరిగాయని ఎన్నికల సంఘం పేర్కొంది. అయితే ఓటర్లందరికీ ప్రత్యేకమైన ఎపిక్ నంబర్‌లను అనుమతించడం ద్వారా ఈ నకిలీ సరిదిద్దబడుతుందని ఎన్నికల కమిషన్ తెలిపింది. పశ్చిమ బెంగాల్‌లో నకిలీ ఓటర్లను చేర్చడానికి బిజెపి, ఎన్నికల సంఘం కుమ్మకయ్యాయని మమతా బెనర్జీ గట్టిగా వాదిస్తున్నారు. వచ్చే ఏడాది పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఈ నకిలీ ఓటర్లను చేరుస్తున్నారని ఆమె నిందించారు. 'అన్ని జిల్లాల రుజువులు నా వద్ద ఉన్నాయి. అవి ఇవిగో. హర్యానా, గుజరాత్ ప్రజల పేర్లు పశ్చిమ బెంగాల్ వాసులతో, అదే ఎపిక్ నంబర్లు కలిగి ఉన్నాయి. ఎపిక్ అంటే ఎలెక్షన్ ఫోటో ఐడెంటిటీ కార్డు. నకిలీ ఓటర్లను పశ్చిమ బెంగాల్ జాబితాలో చేర్చారు' అని మమతా బెనర్జీ ఆరోపించారు. మహారాష్ట్ర, ఢిల్లీలోని ప్రతిపక్ష పార్టీలు ఈ ట్రిక్‌ను గుర్తించడంలో విఫలమయ్యాయి.

2లో

## దిగువ కోర్టుల తీర్పులపై మరోసారి సుప్రీం కోర్టు అసంతృప్తి



2

న్యూఢిల్లీ : హైకోర్టుల తీరుపై సర్వోన్నత న్యాయస్థానం మరొకసారి అసహనం వ్యక్తం చేసింది. తాము ఎన్ని సార్లు చెబుతున్నా కోర్టులు అధికార పరిధిని దాటుతున్నాయని, ఇది సరైన విధానం కాదని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

## కివిస్‌పై 44 పరుగులతో టీం ఇండియా గెలుపు



2

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో టీం ఇండియా, న్యూజిలాండ్ మధ్య ఆదివారం జరిగిన మ్యాచ్‌లో 250 పరుగుల విజయలక్ష్యాన్ని ఛేధించడంలో కివిస్ వెనుక పడింది. కన్ విలియమ్సన్, మిచెల్ శాంత్నర్, విల్ యంగ్ మినహా మిగతా బ్యాటర్లెవరూ క్రీజ్‌లో నిలబడలేక పోయారు.

# నిరంతర విద్యుత్ సరఫరాకు సన్నాహాలు



హైదరాబాద్ : వేసవి కాలం మొదలవవడంతో గృహ కరెంట్ వాడకం పెరిగింది. మరోవైపు పంటల సాగుకూ విద్యుత్ వినియోగమవుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ త్వరలోనే 17 వేల మెగావాట్లకు చేరుకునే అవకాశముంది. ఇప్పటికే రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 16,601 మెగావాట్లు నమోదైంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మక్తల్, గద్వాల్, ఆలంపూర్, ఇటిక్యాల, మానోపాడ్, నల్లగొండ జిల్లాతో పాటు శ్రీశైలం వరకు పెద్ద ఎత్తున పంటలు సాగు చేస్తున్నారు. వరి, కూరగాయల సాగే ఎక్కువగా ఉండడంతో విద్యుత్ డిమాండ్ సైతం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో వేసవిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా డిస్కమ్స్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించుకున్నాయి. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాయి. ఆఫీసర్లు ఏసీ రూములకే పరిమితం కావద్దని ఇటీవల ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు విద్యుత్ సరఫరాపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇటీవల విద్యుత్ డిమాండ్ 16 వేల మెగా వాట్లు దాటడంతో ప్రజాభవన్ లో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేస్తు దిశా నిర్దేశం చేశారు. డిమాండ్, సరఫరాకు మధ్య గ్యాప్ లేకుండా చూడాలని ఆదేశించారు. కరెంటు కోతలు, లైన్లలో సమస్యలు వస్తే అధికారులతోపాటు తనకు కూడా ఫోన్ చేయవచ్చని డిప్యూటీ సీఎం చెప్పడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ట్రాన్స్ కో ఉన్నతాధికారుల సూచనల మేరకు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ వారం రోజులుగా జిల్లాల పర్యటనలు చేస్తున్నారు. విద్యుత్ సరఫరాలో అవాంతరాలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశిస్తున్నారు. ఎక్కడ కరెంటు పోయినా రెప్పపాటులోనే ప్రత్యామ్నాయ మార్గాల నుంచి ఇవ్వాలని సూచిస్తున్నారు. 2,282 అదనపు ట్రాన్స్ ఫార్మర్లు : వేసవికి విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా అంతరాయాలు వచ్చే అవకాశం సైతం ఉంటుంది. దీంతో డిస్కంలు ఈ సమ్మర్ సీజన్ కు ముందుగానే ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ఉన్న వాటికి అదనంగా రాష్ట్ర వ్యాప్తంగా 2,282 అదనపు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేశారు. యాదాద్రి భువనగిరిలో 301, సిద్దిపేటలో 436, మెదక్‌లో 143, మహబూబ్ నగర్‌లో 352, నాగర్ కర్నూలులో 88, జోగులాంబ గద్వాలలో 75, వనపర్తిలో 77, నల్లగొండలో 398, సూర్యాపేటలో 305 ఇలా అవసరమైన ప్రతి జిల్లాలోనూ ట్రాన్స్ ఫార్మర్లు పెట్టారు. ప్రస్తుతం 95 శాతం వరకు పనులు పూర్తయ్యాయని, మరి కొన్ని త్వరలోనే ఏర్పాటు చేయిస్తామని టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండి ముషారఫ్ ఫారూఖీ తెలిపారు.

మిగతా 2లో

## నిజాయితీ ఉంటే ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై విచారణ జరిపించు..

### సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సవాలు



మీ రాజకీయ ప్రయోజనాల కోసం సాంకేతికపరమైన విషయాలు నిర్లక్ష్యం చేసి ఆదరబాదరగా ఎస్ఎల్బీసీ పనులు పరిగెత్తించారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. కార్మికులు వద్దని వారిస్తున్నా వినకుండా వారిని మృత్యు కుహరంలోకి నెట్టారు. వారి ప్రాణాలు బలితీసుకొని ఇప్పుడు కుహనా ఏడ్పులు ఏడుస్తున్నారని మండిపడ్డారు. నీకు నిజాయితీ ఉంటే ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించు! దోషులు ఎవరో తేల్చు అని హరీశ్‌రావు సవాలు విసిరారు. పచ్చి అబద్ధాలు, పిచ్చి సెంటిమెంట్లు

## కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం



రాజన్న సిరిసిల్ల : కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. సిరిసిల్ల పర్యటనలో భాగంగా కేటీఆర్ దేవుని గుట్ట తండాలో రైతులను కలిశారు. ఈ సందర్భంగా సాగునీరు లేక తాము పడుతున్న ఇబ్బందులను కేటీఆర్‌కు రైతులు వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకువచ్చి మల్కపేట రిజర్వాయర్‌లో పోస్తే దేవునిగుట్ట తండాలోని రైతులు వ్యవసాయం చేసేవారు. కేసీఆర్ మీద ఉన్న కోపం, ద్వేషంతో మేడిగడ్డలో జరిగిన కుట్రపూరిత ప్రమాదాన్ని సాకుగా చూపించడంతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోతున్నాయి. సిరిసిల్ల ప్రాంతంలోని చాలామంది రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాళేశ్వరం నీళ్లు రాక తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లోనూ వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు. మేడిగడ్డ పర్రెను రిపేర్ చేసి నీళ్లు ఇవ్వవచ్చు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాకు మండు వేసవిలో ఎర్రటి ఎండల్లో కూడా సిరిసిల్ల జిల్లాలోని అప్పర్ మానేరు ముత్తడి దుంకింది. మిడ్ మానేరు, అప్పర్ మానేరు నింపడంతో ఎర్రటి ఎండల్లో కూడా వాగులు

2లో

## ఏపిలో ఏడు ఎయిర్‌పోర్టులు .. తెలంగాణలో రెండోది రాబోతోంది

**ద్వితీయశ్రేణి నగరాలకు విమాన సౌకర్యం కల్పనకు ప్రధాని మోడీ కృషి**
**మామునూరు ఎయిర్‌పోర్టుతో వారసత్వ కట్టడాల సందర్శన సులభం**
**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లో ఏడు విమానాశ్రయాలు ఉన్నాయని, తెలంగాణలో హైదరాబాద్ శివారులోని శంషాబాద్‌లో విమానాశ్రయం ఒకటే ఉందని, ఇప్పుడు మరొకటి రాబోతోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలోని వరంగల్, భద్రాచలం, నిజామాబాద్, ఆదిలాబాద్ వంటి ద్వితీయశ్రేణి నగరాల్లో విమాన సదుపాయాలను కల్పించేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషిచేస్తోందని అన్నారు. పర్యాటకం, వాణిజ్యం కోసం వరంగల్‌తో అనుసంధానత కోసం వివిధ ఎయిర్‌లైన్స్‌తో చర్చలు ప్రారంభిస్తామని తెలిపారు.

మిగతా 2లో



# సమస్యంతా కిషన్ రెడ్డితోనే

ఓర్వలేకపోతున్నారంటూ విమర్శలు గుప్పించారు. వరంగల్ ఎయిర్‌పోర్టును తాతమే తెచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అంటున్నారని.. ప్రాజెక్టు వస్తే మోదీ ఖాతాలోకి.. రాకపోతే రేవంత్ రెడ్డి ఖాతాలోనా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సికింద్రాబాద్‌లో వరద బాధితులకు కిషన్ రెడ్డి ఏం చేశారని సీఎం నిలదీశారు. తన కంటే చిన్నోడు రాష్ట్రానికి సీఎం కావడం కడుపు మంటగా ఉందా.. అని ప్రశ్నించారు. కిషన్ రెడ్డి తన కాళ్లలో కట్టెలు పెట్టే పని చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో మెట్రో, ఆర్ఆర్ఆర్ విస్తరణను అడ్డుకున్నది కిషన్ రేడ్డే అని మరోసారి ఆరోపించారు సీఎం. ఎంపీలందరితో కలిసి ప్రధాని మోదీ వద్దకు వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. 'కిషన్ రెడ్డి.. మీ దగ్గర మోదీ, ఈడీ, సీబీఐ ఉండొచ్చు. ఎంతకాలం దర్యాప్తు సంస్థల పేరుతో బెదిరింపులకు పాల్పడుతారు. మేం భయపడం.' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తానే కిషన్ రెడ్డి ఇంటికి వెళ్లానని.. రాష్ట్రానికి ఇవి కావాలని అడిగినట్లు సీఎం చెప్పారు. కిషన్ రెడ్డికి మూసి పరివాహక ప్రాంత ప్రజలు ఓటు వేయలేదా అని సీఎం ప్రశ్నించారు. 'పాపం ప్రధాని మోదీకి మనకు ఏదో ఒకటి చేయాలనే ఆలోచనలోనే ఉన్నారు. ప్రధాని మోదీకి చేయాలని ఉన్నా.. కిషన్ రెడ్డి సైంధవుడిలా అడ్డు పడుతున్నారు.' అంటూ కేంద్ర మంత్రిపై సీఎం తీవ్ర ఆరోపణలు చేశారు. కిషన్ రెడ్డి తన రహస్య మిత్రుడు కేసీఆర్ దిగిపోయాడనే బాధలో ఉన్నాడని.. తెలంగాణకు సమస్య మోదీతో కాదని.. కిషన్ రెడ్డితోనే అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్.

## నిరంతర విద్యుత్ సరఫరాకు సన్నాహాలు

నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లను ఆయన జిల్లా కలెక్టర్లతో కలిసి ప్రారంభిస్తున్నారు. వీటితోపాటు పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ (పీటీఆర్)లు మరో 99 అదనంగా ఏర్పాటు చేశారు. టీజీఎస్పీడీసీఎల్ పరిధిలోని 33 కేవీ ఫీడర్ కొత్త విద్యుత్ లైన్లతో పాటు, 11 కేవీ ఫీడర్ల పరిధిలో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల మహబూబ్ నగర్, నారాయణపేటతోపాటు నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం ఇందుగుల సబ్ స్టేషన్, అలాగే నకిరేకల్ దగ్గర నిర్మితమవుతున్న ఆర్లగడ్డగూడెం 33 కేవీ ఫీడర్ నాణ్యతను సీఎండీ ముషారఫ్ ఫారూఖీ పరిశీలించారు. పంటల సాగుకు ఉచిత విద్యుత్ : పంటల సాగుకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తోంది. దీంతో సాగు విస్తీర్ణంతోపాటు విద్యుత్ వినియోగం సైతం పెరుగుతోంది. నల్లగొండ జిల్లాలో రెండేళ్ల క్రితం వరకు రెండువేల మెగావాట్ల విద్యుత్ వినియోగమయ్యేది. ఇప్పుడు అది 2,400 మెగావాట్లకు చేరింది. తెలంగాణలోని ప్రతి జిల్లాల్లో సాగునీటి లభ్యత ఆధారంగా విద్యుత్ వినియోగం ఉంటోంది. మెదక్ లో గతంలో 1,940 మెగావాట్లు వినియోగించగా అది 2,282 మెగావాట్లకు చేరింది. ఏ విధంగా చూసుకున్నా ఈ సమ్మర్ సీజన్ విద్యుత్ డిమాండ్ అంతకంతకూ పెరుగుతుండడంతోరాజధానితోపాటు జిల్లాలకు కూడా విద్యుత్ శాఖ ప్రాధాన్యత ఇస్తోంది.

## తెలంగాణ అసెంబ్లీ, మండలి సమావేశాలు ప్రోరోగ్

అయితే గత డిసెంబర్ లో ఇరు సభలు వాయిదా పడగా వాటిని ప్రోరోగ్ చేయడంతో కొత్త సమావేశాలు జరుపుకునేందుకు వీలు కలిగింది. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాసన సభ, శాసన మండలి సమావేశాలను ప్రోరోగ్ చేస్తున్నట్టు ఆదివారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. కాగా వచ్చే వారంలో తెలంగాణ బడ్జెట్ సమావేశాలు జరగనున్నట్టు సమాచారం. సభలు ప్రోరోగ్ కావడంతో బడ్జెట్ పనులను ప్రభుత్వం మరింత వేగవంతం చేసే అవకాశం ఉంది. బడ్జెట్ సమావేశాల అనంతరం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోద ముద్ర వేయడం కోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు కూడాఆ నిర్వహించే అవకాశాలున్నాయి.

## దిగువ కోర్టుల తీర్పులపై మరోసారి సుప్రీం కోర్టు అసంతృప్తి


ఒక కేసులో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.ఈ కేసులో ప్రతివాదిని కోర్టు విడుదల చేసిన తరువాత ఆ విషయం తెలిసీ హైకోర్టు అతని పెండింగ్ బెయిల్ దరఖాస్తుపై విచారణ జరిపిందని, ఒకసారి వ్యక్తి విడుదలైన తరువాత బెయిల్ దరఖాస్తుకు విలువ లేదని సుప్రీం కోర్టు పేర్కొన్నది. దానిని కొట్టివేయాలని, కోర్టు జోక్యం చేసుకుని అందులో తప్పొప్పులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేయకూడదని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు సంజయ్ కరోల్, మన్మోహన్‌తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది.

## కివిస్‌పై 44 పరుగులతో టీం ఇండియా గెలుపు

250 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ నిర్దేశిత 50 ఓవర్లలో మరో 27 బంతులు మిగిలి ఉండగానే 205 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో న్యూజిలాండ్‌పై టీం ఇండియా 44 పరుగుల తేడాతో విజయం సాధించి.. సెమీస్‌లో బెర్త్‌ను ఖరారు చేసుకుంది. సెమీస్‌లో ఆస్ట్రేలియాతో టీం ఇండియా తల పడనున్నది. 250 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన కివిస్ ఓపెనర్లు విల్ యంగ్, రుచిన్ రవీంద్రల్లో రవీంద్రను ఆరు పరుగులకే హార్దిక్ పాండ్యా బౌలింగ్లో అక్సర్ పటేల్ క్యాచ్ పట్టి పెవిలియన్ బాట పట్టించాడు. అటుపై 49 పరుగుల వద్ద వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో విల్ యంగ్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత వన్ డౌన్ బ్యాటర్‌గా వచ్చిన కేన్ విలియమ్సన్ .. సహచర బ్యాటర్లు ఔటవుతున్నా నిలకడగా ఆడుతూ 81 పరుగులు చేశాడు. కానీ 41వ ఓవర్‌లో అక్షర్ పటేల్ వేసిన చివరి బంతిని కేఎల్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి కేన్ విలియమ్సన్ ఔట్ కావడంతో కివిస్ ఆట కట్టించారు. డెరిల్ మిచైల్, టామ్ టాథమ్, గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ బ్రేస్ వెల్ ఎల్‌బీడబ్ల్యూ అయ్యారు. భారత్ బౌలర్లలో వరుణ్ చక్రవర్తి ఐదు వికెట్లు, కుల్దీప్ యాదవ్ రెండు, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఒక్కో వికెట్ తీశారు. తొలుత బ్యాటింగ్ చేసిన టీం ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 249 పరుగులు చేసింది. టీం ఇండియా సారథి రోహిత్ శర్మ 15, విరాట్ కోహ్లీ 11 పరుగులకే పెవిలియన్ బాట పట్టినా అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్‌లతో కలిసి శ్రేయాస్ అయ్యర్ జట్టు స్కోర్ పెంచేందుకు ప్రయత్నించాడు. శ్రేయాస్ అయ్యర్ 79 పరుగులు, అక్షర్ పటేల్ 42 పరుగులు, హార్దిక్ పాండ్యా 45 పరుగులు చేశారు. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ ఐదు, క్యేల్ జామియాసన్, విల్ ఓ రూర్కే, మిచెల్ శాంత్నర్, రచిన్ రవీంద్ర చెరో వికెట్ తీశారు.

## రూ.1,259 కోట్ల వ్యయంతో నాగార్జునసాగర్ కింద ఆరు కొత్త లిఫ్టులు మంజూరు

హైదరాబాద్: నల్లగొండ జిల్లాలో అదనంగా ఆరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లను ప్రారంభించి వచ్చే రెండేళ్ల కాలంలో వీటిని పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. వీటి ద్వారా జిల్లాలో మరో లక్ష ఎకరాల మేరకు సాగునీటి సదుపాయం కల్పించే దిశగా ప్రభుత్వం కార్యాచరణతో ముందుకు వెళ్తుంది. నాగార్జనసాగర్ ప్రాజెక్టు, ఎలిమినేటి మాధవరెడ్డి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్ట్ కింద రూ.1,259 కోట్ల వ్యయంతో మరో ఆరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లను ప్రతిపాదించి నిధులు మంజూరు చేసింది. వాటిలో రూ.692.40 కోట్లతో నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, రూ.219.90 కోట్లతో దున్నపోతులగండి%-%బల్నేపల్లి%-%చంప్లతండా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, రూ.229.25 కోట్ల వ్యయంతో బోతలపాలెయవాడపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, రూ.9.30 కోట్లతో తోపుచర్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, రూ.32.22 కోట్లతో వీర్లపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, రూ.75.93 కోట్ల వ్యయంతో కేశవాపురం కొండ్రపోలు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు ఉన్నాయి. వచ్చే రెండేళ్ల కాలంలో వీటిని పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇదిలా ఉండగా, ఇప్పటి వరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో ప్రధాన కాల్వలతో పాటు ముప్పై వరకు మేజర్, మైనర్ డిస్ట్రిబ్యూటరీలు, 31 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, 251 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు కింద మొత్తం 3, 47,550 ఎకరాలకు సాగునీటి సదుపాయం ఉంది.



## కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం

చెరువులను నింపి రైతులను కాపాడుకున్నం. సిరిసిల్ల జిల్లాలో వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. చూస్తూ ఊరుకోం. 48 గంటల్లో నీళ్లను వదిలి పెట్టకపోతే మంత్రి ఛాంబర్ ముందట ధర్నా చేస్తాం. ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని కేటీఆర్ హెచ్చరించారు. కేసీఆర్ మీద కోపం ఉంటే రాజకీయంగా తలపడాలి కానీ రైతులను గోస పెట్టొద్దు. ఇప్పటికే 450 మంది రైతులను రేవంత్ రెడ్డి పొట్టన పెట్టుకున్నాడు. కాంగ్రెస్ చెప్పిన రైతు డిక్లరేషన్‌లో ఒక్క మాటను కూడా నిలబెట్టుకోలేదు. రైతుబంధును కూడా వేయడం లేదు. ఈ ప్రభుత్వానికి కరెంటు ఇచ్చే తెలివి లేదు నీళ్లు ఇచ్చే తెలివి లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నీళ్లేమో పాతాళంలోకి పోయాయి.. నిధులేమో ఢిల్లీకి పోతున్నాయి.. నియామకాలు ఏమో గాల్లో కలిసిపోయాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను కాపాడుకోవడానికి వెంటనే నీళ్లను విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం మిడ్ మానేరులో 16 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఒక్క టీఎంసీ నీళ్లను మల్కపేట రిజర్వాయర్‌కు వదిలిపెట్టాలని కోరుతున్నాము. తాగునీటి అవసరాలకు మూడు టీఎంసీలు మాత్రమే కావాలి. తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాదు. ఇంకా 13 టీఎంసీల నీళ్లు మిడ్ మానేరులో ఉంటాయి. రైతులకు నీళ్లు విడుదల చేయకపోతే అన్నదాతలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తాం. రైతులు గుండె ధైర్యంతో ఉండి వ్యవసాయాన్ని కొనసాగించాలని కేటీఆర్ సూచించారు.

## ఏపిలో ఏడు ఎయిర్‌పోర్టులు.. తెలంగాణలో రెండోది రాబోతోంది

మామునూరు విమానాశ్రయం పునర్వినియోగంలోకి తీసుకురావడం ద్వారా వరంగల్ చుట్టుపక్కల ఉపాధి అవకాశాలు కూడా



మెరుగుపడనున్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. వరంగల్ విమానాశ్రయాన్ని ఉడాన్ స్కీమ్‌తో అనుసంధానం చేస్తూ కమర్షియల్ ఆపరేషన్స్ కు సంబంధించి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు. వరంగల్ మామూనూర్ ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్రం అనుమతించిన సందర్భంగా ఆదివారం హైదరాబాద్ కవాడీగూడలో పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి కిషన్ రెడ్డి ఆదివారం మీడియాతో మాట్లాడారు. చరిత్రాత్మకమైన ఓరుగల్లు పట్టణానికి విమాన సేవలను ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని, ఇందులో భాగంగానే చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న వరంగల్ శివారులోని మామునూరు బ్రౌన్ ఫీల్ విమానాశ్రయానికి కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపిందని అన్నారు. స్వాతంత్ర్యానికి ముందు దేశంలోనే అతిపెద్ద విమానాశ్రయంగా వరంగల్ (మామునూరు) ఎయిర్ పోర్టుకు గుర్తింపు ఉందని తెలిపారు. అంతటి పురాతనమైన ఈ విమానాశ్రయానికి పునర్వైభవం కల్పించడం ద్వారా ఈ ప్రాంతంలో అభివృద్ధికి బాటలు వేయాలని కేంద్రప్రభుత్వం భావిస్తోంది. వరంగల్లుకు కాకతీయుల నాటి వైభవాన్ని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని వివరించారు. రామప్ప దేవాలయానికి యునెస్కో అంతర్జాతీయ గుర్తింపు రాక ముందు గుర్తింపు కోసం పోటీపడిన సమయంలో అంతర్జాతీయ పర్యాటకులు వచ్చేందుకు ఎటువంటి సదుపాయం లేని రామప్ప దేవాలయానికి ఎందుకు గుర్తింపు ఇవ్వాలని నిరాకరించారని గుర్తు చేశారు. అయితే ప్రధానమంత్రి నరేంద్రమోడీ మామునూరు ఎయిర్‌పోర్టు ఏర్పాటు ద్వారా వరంగల్ నగరానికి అనుసంధానం చేయడం వల్ల అంతర్జాతీయ పర్యాటకులకు ఇబ్బంది ఉండదని ప్రధాని మోడీ హామీ ఇస్తూ లిఖితపూర్వకంగా ఇవ్వడం వల్ల రామప్ప ఆలయానికి యునెస్కో గుర్తింపు లభించిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వివరించారు. వరంగల్‌లో అనేక వారసత్వ కట్టడాలు ఉన్నాయని వీటికి యునెస్కో గుర్తింపు కల్పించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ అహర్నిశలు శ్రమించారని చెప్పారు. రామప్ప సహా పలు చారిత్రక కట్టడాలను సందర్శించేందుకు విదేశీ పర్యాటకులు చేరేందుకు ఈ ఎయిర్‌పోర్టు సులువుగా ఉంటుందని కిషన్ రెడ్డి అన్నారు. ఇందుకు గాను ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో రెండో విమానాశ్రయం ఏర్పాటుతో మరింత అభివృద్ధికి బాటలు వేస్తుందని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రధాని చిత్తశుద్ధితో ఉన్నారని అన్నారు. వరంగల్ విమానాశ్రయం అభివృద్ధితో తెలంగాణ రాష్ట్ర రూపురేఖలు మారుతాయని ఆయన చెప్పారు.

## తక్షణమే సమాధానం చెప్పాలని ఆదేశం

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ కీలక నేత, మాజీ ఎంపి విహనుమంత రావు ఇంట్లో మున్నూరు కాపు నేతల సమావేశంపై కాంగ్రెస్ అధిష్టానం సీరియస్ అయినట్టుగా తెలిసింది. ప్రతిపక్ష పార్టీల నేతలతో సమావేశమై సొంత ప్రభుత్వాన్ని తిట్టించడం ఏమిటని ఏఐసిసి ఆగ్రహం వ్యక్తం చేసినట్టుగా సమాచారం. ప్రభుత్వం బిసి కులగణన చేస్తే అభినందించాల్సింది పోయి విమర్శలా అంటూ విహెచ్, ఆదిశ్రీనివాస్, కేకేలపై ఏఐసిసి ఆగ్రహం వ్యక్తం చేసినట్టుగా తెలిసింది. కాంగ్రెస్ లీడ్ చేయాల్సిన సమావేశానికి ప్రతిపక్ష పార్టీలను పిలవడం ఏమిటని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సైతం వారిని ప్రశ్నించినట్టుగా తెలిసింది. దీనిపై తక్షణమే సమాధానం చెప్పాలని వారిని ఆదేశించినట్టుగా సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం బిసి కులగణన చేపట్టి బిసిలకు దక్కాల్సిన రిజర్వేషన్లను కల్పిస్తామన్న హామీ ఇచ్చింది. ఇందుకు కాంగ్రెస్ పార్టీ స్వయంగా పార్టీలోని బిసి సామాజిక నేతలో భేటీ నిర్వహించి, కుల గణన ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించింది. దీంతోనే ఏకతాటిపైకి బిసి సామాజిక వర్గాలు, ఆయా కుల సంఘాలు సమావేశాలు నిర్వహించుకొని తమ బలాన్ని నిరూపించుకోవాలని చూస్తున్నాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో యాదవ కుల సంఘం ప్రత్యేకించి మీటింగ్ ఏర్పాటు చేసుకొని, రాజకీయంగా తమ సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయాన్ని బయటపెట్టింది. తాజాగా మున్నూరు కాపు సంఘం నేతలు శనివారం ప్రత్యేకంగామాజీ పిసిసి చీఫ్, మాజీ ఎంపి వి.హనుమంతరావు నేతృత్వంలో ఆయన ఇంట్లోనే మున్నూరుకాపు నేతలంతా సమావేశం అయ్యారు. ఇందులో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నుంచి కీలక నేతలు హాజరవ్వడంతో ఏఐసిసి ఆగ్రహం వ్యక్తం చేసినట్టుగా తెలిసింది.

## నిజాయితీ ఉంటే ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై విచారణ జరిపించు..

నోటికి వచ్చినట్టు కారు పూతలు బంద్ చెయ్ అని మండిపడ్డారు. ఒర్రితే పనులు కావు ఒళ్ళు వంచి పని చేస్తే పనులవుతాయని స్పష్టం చేశారు. 15 నెలలు అయినా నీకు జ్ఞానోదయం కాకపోవడం తెలంగాణ దౌర్భాగ్యం అని హరీశ్‌రావు విమర్శించారు. అసలు వాస్తవాలు మీకు తెలియక కాదు, అతి తెలివితో జనాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం నీది అని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం 3900 కోట్లు ఖర్చు చేసి ఎస్ ఎల్ బీ సీ సొరంగం 11.48 కిలోమీటర్లు తవ్విన విషయాన్ని ఎందుకు దాచిపెడుతున్నారని ప్రశ్నించారు. నిధులు ఖర్చు చేయకుండానే 11.48 కిలోమీటర్ల సొరంగం పనులు అయ్యాయా? మీ హయాంలో డిండి ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదనేది అది అసలు నిజమని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో ప్రాజెక్టుల పనులు ఆగలేదు కనుకే రేవంత్ రెడ్డి అపుడు ఏం మాట్లాడలేదని హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ అంటే పచ్చని పంటలు, రేవంత్ రెడ్డి అంటే పచ్చి అబద్ధాలు అని ప్రజలకు స్పష్టంగా అర్థమైందని తెలిపారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రితో మర్యాదపూర్వక సంబంధాలను నిర్వహించామన్నారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి తరపున సూట్ కేసులు మోయలేదని.. ప్రజాభవన్‌లో కూర్చోబెట్టి పాదసేవ చేయలేదని.. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టలేదని తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు యథేచ్ఛగా రోజుకు 10వేల క్యూసెక్కులు తరలించుకుపోతున్నడని హరీశ్‌రావు తెలిపారు. ఇదేందని మేం ప్రశ్నిస్తే అడ్డుకోవాల్సింది పోయి, మా మీద రంకెలు వేస్తున్నారని మండిపడ్డారు. నీకు చాతనైతే కృష్ణా నీటి విషయంలో చంద్రబాబుపై యుద్ధం ప్రకటించు.. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. బీజేపీతో పగలు కుస్తీ రాత్రి దోస్తీ అని ఎద్దేవా చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనను సందర్శించడానికి వచ్చిన బీఆర్ఎస్ నాయకులను ఎందుకు ఆపారని ప్రశ్నించారు. బీజేపీకి ఎందుకు స్వాగతం పలికారని అడిగారు. ఇప్పటివరకు ప్రమాదంపై బీజేపీ పల్లెత్తు మాట మాట్లాడలేదని అన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై ఎన్డీయే స్పందించదని.. చిన్నారెడ్డి చేసిన ఆరోపణలపై సీబీఐ, ఈడీ, ఐటీ విచారించవని హరీశ్‌రావు విమర్శించారు. ఒకరు కొట్టినట్టు, మరొకరు ఏడ్చినట్టు చేసే డ్రామాలు బంద్ చేయాలన్నారు. ఇద్దరు కలిసి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టకండని సూచించారు.

## రెండు రాష్ట్రాల్లో ఒకే ఓటర్ ఐడి నంబర్?

'కానీ మేము గుర్తించాము. బిజెపి ఇలా చేసే మహారాష్ట్ర, ఢిల్లీలో గెలుపొందింది. వారిప్పుడు పశ్చిమ బెంగాల్‌ను లక్ష్యం చేసుకున్నారు. మేము తీవ్రంగానే ప్రతిస్పందిస్తాం' అన్నారు. 'ఎన్నికల సంఘం అండదండలతోనే బిజెపి ఓటర్ల జాబితాను తారుమారు చేస్తోంది' అని మమతా బెనర్జీ ఆరోపించారు. ఎన్నికల సంఘం మమతా బెనర్జీ పేరెత్తకుండానే వివరణ ఇచ్చింది. వివిధ రాష్ట్రాలలో ఒకే ఎపిక్ నంబర్‌తో ఉన్న కార్డుల గురించి సామాజిక మాధ్యమంలో, మీడియాలో వస్తున్న వార్తలను గమనించామంటూ వేర్వేరు రాష్ట్రాలలో కొందరి ఓటర్ల ఎపిక్ నంబర్ అదే మాదిరి ఉండిఉండొచ్చని, కానీ అసెంబ్లీ నియోజకవర్గం, పోలింగ్ బూత్ వంటివి ఒకటై ఉండవనిపేర్కొంది. ఎపిక్ నంబర్‌తో సంబంధం లేకుండానే ఓటరు తన నియోజకర్గంలో ఓటేయొచ్చు అని తెలిపింది. అంతేకాక ఎరోనెట్ 2.0 ప్లాట్‌ఫామ్‌ను అప్‌డేట్ చేస్తామని, ప్రత్యేకమైన ఎపిక్ నంబర్‌తో ఎపిక్ నంబర్‌ను సరిదిద్దుతామని తెలిపింది.ఇదిలావుండగా సీనియర్ బిజెపి నాయకుడు, పశ్చిమ బెంగాల్ కోఇన్‌ఛార్జ్ అమిత్ మాలవీయ స్పష్టీకరణ ఇస్తూ 'మమతా బెనర్జీ మరో అబద్ధం చెబుతోంది. 2026లో ఓడిపోతానన్న భయంతో తప్పుడు సమాచారాన్ని వ్యాపింపజేస్తోంది. ఎన్నికల విధానంలో ఓటర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తోంది' అంటూ 'ఎక్స్' పోస్ట్ పెట్టారు. అంతేకా ఆయన ఓటర్ల జాబితా నుంచి బంగ్లాదేశీలు, రొహింగ్యాల పేర్లను తొలగించాలని ఆయన ఎన్నికల సంఘాన్ని కోరారు.

## కేంద్ర మంత్రి రక్షా ఖడ్సే కూతురికి తప్పని పోకిరీ వేధింపులు

ముంబై: కేంద్ర యువజన వ్యవహారాల సహాయ మంత్రి రక్షా ఖడ్సే జల్‌గావ్ జిల్లాలోని ముక్తాయ్‌నగర్‌లో శివరాత్రి సందర్భంగా జరిగిన ఓ కార్యక్రమంలో కొందరు పోకిరీ యువకులు తన కుమార్తెను వేధించారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి ఆమె ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు చేసేప్పుడు ఆమె వెంట చాలామంది పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు ఆమె వెంట ఉన్నారు. 'మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం కొథాలీలో సంత్ ముక్తాయ్ యాత్ర నిర్వహిస్తుంటారు. మొన్న నా కూతురు స్నేహితులతో కలిసి ఆ యాత్రకు వెళ్తానని కోరడంతో సెక్యూరిటీ సాయంతో అక్కడక పంపించాను. ఈ సందర్భంగా ఆమెను కొందరు పోకిరీ యువకులు వెంబడించి వేధించారు. అడ్డుకున్న భద్రతా సిబ్బందిపైనా దురుసుగా ప్రవర్తించారు. గుజరాత్ పర్యటన నుంచి రాగానే నా కూతురు ఈ విషయం చెప్పింది. ఓ ఎంపీ లేదా కేంద్ర మంత్రి కుమార్తెకే ఈ దుస్థితి అంటే%ౌ%సాధారణ మహిళల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. దీనిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాను. నేను న్యాయం కోసం ఓ తల్లిగానే పోలీస్ స్టేషనుకు వచ్చాను. ఎంపీగానో, కేంద్ర మంత్రిగానో కాదు' అని పోలీస్ స్టేషన్ బయట ఆమె విలేకరులకు తెలిపారు. రక్షా ఖడ్సే మామ, మాజీ మంత్రి ఏక్‌నాథ్ ఖడ్సే ఇదే అంశంపై మాట్లాడుతూ ' ఈ పోకిరీ యువకులపై గతంలోనూ పోలీసులకు ఫిర్యాదులు అందాయి. వారు కరుడుగట్టిన నేరస్థులు. మహారాష్ట్రలో మహిళలపై నేరాలు ఘోరాలు పెరుగుతున్నాయి. నేరస్థులు పోలీసులకు భయపడ్డం లేదు. బాధిత యువతులు ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడం లేదు. వారి తల్లిదండ్రులు కూడా తమ కుమార్తెల పేర్లు బయటకు రాకూడదని భావిస్తున్నారు. మాకు ప్రత్యామ్నాయం లేకనే ఫిర్యాదు చేశాము' అన్నారు. 'పోలీస్ స్టేషన్‌కు వెళితే రెండు గంటలు మమ్మల్ని కూర్చోబెట్టారు. అమ్మాయి విషయం కావడంతో పునరాలోచించుకోమని పోలీసులు కోరారు. ఆ పోకిరి యువకులు పోలీసులపైనా దాడి చేసిన సందర్భాలున్నాయి. వాళ్లు ఎంతకు తెగిస్తారో ఊహించుకోవచ్చు. వాళ్లకు రాజకీయ నాయకుల అండ పుష్కలంగా ఉంది. ఈ విషయాన్ని డిఎస్పీ, ఐజితోనూ మాట్లాడాను' అని రక్షా ఖడ్సే తెలిపారు. ముక్తాయ్‌నగర్ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ కుషానత్ పింగ్డే మాట్లాడుతూ నిందితులు అనేక మంది యువతులతో అల్లరిచిల్లరగానే వ్యవహరిస్తున్నారు. అంతేకాక ఆ అమ్మాయిల బాడీగార్డ్‌లు కలుగజేసుకుంటే వారితోనూ పెట్టుకుంటున్నారు. ఈ కేసులోని ఏడుగురి నిందితుల పేర్లను ఆయన వివరించారు. వారిలో ఒకరిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో రాజకీయ వొత్తిడి ఏదీ లేదన్నారు. ఈ కేసులో నిందితులపై అత్యాచారం, పోస్కో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. యువతుల వీడియోలు తీసినందుకు వారి మీద ఐటి చట్టం కింద కూడా కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. రక్షా ఖడ్సే మూడు సార్లు రావర్ స్థానం నుంచి ఎంపీగా గెలిచారు. మహారాష్ట్ర అంతటా మహిళలపై నేరాలు పెరిగిపోయాయని, నేరస్థులకు చట్టం అంటే భయంలేకుండా పోయిందని అన్నారు. ఇదిలావుండగా మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ హర్షవర్ధన్ సప్కల్ ఈ ఘటనపై ప్రతిస్పందిస్తూ 'ముఖ్యమంత్రి పదవి నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ దిగిపోవాలి. అంతేకాక దీనికంతటికీ బిజెపి నేతృత్వం వహిస్తున్న మహాయుతి సంకీర్ణమే కారణం. మహారాష్ట్రలో శాంతిభద్రతలు తీవ్రంగా దెబ్బతిన్నాయి' అన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందిస్తూ 'నిందితులు ఓ పార్టీకి చెందిన కార్యకర్తలు. అందులో కొందర్ని పోలీసులు అరెస్టు చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. మిగతావారిని కూడా త్వరలో పట్టుకుంటాం. ఎవరినీ వదిలిపెట్టేది లేదు' అన్నారు. కాగా ఈ ఘటన పూణే అత్యాచారం కేసు నేపథ్యంలో ఈ సంఘటన జరిగింది. గత మంగళవారం పూణే నగరంలో పార్కింగ్ చేసిన ఖాళీ వాహనంలో ఓ 26 ఏళ్ల మహిళ అత్యాచారానికి గురైన సంగతి తెలిసిందే. విస్తృత గాలింపు తర్వాత నిందితుడు దత్తాత్రేయ రాందాస్ గడేను పొలంలో పట్టుకున్నారు. దానికంటే ముందు ఓ దోపిడి కేసులో కూడా అతడు అరెస్టయ్యాడు. కానీ 2019 నుంచి బెయిల్‌పై బయట ఉన్నాడు. అతడిపై అనేక దొంగతనం కేసులున్నాయి.



# మహనీయుల జీవితాలు వ్యక్తిత్వ వికాస పాఠాలు

**• జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు.దుదిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి దుదిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దుదిల్ల శ్రీపాదరావు జీవిత ప్రస్థానాన్ని కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్ చదివి వినిపించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిల శ్రీపాదరావు అని, ప్రతి ఒక్కరితో మంచిగా వ్యవహరిస్తూ తన జీవితం కొనసాగించారని అన్నారు. న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారని, నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాద రావు అని అన్నారు. మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యంశాల నుంచి మనం వ్యక్తిత్వ వికాస పాఠాలు అనేకం నేర్చుకోవచ్చని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక మంది స్థానిక నాయకుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని, అదే రీతిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు దుద్దిల్ల శ్రీపాద రావు గారి జయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డివైస్ ఓ సురేష్, డీఈఓ మాధవి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నరహరి పుట్టినరోజు వేడుకలు

**• ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు • మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీగా విధులు**
**• ఉత్తర తెలంగాణ పరిధిలో సంబరాలు • తిరుపతి, వైజాగ్‌లలో అన్నదానాలు - గోదావరిఖనిలో రక్త దానాలు**



స్కూల్ విద్యార్థులతో నిజామాబాద్ ఇంచార్జ్ రాజేష్ కుమార్




గోదావరిఖనిలో రక్తదానం చేస్తున్న ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈఓ మిట్టపల్లి రాజేంద్ర కుమార్

**స్టేట్ బ్యూరో, పెద్దపల్లి మార్చి 2:( ది క్రైమ్ న్యూస్):** మార్చి 1వ తారీఖున పరికిపండ్ల నరహరి ( ఐఏఎస్ ) పుట్టినరోజు సందర్భంగా అన్నదానాలు రక్త దానాలు పలు సేవా కార్యక్రమాలు రెండవ రోజు కూడా కొనసాగుతున్నాయి. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్ నగర్ లోని కడుపేద కుటుంబంలో పుట్టిన నరహరి, చదువు అనే ఆయుధంతోనే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్న పట్టుదలతో చిన్నప్పటి నుండి కూడా చదువుల్లో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగి ప్రస్తుతం మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. స్వగ్రామం బసంత్ నగర్ లో ఆలయ ఫౌండేషన్ పేరుతో ఒక స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో అనేక రకాల సేవలందిస్తున్నారు. తన అభిమాని పుట్టినరోజును జరుపుకుంటున్న ఓ చిన్నారి విద్యార్థి ఆ మనసున్న మారాజు పుట్టిన రోజును పురస్కరించుకొని, స్వగ్రామం బసంత్ నగర్ లో కుటుంబ సభ్యులతో పాటు,ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా అనేక జిల్లాల్లో ఆలయ ఫౌండేషన్ జిల్లా ఇన్చార్జిలు ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరిపారు. తిరుపతి, వైజాగ్ లలో కూడా ఆలయ ఫౌండేషన్ వాలంటీర్లు, ఇన్చార్జిలు అన్నదానాలు చేయడంతో పాటు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. గోదావరిఖనిలో ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో పలువురు రక్తదానాలు చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రకుమార్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం నరహరి పుట్టినరోజు వేడుకలను ఇలాగే కొనసాగిస్తున్నామని, సేవే తమ లక్ష్యమని, నరహరి మార్గదర్శకత్వంలో భవిష్యత్తులో ఇంకా అనేక సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకుంటూ సమాజ సేవ చేయడానికి మేము ఎప్పుడూ కూడా ముందు వరుసలో నిలుచుంటాము అని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో నరహరి సోదరుడు రాము తో పాటు, రమేష్ బాబు, రాజేంద్ర కుమార్, ఉమేశ్వర్, రాజేష్, ఇంగ్లీష్ వెంకట్, సుమన్, మూగల మహేష్, గణేష్, రాంబాబు, తిరుపతి ఇంచార్జ్ నితిన్, వైజాగ్ ఇంచార్జ్ రిటైర్డ్ డి.ఎస్.పి అజయ్ కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మీ వాడలో డ్రైనేజీ నిర్వహణ అధ్వానం

**• కాలువలు నిండి దుర్గంధం, దోమలతో జ్వరాలు • పత్తా లేని ఫాగింగ్, పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

**లక్షెట్టిపేట, మార్చి 02 (ది క్రైమ్ న్యూస్):** పట్టణంలోని పరిధిలోని మహాలక్ష్మీ వాడలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. మురికి కాలువలు చెత్తచెదారం, మురుగునీటితో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయి. మురికి కాలువల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో కాలనీ వాసులకు జ్వరాలు వస్తున్నాయి. అంతేకాకుండా మురికి కాలువల్లో కొన్ని చోట్ల సరైన పూడిక తీయకపోవడం వలన నీటి ప్రవాహం ఎక్కడిక్కడే ఆగిపోతుంది. మురికి కాలువలు నిండి దోమలకు ఆవాసంగా మారాయి.కొన్ని చోట్ల మురికి కాలువల బండరాళ్లు కూలిపోయి శిథిలావస్థలో ఉన్నాయి. పట్టించుకోని మున్సిపల్ అధికారులు.. మున్సిపల్ పాలక వర్గం పదవి కాలం ముగిసిన తర్వాత పారిశుద్ధ్యంపై శ్రద్ధ వహించాల్సిన అధికారులు





పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. కౌన్సిలర్ల పదవి కాలం ముగియడంతో వార్డుల్లో పారిశుద్ధ్య నిర్వహణ పై పట్టించుకునే వారు లేరనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.మళ్ళీ ఎన్నికల సమయంలో కనిపించే కౌన్సిలర్ అభ్యర్థులపై ఈ నిర్లక్ష్యం ప్రభావం చూపనుందని వార్డ్ ప్రజల చర్చించు కుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ మున్సిపల్ అధికారులు మురికి కాలువల నిర్వహణ, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఫాగింగ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా శ్రీపాద రావు జయంతి వేడుకలు




**ధర్మపురి, మార్చి 2, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీపాద రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అసెంబ్లీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాద రావు 88 వ జయంతి సందర్భంగా ధర్మపురి మండల కేంద్రంలోని స్థానిక నంది విగ్రహం వద్ద ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని శ్రీపాద రావు గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ శ్రీపాద రావు జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పేదవారి కష్టాలను తన కష్టంగా భావించి వాటి పరిష్కారంలో శ్రీ పాద రావు ఎప్పుడు ముందుండేవారని పేర్కొన్నారు. ఆయన ఒక సర్పంచ్ స్థాయి నుండి తన ప్రస్థానాన్ని ప్రారంభించి మంథని నియోజక వర్గ ప్రజల ఆశీస్సులతో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో అసెంబ్లీ స్పీకర్ వరకు ఎదిగిన మహోన్నతమైన వ్యక్తి అని లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఆయన కుమారుడు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కూడా తండ్రికి తగ్గ తనయుడిగా వారు చూపిన బాటలో నడుస్తూ రాష్ట్రానికి సేవ చేస్తూ ముఖ్యమంత్రి ని వెన్నంటే ఉంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. శ్రీపాద రావు జయంతి వేడుకలను కూడా ప్రభుత్వ పరంగా నిర్వహించడం జరుగుతుందని, వారు చేసిన సేవలు మరువలేనివని, పెద ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోతారని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యున్నతస్థాయిలో ఉండి సాధారణ జీవితాన్ని గడిపిన గోళ్వాల్కర్

**- ఆయన జీవితం భావితరాలకు ప్రేరణ**
**- ఆర్ఎస్ఎస్ విభాగ్ శారీరక్ ప్రముఖ్ కిరణ్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** విశ్వవ్యాప్తంగా ఉన్న పీఠాధిపతులను ఒకేవేధిక మీదకు తీసుకువచ్చి కూడా ఒక సాధారణ వ్యక్తిలా నిలుచొని దేశంపట్ల,తన ధర్మంపట్ల నిబద్ధతను చాటుకున్న మాహావ్యక్తి మాధవ సదాశివరావు గోళ్వాల్కర్ గురూజీ అని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కరింనగర్ విభాగ్ శారీరక్ ప్రముఖ్ సామల కిరణ్ అన్నారు. గురూజీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం శ్రీసరస్వతి శిశుమందిరంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, గురూజీ జీవితం భావితరాలకు ప్రేరణగా అభివర్ణించిన ఆయన, తన జీవితమంతా భరతమాత సేవలో గడిపి ఎంతోమంది నిష్ఠ గల స్వయంసేవకులను తయారు చేశారని గుర్తు చేశారు. హిందువులను సంఘటితం చేయడంలో, దేశంలో తీవ్ర పరిణామాలు సంభవించిన సమయంలో ఆయన తీసుకున్న చొరవ చారిత్రాత్మక ౕమైనదన్నారు. అందుకే అంతర్జాతీయంగా ఆయన పేరుమీద నిత్యం లక్షల సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో మాధవ సేవా సమితి ఉమ్మడి కరింనగర్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి హన్మంతరావు, విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళీధర్, స్వయంసేవకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు పెద్దపల్లి ఉపాధ్యాయుడు కిషోర్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఫిబ్రవరి 23 న హైదరాబాద్ లోని జింకనా మైదానం లో రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ 200 మీటర్ ల పరుగు పందెం లో పెద్దపల్లి జిల్లా కు చెందిన హిందీ ఉపాధ్యాయులు ఎం. కిషోర్ కాంస్య పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 28 న ధర్మ శాల లో జరిగే జాతీయ స్థాయి పోటిల్లో పాల్గొననున్నట్లు కోచ్ మహేందర్ రెడ్డి పేర్కొంటూ అభినందించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ వృత్తి రీత్యా కరీంనగర్ లో ఉంటున్న స్వంత జిల్లా పెద్దపల్లి అని.పోటిల్లో సైతం పెద్దపల్లి జిల్లా తరపున పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటిల్లో బంగారు పతకం సాధిస్తానని ధీమా వ్యక్తం చేసారు. దింతో పాటు పాఠశాల విద్యార్థులకు డ్యాన్స్, పెన్సిల్ ఆర్ట్స్, స్పోర్ట్స్ లలో సమయం ఉన్నపుడు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి



**ధర్మపురి, మార్చి 2, (ది క్రైమ్ న్యూస్):** వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహెూత్సవంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ధర్మపురి పట్టణంలోని స్థానిక శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో నిర్వహించిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ వార్ల కళ్యాణ మహెూత్సవంలో ఆదివారం పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం అందించిన ప్రభుత్వ విప్

**ధర్మపురి, మార్చి 2, (ది క్రైమ్ న్యూస్):** నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం అందించినట్లు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఆదివారం ధర్మపురి మండలం బూర్గుపల్లె గ్రామానికి చెందిన అంతర్పుల శైలజ వివాహం జరుగుతుండగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి మండల కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు వదువుకు చీరను అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## హింసించే పులకేశిలా పరిపాలన!

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా తన పేరు ఖరారు కాగానే ప్రగతిభవన్ ముందు ఉన్న సెక్యూరిటీ గేట్లను తొలగించి 'గడీలను బద్దలు కొట్టాం, ఇది ప్రగతిభవన్ కాదు, ఇకనుంచి ప్రజా భవన్, రేపటి నుంచి ప్రజాదర్బార్ నిర్వహిస్తాం,ప్రజలు నేరుగా కలిసి తమ సమస్యలను చెప్పుకోవచ్చు, ఆ సమస్యలన్నీ చిటికెలో తేల్చేస్తాం' అని రేవంత్‌రెడ్డి వీరావేశంతో ప్రకటించారు. అంతే కాదు, 'ఇక నుంచి నేను వచ్చి, వెళ్లేటప్పుడు ఎక్కడా ట్రాఫిక్‌ను ఆపొద్దు, ఆపి ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు, నేను సీఎంను అయినా సామాన్య వ్యక్తిలానే తిరుగుతాను' అని ప్రకటించారు. రేవంత్ అనుకూల మీడియా, వందిమాగదులు రేవంత్ నిర్ణయాలను ఆకాశానికి ఎత్తేశారు. దీంతో మరింత రెచ్చిపోయిన రేవంత్ రెడ్డి 'ప్రతి రోజూ సచివాలయానికి వస్తాను. ప్రజలకు అందుబాటులో ఉంటాను' అని కూడా ప్రకటించారు. ప్రజాభవన్ ముందు సెక్యూరిటీ కోసం ఏర్పాటు చేసిన ఇనుప కంచెలు తొలగించి వాటి స్థానంలోనే ముళ్ల కంచెలను వేశారు. ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అక్కడ ఉండకుండా, అందులో ఉన్న రెండు భవనాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి సీతక్కలకు కేటాయించారు. గతంలో కేసీఆర్ సమావేశాలు నిర్వహించే జనహిత భవన్‌ను ప్రజాదర్బార్‌కు కేటాయించారు. ఇక సీఎం రేవంత్ అధికారిక నివాసం కోసం మొదట మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం అని, ఆ తర్వాత బేగంపేటలోని పైగా ప్యాలెస్ అని ప్రచారం చేశారు. ఏడాది దాటినా ఇంకా జూబ్లీహిల్స్‌లోని తన ప్యాలెస్ నుంచే రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారు. కంచెలు లేని పాలన అని ఊదరగొట్టిన రేవంత్‌రెడ్డి తన ఇంటికి రెండు కిలో మీటర్ల దూరం నుంచే బారికేడ్లు పెట్టి ఎవరినీ రాకుండా నియంత్రిస్తున్నారు. ఇక రోజూ సచివాలయానికి వస్తానని ప్రకటించిన రేవంత్ అసలు దానివైపే కన్నెత్తి చూడటం లేదు. సచివాలయంలో వాస్తు దోషం ఉన్నదంటూ గేట్లను మార్చడమే కాకుండా, 6వ అంతస్తును పూర్తిగా దిగ్బంధం చేశారు. ఆ అంతస్తులో రహస్యంగా మార్పుచేర్పులు చేస్తుండటం గమనార్హం. సచివాలయం ఎదురుగా, తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు. వాటిని పక్కదారి పట్టించడం కోసం సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. తెలంగాణ తల్లి విగ్రహంలో ఉన్న నగలు, కిరీటం తొలగించి తెలంగాణ తల్లిని పేద తల్లిగా ఏర్పాటు చేయడం, ఆ పేద తల్లే తెలంగాణకు ప్రతీక అని తనకు తాను ప్రకటించుకోవడం విడ్డూరం. ఇక అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ' పాటకు ఉద్యమబాణీకి బదులు ఎం.ఎం.కీరవాణితో కొత్త బాణీ కట్టించి తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రకటించడం, టీఎస్ (తెలంగాణ స్టేట్) స్థానంలో టీజీ అని మార్చడం, అందుకోసం వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృథా చేయడం గమనార్హం. ఈ ఏడాది పాలనలో టీఎస్ స్థానంలో టీజీ ఎందుకు పెట్టారు? బలవంతంగా రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ఎదుట పెట్టడానికి కారణం ఏమిటి? ఆ తర్వాత హడావుడిగా సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటుచేయడం ఎందుకు? ఆ విగ్రహంలో కూడా మార్పులు చేయడానికి కారణం ఏమిటి? అన్న ప్రశ్నలకు ఒక్కదానికీ రేవంత్ వద్ద గానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద గానీ సహేతుకమైన సమాధానం లేకపోవడం గమనార్హం. ఇక రాజీవ్‌గాంధీ విగ్రహావిష్కరణకు గానీ, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు గానీ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలు ఎవరూ రాకపోవడం, ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనించాల్సిన అంశం. ఇక ఈ విషయాలన్నీ పక్కనపెట్టి 14 నెలల రేవంత్ రెడ్డి పాలన విషయానికి వస్తే అంతా బభ్రాజమానం, భజగోవిందం. హైదరాబాద్‌లో చెరువులు, కుంటల ఆక్రమణల తొలగింపు అం టూ హైడ్రాను తీసుకువచ్చారు. పద్నాలుగు నెలల కాలంలో పేదల ఇండ్లు కూల్చడమే లక్ష్యంగా శని, ఆదివారాలు హైడ్రా రేయింబవళ్లు పనిచేస్తున్నది. హైకోర్టు మొట్టికాయలు వేసినా రేవంత్ సర్కార్ పేదల ఇండ్లను కూల్చడం ఆపలేదు. ఇదిలా ఉంటే ఆ హైడ్రా పెద్దల ఇండ్ల వైపు కనీసం కన్నెత్తి కూడా చూడలేదు. ఇక లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ అంటూ ఊదరగొట్టి ఏకంగా మంత్రులు, జర్నలిస్టులతో కూడిన బృందాన్ని అట్టహాసంగా సియోల్‌కు పంపి హడావుడి చేసిన రేవంత్ మూసీ పరీవాహక ప్రాంతంలో ఇండ్లను కూల్చేందుకు మార్కింగ్ చేయడం, కొన్ని ఇండ్లను కూల్చడంతో పలువురు పేదలు ఆవేదనతో మరణించారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం కలగలేదు. ఇక నుంచి పేదల ఇండ్లను కూల్చబోమని భరోసా ఇవ్వలేదు. ఇక ట్రిపుల్ ఆర్ పేరుతో దక్షిణ భాగంలోని రహదారిలో చేస్తున్న మార్పుచేర్పులు, దాని కోసం లాక్కుంటున్న పేదల భూముల విషయంలో బాధితులు రగిలిపోతున్నారు. అవసరం లేని అత్యంత విశాల రహదారులు నిర్మిస్తూ తమ ఆస్తులను పెంచుకునేందుకు ప్రభుత్వ పెద్దలు ప్రయత్నిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కేంద్రం చేపట్టాల్సిన ఈ రహదారికి సంబంధించిన డీపీఆర్ రాష్ట్ర ప్రభుత్వం తయారుచేయడమేమిటని ప్రశ్నిస్తున్నారు. ఇక రేవంత్ సొంత నియోజకవర్గం కొడంగల్‌లో మొదట ఫార్మా క్లస్టర్ పేరుతో లగచర్ల, దాని చుట్టుపక్కల తండాలలో గిరిజనుల భూములు లాక్కునేందుకు ప్రయత్నించిన ప్రభుత్వం గిరిజనులు, రైతులు తిరగబడటంతో రివర్స్ గేర్ వేసుకున్నది. అంతేకాదు, వారిని నిర్బంధించి, కేసులు పెట్టి 33 రోజుల పాటు జైలుపాలు చేసింది. దీంతో విషయం జాతీయ మానవ హక్కుల కమిషన్ దాకా వెళ్లింది. అయినా పేదల భూములను వదలకుండా ఫార్మా క్లస్టర్ స్థానంలో ఇండస్ట్రియల్ కారిడార్ అంటూ కొత్త రాగం ఎత్తుకొన్న కాంగ్రెస్ ప్రభు త్వం ఇంకా వారిని వెంటాడుతూనే ఉన్నది. ఈ వేధింపులకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

# ఆర్థిక అభివృద్ధి పేరుతో వంచన




### ఆదానీ వ్యవహారంపై నోరుమెదపని నేతలు
### పదేళ్లుగా తీవ్ర ఆర్థిక ఒడిదుడుకుల్లో జనం

న్యూఢిల్లీ : వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోదీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగించారు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. ఆదానీ, అంబానీల సేవలె మునిగిపోయారనన్న విమర్శలు బలపడుతున్నాయి. తాజాగా ఆదానీ, సెబీ వ్యవహారంపై దుమారం రేగుతోంది. జెపిసి విచారణకు విపక్షాలు డిమాండ చేస్తున్నాయి. అయితే ఈ వ్యవహారాన్ని పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. వికసిత భారత్ పేరుతో పంద్రాగస్ట్ వేడుకలుకు ప్రధాని మోదీ సిద్ధం అవుతున్నారు. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నా మంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని గుర్తించాలి. అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోదీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జీఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జీఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జీఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేదని,కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని బడ్జెట్‌లో చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధం లోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది.

## తెలంగాణ డెయిరీని బొందపెట్టే కుట్ర

**కాంగ్రెస్ తీరుపై మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శలు**

హైదరాబాద్ : తెలంగాణ డెయిరీని బొంద పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. రైతులు పాడి పరిశ్రమ నుంచి వైదొలిగి, వలస కూలీలుగా వెళ్లే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టిస్తోంది అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి 15 రోజులకు ఒకసారి పాడి రైతులకు డబ్బులు చెల్లించేవాళ్లం. కాంగ్రెస్ హయాంలో నాలుగు నెలలకు ఒకసారి ఇస్తున్నారు. మరో నాలుగు నెలలు గడిచినా డబ్బులు ఇవ్వట్లేదు. డబ్బులు ఇవ్వకపోతే పాడి రైతు ఎలా బతుకుతాడు..? దాణా ఎక్కడ్నుంచి తెస్తాడు..? పాల ఉత్పత్తి ఎలా సాధ్యమవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని శ్రీనివాస్ గౌడ్ నిలదీశారు. రాష్ట్రంలో పాలకు బాగా డిమాండ్ ఉంది. ఒక్క హైదరాబాద్‌లోనే 30 లక్షల లీటర్లు అవసరం. 5 లక్షల లీటర్లు కూడా సేకరించలేకపోతున్నారు. ఈ 5 లక్షల లీటర్లలో 50 శాతం కేవలం మహబూబ్‌నగర్ జిల్లా నుంచే వస్తున్నాయి. మిగతా 25 లక్షల లీటర్ల పాలు ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ డైయిరీని మూసేయాలని కుట్ర జరగుతోంది. ఏపీ డెయిరీని ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తుంది. గుంటూరు, విజయవాడ నుంచి పాలు వస్తున్నాయి. అవి కల్తీవో.. మంచివో తెలియని పరిస్థితి ఉంది. యూరియాతో పాలు తయారు చేస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయని శ్రీనివాస్ గౌడ్ గుర్తు చేశారు. కల్తీ పాలతో క్యాన్సర్ వస్తుందని డాక్టర్లే చెబుతున్నారు. కల్తీ పాలు తెచ్చి హైదరాబాద్‌లో తాగిస్తున్నారు. దీంతో ప్రాణాలు పోతాయి. విషపూరితమైన పాలు తాపేందుకు ఇతర డెయిరీలను ప్రోత్సహిస్తున్నారు.

## జయశంకర్ సార్‌పేరే పెట్టాలె

దశాబ్దాల నిరీక్షణ తర్వాత ఎట్టకేలకు మామునూరు విమానాశ్రయం ముందుకు కదలడం శుభపరిణామం. స్వాతంత్ర్యం కంటే ముందే దేశంలోనే అతిపెద్ద విమానాశ్రయంగా మన మామునూరు విమానాశ్రయం పేరుగాంచింది. అనేక రాష్ట్రాలకు విమానాశ్రయం లేనప్పుడే ఇక్కడ ఉన్నది. చైనా, భారత్ యుద్ధ సమయంలో సైతం ఉపయోగంలో ఉన్నది. తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రతిపాదనలు పంపగా కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. రెండు ప్రభుత్వాలు పునరుద్ధరణ కోసం పనిచేశాయి. కానీ, అనేక కారణాల వల్ల పనులు అనుకున్న స్థాయిలో ముందుకు పడలేదు. ఆ కృషి ఫలితాలు ఇప్పుడు రావడం, ఎట్టకేలకు ఆమోదం పొందటం శు భపరిణామం. కానీ, దీన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చిదిద్దినప్పుడే ప్రయోజనకరంగా ఉంటుంది. డొమెస్టిక్ ఇచ్చి చేతులు దులుపుకొంటే తర్వాత దోమలు తోలుకోవడం తప్ప ప్రయోజనం ఏమీ ఉండదు. డొమెస్టిక్ విమానాశ్రయంగా అభివృద్ధి చేస్తే ఆంధ్రలో కడప, కర్నూల్ విమానాశ్రయాల వలె పడావు పడి నిరుపయోగంగా మారుతుంది. మామునూరు విమానాశ్రయానికి కాకతీయుల పేరు లేదా ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరు పెట్టాలి. ఈ ప్రాంతాన్ని 400 ఏండ్లు పాలించి, ప్రజలపై చెరగని ముద్ర వేసిన కాకతీయులు ఈ ప్రాంతానికి గర్వకారణం. కాబట్టి, విమానాశ్రయానికి కాకతీయుల పేరు పెట్టడమే సముచితం. లేదా, తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, ఓరుగల్లు బిడ్డ ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరు పెట్టాలి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నది కదా అని మళ్లీ రాజీవ్ గాంధీ పేరో, రాహుల్ గాంధీ పేరో పెడితే వరంగల్ ప్రజల మనోభావాలతో ఆడుకున్నట్టే, ఇక్కడి ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీసినట్టే అవుతుంది. కాంగ్రెస్ పాపమే ఇన్నాళ్ల నిరీక్షణకు కారణం. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా తెచ్చిన జీఎంఆర్ ఒప్పందమే ఇన్నాళ్ల నిరీక్షణకు కారణం. కాబట్టి, ఇన్నేండ్లు కాంగ్రెస్ పార్టీ వరంగల్‌కు చేసిన పాపాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా చేసి కడుక్కోవాలి. తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన ఏపీలో జాతీయ అంతర్జాతీయ విమానాశ్రయాలతో కలిపి 7, కర్ణాటకలో 6, కేరళలో 4, తమిళనాడులో 10, ఆఖరికి అతి చిన్న రాష్ట్రమైన గోవాలో సైతం 2 విమానాశ్రయాలున్నాయి. తెలంగాణలో మాత్రం కేవలం రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం మాత్రమే నడుస్తున్నది. బేగంపేటలోని విమానాశ్రయాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా మూసివేయడం కారణంగా ప్రస్తుతం సైనిక శిక్షణ కోసం మాత్రమే వాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన జీఎంఆర్ ఒప్పందంతో ఉమ్మడి వరంగల్ జిల్లా దశాబ్దాల నిర్లక్ష్యానికి గురైంది, అభివృద్ధిలో వెనక్కి నెట్టబడింది. ఇది కొత్తగా తెచ్చిన విమానాశ్రయం కాదు, ఉన్నదాన్ని మూసివేసి, పునరుద్ధరణ చేస్తున్న విమానాశ్రయం మాత్రమే. కాబట్టి ప్రభుత్వం ప్రకటనలు ఇవ్వడం మాని పనులను వేగవంతం చెయ్యాలి. వరంగల్ జిల్లాలో ఎన్నో పేరుగాంచిన పర్యాటక ప్రదేశాలున్నాయి. బొగత లాంటి జలపాతాలు, పాకాల, రామప్ప, లక్నవరం లాంటి సరస్సులు, దట్టమైన అడవులు అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. టెక్స్‌టైల్ రంగం అభివృద్ధి చెందటానికి కూడా ఎన్నో అవకాశాలున్నాయి. ఇక్కడ పత్తి అధికంగా పండుతుంది. కాబట్టి, టెక్స్‌టైల్, అలాగే మన నేతన్నల కళా రూపాలను ఎగుమతి చేసే అవకాశం ఉంటుంది. మిర్చి, మక్కజొన్న పంటలకు కూడా కొదవ లేదు కాబట్టి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటుచేయడం ద్వారా మన రైతులు నేరుగా అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించే అవకాశం కలుగుతుంది.

## దైవబలం మనోబలం.. నమ్మితే మనం ముందుకు పోగలం

ఓ గ్రామంలో దేవుడి మీద నమ్మకంలేని ఒక యువకుడు ఉండేవాడు. అదే గ్రామంలోని గుట్టమీద సుబ్రహ్మణ్యస్వామి ఆలయం ఉంది. ప్రతి నెలా కృత్తికా నక్షత్రం నాడు స్వామివారికి గ్రామస్తులు ప్రత్యేక అభిషేకం చేసేవారు. ఆ రోజు కృత్తిక. ఊళ్లో వాళ్లంతా పూజ సామగ్రి తీసుకొని బయల్దేరుతున్నారు. గుడికి వెళ్తూ ఊరి పెద్ద ఆ యువకుడిని అభిషేకానికి రమ్మని పిలిచాడు. 'నేను రానంటే రాను' అని మొండికేశాడు ఆ యువకుడు. అతను మొండికేసే కొద్దీ ఊరిపెద్దలో కూడా పట్టుదల పెరిగింది. మరింత గట్టిగా గుడికి రమ్మని ఒత్తిడి చేశాడు. ఆ యువకుడు మొండికేసి.. చెట్టు ఎక్కి కూర్చున్నాడు. ఊరి జనమంతా అక్కడికి వచ్చి చేరారు. వెంటనే ఆ ఊరి పెద్ద.. ఆ యువకుడిని చెట్టు పైనుంచి కిందికి దూకమని కోరాడు. 'ఇంత ఎత్తు నుంచి దూకితే దెబ్బలు తగులుతాయి కాబట్టి.. నేను దూకను' అని మొరాయించాడు ఆ యువకుడు. అప్పటికప్పుడే ఊళ్లో యువకులు కొందరిని పురమాయించి, పెద్ద వల ఒకటి తెప్పించాడు ఊరిపెద్ద. పదిమంది వల పట్టుకోమని.. ఆ యువకుడిని దూకమన్నాడు. అతను మరో ఆలోచన లేకుండా చెట్టు పైనుంచి దూకాడు. ఏ గాయమూ కాలేదు. తర్వాత యువకుడిని పిలిచిన గ్రామపెద్ద.. 'మొదట దూకమంటే భయపడ్డావ్. వల పట్టుకోగానే దూకావు. ఆ వల లాంటిదే దైవం మీద నమ్మకం. మానవ మాత్రులమైన మనం జీవన సమరంలో ఎన్నో ఆటుపోట్లకు గురవుతుంటాం. ఎన్ని కష్టనష్టాలొచ్చినా ఆ దేవుడు మనల్ని కాపాడుతాడని నమ్మితే మనం ముందుకు పోగలం. సమస్యలను సులభంగా పరిష్కరించుకోగలం. లేకుంటే సమస్యల దగ్గరే ఆగిపోతాం' అని వివరించాడు. 'దేవుడు ఉన్నాడన్న నమ్మకం మనకు బలాన్ని, సమస్యలను ఎదుర్కొనే శక్తిని ఇస్తుంది' అనుకుంటూ అందరితో పాటూ గుడికి కదిలాడు.



ఆధ్యాత్మికం

## సింగరేణిలో స్వర్గీయ శ్రీపాదుని జయంతి వేడుకలు



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన స్పీకర్, స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు 90వ జయంతి వేడుకలను సింగరేణి రామగుండం రెండవ ఏరియా యాజమాన్యం ఆదివారం ఘనంగా నిర్వహించింది. ఉదయం ఏరియా కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ముఖ్య అతిథిగా పాల్గొని, శ్రీపాదుని చిత్రపటానికి పూలమాల ను అలంకరించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..1935 మార్చి 2న ధన్వాడలో జన్మించిన శ్రీపాదరావు ప్రజల మనిషిగా, ప్రజలతో మమేకమై సర్పంచ్ స్థాయి నుండి, మంథని నియోజక వర్గం శాసనసభ్యునిగా, శాసన సభ స్పీకర్ గా ఎదిగి, సమర్థవంతంగా పనిచేసే మంథని నియోజకవర్గం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ప్రతీ ఒక్కరు వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని, రాష్ట్ర అభివృద్ధికి తద్వారా సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. వారి కుమారుడు దుద్దిల్ల శ్రీధర్ బాబు కూడా తండ్రికి తగ్గ తనయుడిగా, అజాత శత్రువుగా అందరి మన్ననలను పొందుతూ.. రాష్ట్ర ఐటీ మంత్రిగా ప్రభుత్వంలో కీలక పాత్రను పోషిస్తున్నారని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వంశీధర్ జీఎం కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**ధర్మపురి, మార్చి 2, (ది క్రైమ్ న్యూస్):** మండలంలోని కమలాపూర్ గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని డాక్టర్ గడ్డం మృధుల రెడ్డి అన్నారు. ఆదివారం ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామపంచాయతీ వద్ద ఓం శ్రీ నేత్రాలయ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో కంటి వైద్య నిపునురాలు డాక్టర్ గడ్డం మృధుల రెడ్డి పాల్గొని సుమారు 200 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తమ గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించిన డాక్టర్ మృధుల రెడ్డిని మాజీ ఉప సర్పంచ్ గ్రామీణ వైద్యులు ఒడ్డెటి నరేష్, రెంటం శంకర్, నాయకులు కుమ్మరి లక్ష్మణ్, కుమ్మరి తిరుపతి సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ రెంటం సాయితేజ, సిబ్బంది రవి, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ శ్రీపాదునికి కాంగ్రెస్ నాయకుల నివాళులు





**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** కాలనీ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభాపతి, స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు 90వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్థానిక షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని శ్రీపాదరావు విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని శ్రీపాదుని విగ్రహానికి పూలమాలలు వేసి, జన్మదిన కేకు కట్ చేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..అజాతశత్రువు, అందరివాడు, రాజకీయ విలువలకు నిలువుటద్దం, మంథని ముద్దుబిడ్డ స్వర్గీయ శ్రీపాదుడు అంటూ కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు మారెల్లి రాజిరెడ్డి, శంకర్ నాయక్, సాగంటి శంకర్, దామోదర్ రావు, చాట్ల సదానందం, శనిగరం తిరుపతి, మార్కండేయ, దశరథం గౌడ్, దేవనపల్లి చక్రపాణి, పోగుల వీరారెడ్డి, యాదగిరి తిరుపతి, ఆర్. కేశవులు, దుర్గాప్రసాద్, తిరుపతి రెడ్డి, రాములు, మార్క రాజు, సునీత, కిషన్ నాయక్, సారయ్య నాయక్, అన్వర్, హరిహరన్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడిగా గోవర్ధనశాస్త్రి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ముల్కల గోవర్ధనశాస్త్రి నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతి నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా గోవర్ధనశాస్త్రి మాట్లాడుతూ,తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు బిక్షపతి, జిల్లా అధ్యక్షుడు బీమోజు సురేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లోజు రాజు, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయేకాలంలో విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని గోవర్ధనశాస్త్రి తెలిపారు.



## రామగుండం కమిషనరేట్‌లో నిషేధాజ్ఞల కొనసాగింపు

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్‌పై నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో, అదేవిధంగా చిన్నపిల్లలు, వఅద్దులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలను 01.03.2025 నుంచి 01.04.2025 వరకు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దఅష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం కూడా ఉందని తెలిపారు. బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు...** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఎ) నుంచి (ఎఫ్) మరియు 22 (2) (ఎ) అండ్ (బి), అండ్ 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ 9 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది మార్చి 01, 2025 ఉదయం 6 గంటల నుంచి ఏప్రిల్ 01, 2025 ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందని సిపి ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని, బంద్‌ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సిపి సూచించారు.



## రాజకీయాల్లో అజాత శత్రవు మాజీ స్పీకర్ శ్రీపాద రావు

**• రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ • రామగుండం కమీషనరేట్ ఘనంగా శ్రీపాద రావు జయంతి**

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రవు మాజీ స్పీకర్ శ్రీపాద రావు అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ హాజరై శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని మంథని ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన శ్రీపాదరావు స్పీకర్‌గా పని చేశారని తెలిపారు. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన శ్రీపాదరావు సర్పంచ్‌గా, సమితి ఉపాధ్యక్షుడిగా, ఎల్ఎంబి బ్యాంకు చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. 1983 నుండి వరుసగా మూడుసార్లు మంథని ఎమ్మెల్యేగా గెలిచారని తెలిపారు. ఏప్రిల్ 13, 1999న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సల్కెట్లు హత్య చేశారని తెలిపారు. సర్పంచ్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి, శాసనసభ్యుడిగా, శాసన సభాదిపతిగా పదవీ చేపట్టి పదవీకే వన్నె తెచ్చారని అన్నారు. రాష్ట్రానికి ఎనలేని సేవ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఆర్ఐలు వామనమూర్తి, శ్రీనివాస్, సంపత్, సిసి హరీష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## కానిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లిస్టు తప్పులతడకగా

**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలలోని కానిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో పూర్తిగా తప్పుల తడకగా మారిందని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామాలకు సర్పంచి పదవీకాలం ముగిసిన తర్వాత అదే స్థానంలో స్పెషల్ ఆఫీసర్ హెూదాలో ఉన్న ఎంపీడీవో గుండె బాబు పర్యవేక్షణలో కానిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో సామాన్యుల పేర్లు కాకుండా ధనికుల పేర్లు ఉండడం శోచనీయమని ప్రభుత్వ పథకాలు ఏవైతే ఉన్నాయో అవి పేదవారికి అందకుండా రాజకీయ నాయకులు మరియు అధికారుల అండదండలతో బడా బాబులు సొంతం చేసుకోవడం ఎంతవరకు సరి అయినదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కానిపర్తి గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఎంపీడీవో ఆధ్వర్యంలో ఇలా ఎలా జరిగిందని హవాక్కవుతున్నారు. ఇందులో రాజకీయ నాయకుల అండదండలు మరియు స్పెషల్ ఆఫీసర్ అండదండలు ఉన్నాయన్న అనుమానాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు గ్రామాలలో ఉండే రాజకీయ నాయకులు వారి స్వార్థం కోసం పేద ప్రజలకు పథకాలను అందకుండ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి ఇందిరమ్మ ఇళ్లలో లిస్టులో జరిగిన అవకతవకలను స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న ఎంపీడీవో గుండె బాబు పునర్ పరిశీలించాలని ప్రజలు డిమాండ్ చేశారు. ఏవైతే ప్రభుత్వపథకాలు పేద ప్రజల కోసం అమలు చేస్తుందో వాటిని పేద ప్రజలకు అందేలా చూడవలసిన బాధ్యత అధికారులకు ఉందని సూచించారు. అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్ళను ఇవ్వాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేశారు.



## మాజీ స్పీకర్ శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం..

**• ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్**



**ఇల్లందకుంట మార్చి 2 (ది క్రైమ్ న్యూస్):** ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ శ్రీ పాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో పెద్ది కుమార్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి ఉమ్మడి రాష్ట్రానికి సేవలందిన సమర్థమైన నాయకుడు శ్రీ పాదరావు ని కొనియాడారు. సామాన్య కుటుంబలో జన్మించి, ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాన్ని సైతం వొదిలి ప్రజా సేవకు అంకితమైన గొప్ప నాయకుడు అని పెద్ది కుమార్ అన్నారు. సర్పంచ్ నుంచి ఉమ్మడి రాష్ట్రానికి స్పీకర్ గా పనిచేసిన ఆయన అనుభవం, నిబద్ధత, నాయకత్వ పటిమ, మాకు ఎంతో స్ఫూర్తి దాయకమని అన్నారు. శ్రీ పాదరావు స్పీకర్ గా ఆ పదివికి వన్నె తెచ్చారని ఎంతోమంది ప్రముఖులు, రాజకీయ విశ్లేసకులతో ప్రశంశలు పొందారని, విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారని తెలిపారు. శ్రీ పాదరావు జీవితాన్నీ అధ్యయనం చేసి వారి ఆశయాలను కొనసాగించడానికి మనమంతా కృషి చేయాలని పెద్ది కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో గుడెపు సారంగపాణి, కనుమల సంపత్, కనుమల రామకృష్ణ, మీస రాజయ్య, పెద్ది శివ కుమార్, అస్గర్ పాషా, రెడ్డి సారంగం, తాడం దిలీప్, గొడిశాల పరమేష్, గోలి కిరణ్, గంగారాం మహేష్, బొమ్మ శ్రీనివాస్, గైకోటి రాజు, గుండారపు సాయి కుమార్, బోగం పృథ్వీరాజ్, గొడుగు మానస, విష్ణు, రాజు, తధితరులు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు సేవలను గుర్తించడం హర్షణీయం

## • రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు







**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 2:** పేద, బడుగుబలహీన వర్గా ల అభ్యున్నతికి కృషి చేసిన మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారి కంగా నిర్వహించడం హర్షణీయం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని పట్టణంలో శ్రీపాద చౌరస్తా వద్దగల శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి శనివారం ఘనంగా నివాళుల ర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నా యకులలో శ్రీపాదరావు ఒకరని, వారి సేవలను గుర్తించి జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు విజయరమణా రావు, మక్కన్‌సింగ్‌రాజ్‌ఠాకూర్‌లు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కల దృష్టికి తీసుకువెళ్లారని, వారి కోరికను అంగీకరించిన ప్రభు త్వం జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహి స్తోందన్నారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాదరావు అని, ఆయన ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా సమర్థ వంతంగా విధులు నిర్వహించారన్నారు. అలాంటి శ్రీపాదరావు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిన సీఎం, డిప్యూటీసీఎం, సహచర మంత్రులకు, వేడుకలు నిర్వహించాలని కోరిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మంథని ప్రాంత ప్రజల ఆశీర్వాదం మేరకు తనకు శాసన సభ్యుడిగా అవకాశం కలిగిందని, తమ నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే మంత్రివర్గంలో తనకు స్థానం కల్పించి ఈ ప్రాంతా నికి మరింత సేవ చేసే అవకాశం కల్పించారన్నారు. విద్య, వైద్యం, ఉపాధిపరంగా ఈప్రాంతంలో నివ సించే అనేక మందికి మేలు చేసేందుకు కృషి చేస్తా నన్నారు. మంథని రైతులకు సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనేది శ్రీపాదరావు లక్ష్యమ ని, దానిని నెరవేర్చే దిశగా ఇక్కడ చిన్న లిఫ్ట్ ఏర్పా టు చేయాలని, కాళేశ్వరం ప్రాజెక్టులో ఆ లిఫ్ట్ లేక పోవడంతో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గుర వుతున్నారన్నారు. మంథని ప్రాంత రైతుల ప్రయో జనార్థం వేగవంతంగా అవసరమైన లిఫ్ట్ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎస్సారెస్పీ నీరు చివరి ఆయకట్టు వరకు రాకపోవ డంతో ఇబ్బందులు వస్తున్నాయని, పైన ఉన్న రైతు లు నీరు వాడుతున్నారని, దీనివల్ల చివరి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీనిని నివారిం చే దిశగా అధికారులు అవసరమైన చర్యలు తీసుకో వాలని, ప్రతి రైతుకు అవసరమైన మేర సాగునీరు అందించాలని, నీటి దుర్వినియోగం జరగకుండా చూడాలని మంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశా లు జారీ చేసినట్లు



తెలిపారు. మంథని నుంచి శి వ్వారం వరకు గోదావరినదిపై రూ.125 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయిన తరువాత మంథని పట్టణం వాణిజ్యపరంగా మరింత అభివృద్ధి చెందు తుందన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి దిశగా పాలన సాగిస్తున్న ప్రభుత్వంపై సంఘవిద్రోహులు చేసే అసత్య ప్రచారాలకు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధికి త్వరలో నాంది పలుకు తామని, పైరవీలకు తావులేకుండా అర్హులకు మా త్రమే లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేసేం దుకు నోటిఫికేషన్లు జారీ చేశామని, మెరిట్ విద్యా ర్థులకు మాత్రమే ఉద్యోగాలు లభిస్తాయని, ఎటు వంటి పైరవీలకు ఆస్కారం ఉండదన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో బాబా సాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేసి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఉచితంగా అందిస్తామన్నారు. అనంతరం రావులచెరువు వద్ద ఉన్న శ్రీపాదరావు విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మంథనిలోని సామాజిక ఆసు పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. మహిళలకు కట్టు మిషన్లు పంపిణీ చేశారు. అలాగే అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసా ద్‌లాల్, కాంగ్రెస్ పార్టీ నేతలు శశిభూషన్‌కాచే, వొడ్నాల శ్రీనివాస్, ఐలి ప్రసాద్, పెంద్రు రమాదేవీ -సురేష్‌రెడ్డి, పేరవేన లింగయ్యయాదవ్, పోలు శివ, బండారి ప్రసాద్, ఎంపీపీ కొండ శంకర్, ప్రజాప్రతి నిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.





# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

## • పౌర హక్కుల రాష్ట్ర కార్యదర్శి నారాయణరావు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మధ్యభారతం,దండకారణ్యం,ఛత్తీస్‌గఢ్ అడవుల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని పౌర హక్కుల రాష్ట్ర కార్యదర్శి నారాయణరావు డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో రాజ్యాంగ పరిరక్షణ అనే అంశం పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యభారత దేశంలోని, దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను, ఆదివాసీలను కేంద్ర ప్రభుత్వం హత మారుస్తోందని ఆవేదన చెందారు.ఈ విషయం పై రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని కోరారు.అడవుల్లో జీవిస్తున్న ఆదివాసీలను వెళ్లగొట్టడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివాసీలను లేకుండా చేసి అడవుల్లో ఉన్న అపారమైన ఖనిజ సంపదను బహుళజాతి సంస్థలకు అమ్ముకోవడానికి కేంద్ర ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. ఈ విషయంపై మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, అన్ని వర్గాల ప్రజలు తిప్పికొట్టాలని నారాయణ పిలుపునిచ్చారు. రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూ దేశ సంపద మొత్తం 500 మంది చేతుల్లో ఉందని, పాలకులు పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ దేశ సంపదని కొల్లగొడుతున్నారని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు అందరికీ వర్తింప చేయాలని, కూడు, గుడ్డ, విద్య, వైద్యం ఉపాధి వంటి సదుపాయాలు అందరికీ అందాలన్నారు. తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజన్న మాట్లాడుతూ ఐదవ, ఆరవ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో 1/70 యాక్టు ను పేసా చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తూ ఆదివాసులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్ మాట్లాడుతూ దేశం 200 సంవత్సరాలకు పైగా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కబంధ హస్తాల్లో బంధీ అయ్యి నిరంకుశత్వం, నియంతృత్వంతో బానిసత్వంలో మగ్గిపోయిందని, ఎంతోమంది స్వతంత్ర సమరయోధులు వారి ప్రాణాలను త్యాగం చేసి దేశానికి స్వసంత్రం సిద్ధిస్తే, ప్రతి పౌరుడు స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వంతో బతకాలని, అందరికీ సమాన హక్కులు వర్తించే విధంగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొంది నప్పటికీ దేశ పాలకులు 78 సంవత్సరాల స్వతంత్ర దేశంలో పెట్టుబడి దారులకు దళారులకు కొమ్ము కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసులపై దాడులు ఆపాలని, అక్కడ నెలకొల్పిన పోలీస్ క్యాంపులను ఎత్తివేయాలని, ఛత్తీస్గడ్ దండకారణ్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ కగార్ లో మావోయిస్టుల నెపంతో చంపేసిన ఆదివాసి కుటుంబాలకు రూ.2కోట్ల నష్టపరిహారం చెల్లించాలని, సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. డిఫెన్స్ ఫోర్స్ నాయకులు రాజేశం అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో పౌర హక్కుల సంఘం నాయకులు నారా వినోద్, బొడ్డుపల్లి రవి, లక్ష్మణ్, ప్రజాకవి, సామాజిక కార్యకర్త ఏలేశ్వరం వెంకటేశ్, రైతు కూలీ సంఘం వెలుతురు సదానందం, జి.రాములు, పార్వతక్క, సమతా సైనిక నాయకులు చీమల ఆనంద్, కమ్మగిరి శ్రీకాంత్, ఆదివాసి సంఘం నాయకులు సోయం జనార్ధన్,నేతకాని సంఘం నాయకులు కామెర ప్రకాష్, కుమ్మరి మల్లేష్, మేర సంఘం నాయకులు గూడూరి లవన్ కుమార్, బీసీ ఆజాద్ సంఘం నాయకులు శ్రావణ్ , సింగరేణి కార్మికులు అక్కపెల్లి మహేందర్, రైతు సంఘం నాయకులు గొట్టే లింగన్న, నరేష్, పెల్లి మల్లన్న,స్వామి పాల్గొన్నారు.



# అవోపా నూతన అధ్యక్షునిగా అకినపల్లి శ్రీనివాస్ ఎన్నిక



**జమ్మికుంట మార్చి 2 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలో ఆదివారం రోజున అవొపా సర్వసభ్య సమావేశం అధ్యక్షులు కే. ఆర్. వి నర్సన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అవొపా రాష్ట్ర,జిల్లా ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే రెండు సంవత్సరాల గాను నూతన అధ్యక్షున్ని కి ఎన్నికలు నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో అకినపల్లి శ్రీనివాస్ ని స్థానిక అవొపా నాయకుల, సభ్యుల అభిప్రాయం మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా అకినపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రెండు సంవత్సరాలకు అధ్యక్షులుగా ఎందుకున్న అవొపా నాయకులకు, సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో అవొపా సంఘ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారు గంజిస్వరాజ్ బాబు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ నారాయణ, జోనల్ ట్రెజరర్ బచ్చు రమేష్, కరీంనగర్ జిల్లా అవొపా ఆధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం , జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత ఈశ్వర్ ప్రసాద్ మరియు జమ్మికుంట అవొపా సభ్యులు పాల్గొన్నారు.

# అజాత శత్రువుకు ఘననివాళి

## - కల్వచర్లలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 02:** రామగిరి మండలం కల్వచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్వచర్ల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొలిపాక సారయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీపాదరావు ఫోటోకు పూలమాలవేసి, పూలతో ఘనంగా నివాళులర్పించారు.అలాగే కేకు కటింగ్ చేసి మిఠాయి, చాక్లెట్లు పంచారు.నాయకులు ఈ సందర్భంగా శ్రీపాద రావు మన ప్రాంతానికి చేసిన కృషిని కొనియాడారు. వారి వ్యక్తిత్వం, ప్రజలపట్ల వారి అమితమైన ప్రేమ, మమకారం చూపిన సందర్భాలను స్మరిస్తూ శ్రీపాదరావు అమరహే అంటూ నినాదాలిచ్చారు. ఉమ్మడిరాష్ట్రంలో వారికి ఉన్నగౌరవం, ప్రస్తుతం వారి ఆశయాలను కొనసాగిస్తున్న వారి కుమారులైన ఐటీ శాఖ అమాత్యులు శ్రీధర్ బాబు, శ్రీనుబాబు ల సేవలను కూడా గుర్తుచేస్తూ, మిఠాయిలు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి, మాజీ సర్పంచ్ దేవ రామస్వామి, మాజీ ఉపసర్పంచులు ముచ్చకుర్తి శ్రీనివాస్, వేము కనకయ్య, నాయకులు వీరబోయిన రాజమౌళీగౌడ్, వేముల వెంకటేశ్వర్లు, నాంసాని సందీప్ యాదవ్, తాటి రవీందర్ గౌడ్, నాళెం రవిగౌడ్, కన్నూరి సంపత్, షేక్ షరీఫ్ మేస్త్రి, బూడిది రాజేందర్, గొట్టేముక్కుల మల్లేష్, పి తిరుపతి యాదవ్, ఒడితల శ్రీనివాస్, రేండ్ల బాలయ్య, కలగూర ఓదెలు, బంకు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందంగా..ఉత్సాహంగా..

## సాగిన వైరా గురుకుల వార్షికోత్సవ వేడుక..

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..
- గత ఏడాదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం..





**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** వైరాలోని తెలంగాణ గురుకుల విద్యాలయంలో శనివారం రాత్రి జరిగిన వార్షికోత్సవ వేడుక ఆనందంగా ఉత్సాహంగా సాగింది.. విద్యార్థి నీలంతా ఎంతో జోష్ తో.. ఈ వేడుకలో పాల్గొన్నారు.. ఆటలాడారు.. పాటలు పాడారు.. డాన్సులు వేయడంతో పాటు పలు కళారూపాలు ప్రదర్శించారు... ముఖ్య అతిథులు తమ తమ అనుభవాలను విద్యార్థినిలకు అర్థమయ్యే రీతిలో తెలియజెప్పారు.. నాటి పరిస్థితులు.. వారు పడిన కష్టాలు.. వాటన్నింటిని అధిగమించి ఉన్నత ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రస్థానం ఎంతో ఆలోచింపజేసింది.. పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ బి రమా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు . గతంలో ఆ పాఠశాలలో ప్రిన్సిపాల్ గా దశాబ్దం పాటు పనిచేసిన ప్రస్తుతం టి ఆర్ ఐ ఈ ఎస్ హైదరాబాద్ ఏ జీవో తాతారావు, వైరా ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వైరా తాసిల్దార్ శ్రీనివాసరావులు ముఖ్య అతిథులుగా హాజరై తొలుత వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ చదువుతూనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. గత విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పెరుగు నాగమణి, సింధు లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి రమా, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీపాదరావు సేవలు మరువలేనివి

- మహనీయునికి ఘన నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు
- శ్రీపాదరావు జయంతి సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ
- నాగేపెల్లిలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ



**రామగిరి (ది క్రైమ్ న్యూస్) మార్చి 02 :** మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 88 జయంతి సందర్భంగా ఆదివారం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండీ చాంద్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతులమీదుగా పేద ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు నిత్యావసర సరుకులు వితరణ చేసిన చాంద్ పాషా ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తోట చంద్రయ్య, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొద్ద బాపు, నాగేపల్లి మాజీ సర్పంచ్‌లు ఎల్లె రామ్మూర్తి, తీగల సమ్మయ్య, ఎరుకల బాబురావు,నాగేపెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సదయ్య , రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోశం, సందెల కుమార్, తులసి రామ్ గౌడ్, నాగేపెల్లి మాజీ వార్డ్ నెంబర్ సట్ల రాజ్ కుమార్, గొల్లపల్లి రాజమల్లు, చింతం మహేందర్, పోన్నం తిరుపతి, పోన్నం రవీందర్, వేగోలపు రాయమల్లు, ఆదిక సంఖ్యలో కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# బేగంపేటలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

- శ్రీపాదరావు జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీల విజేతలకు సన్మానం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 02:** మాజీ శాసనసభాపతి స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ జెండా వద్ద ఘనంగా నిర్వహించి శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు జీవిత చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన ఇల్లందుల రామ్ చరణ్, పాగాల తిరుమల, కొక్కుల రంజిత్ కుమార్ లను గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. బేగంపేట టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, అరెల్లి కొమురయ్య, మోత్కూరి అవినాష్ గౌడ్, మారుపాక సంతోష్, స్థానిక బేగంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కల్వల శంకర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రంగం శోభ, పార్టీ సీనియర్ నాయకులు ముత్తే చంద్రమౌళి, దాసరి శివ, ఇల్లందుల కరుణాకర్, ఇల్లందుల సంజీవ్, అనవేని రాయమల్లు, బొంతల రవి, బొంతల సదానందం, రేగళ్ల రాజేశం, చొప్పరి సంజీవ్, ఊదరి రవీందర్, దుర్గి కొమురయ్య, ఇల్లందుల సతీష్, పిడుగు గట్టయ్య, నేదురు సురేష్, కంచు రమేష్, బరుపటి కొమురయ్య, ఎస్కే కాజా పాషా, గర్రెపల్లి ప్రశాంత్, దాసరి వాసు గౌడ్, బొంతల చిన్న రవి, పోతారవేణి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా భూమిని పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** అక్రమంగా భూమిని పట్టా చేసుకున్న వారిపైన చర్యలు తీసుకోవాలని రైతు వల్లపు వెంకన్న అధికారులను కోరారు బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మాటేడు గ్రామానికి చెందిన రైతు వల్లపు వెంకన్న ఆదివారం మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు సంపాదించిన పన్నెండు ఎకరాలు. అన్నదమ్ములకి ఐదు ఎకరాల భూమిని పంచగా మిగిలిన రెండు ఎకరాల భూమిని తల్లిదండ్రుల పోషణ కొరకు ఇచ్చామని మిగిలిన భూమిని చెరి సమానంగా పంచుకున్నామని తెలిపారు. ఇరువూరు అన్నదమ్ములు తల్లిదండ్రులను బాగోగు లను చూసుకోక పోవడంతో వారికి సంబంధించిన రెండు ఎకరాల భూమిని, నాకు సంబంధించిన ఎకరం భూమిని కూడా ఆరు సంవత్సరాల క్రితం హైదరాబాద్ ప్రాంతానికి చెందిన వ్యక్తికి విక్రయించడం జరిగింది మా తల్లిదండ్రులకు కేటాయించిన భూమిని. 2018-2019 సంవత్సరంలో వల్లపు సాయిలు అక్రమంగా తన పేరుపై పట్టా చేయించుకోవడం జరిగింది. ఈ విషయంపై పలుమార్లు స్థానిక తాహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లిన కూడా అక్రమ పట్టాను తొలగించకపోవడంతో ఇప్పటివరకు వల్లపు సాయిలు పేరు పైనే పట్టా వస్తుంది. ఈ క్రమంలో తల్లిదండ్రుల భూమిని కొన్న వ్యక్తి భూమి చుట్టూ కనిలతో ఫెన్సింగ్ చేసుకోగా ఆ కనిలను వల్లపు సాయిలు విరగ కొట్టడంతో భూమిని కొన్నవారు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, సాయిలు తప్పును ఒప్పుకొని భూమి నాది కాదని తిరిగి కనీలను అదే సాయిలు నాటించడం జరిగింది. గత కొద్దిరోజుల క్రితం హైదరాబాద్ కు చెందిన వ్యక్తి తన భూమిని



తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన కోటిరెడ్డికి విక్రయించగా తిరిగి సాయిలు నా పేరు పైన పట్టా ఉందన భూమిని కొనుగోలు చేసిన కోటిరెడ్డి పై దౌర్జన్యం చేస్తున్నాడు. కావున సంబంధిత రెవెన్యూ అధికారులు భూమి లేకున్నా పట్టా ఉందని .అమ్ముకున్న వారిపై నా కుటుంబంపై దాడి చేస్తున్న వల్లపు సాయిలు పై చట్టపరంగా చర్యలు తీసుకొని అతని పేరుపై ఉన్న అక్రమ పట్టాను తొలగించాలని అధికారులను కోరారు.

# బేగంపేటలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

- మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా విజేతలకు జ్ఞాపికల ప్రధానం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 02:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభాపతి స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ జెండా వద్ద ఘనంగా నిర్వహించి శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభాపతి స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని ఆయన జీవిత చరిత్రపై రామగిరి మండలం బేగంపేట ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన పాగాల తిరుమల ఇల్లందుల రామ్ చరణ్, కొక్కుల రంజిత్ లకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఆదివారం జ్ఞాపకలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు కల్వల శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి శివ, ముత్తే చంద్రమౌళి, మాతంగి కుమార్, పిడుగు గట్టయ్య, ఇల్లందుల సంజీవ్ గౌడ్, అనవేన రాయమల్లు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుంట శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఆడ బిడ్డ పెళ్లికి అండగా పద్మశాలి సంఘం

- పెళ్లి ఖర్చులకు 10 వేల ఆర్థిక సాయం అందజేత
- కమలాపూర్ పద్మశాలి సంఘం ఆడ బిడ్డ పెళ్లికి అండగా నిలిచింది



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ కు చెందిన చందనాల చిరంజీవి - కోమల దంపతుల కుమార్తె దీక్షిత వివాహానికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచింది. ఆదివారం రోజున వివాహ వేడుకలకు హాజరైన పద్మశాలి కుల సంఘ పెద్దలు పోపా రాష్ట్ర అధ్యక్షులు సామంతుల శ్రీనివాస్ చేతుల మీదుగా పది వేల రూపాయల ఆర్థిక సాయం పెళ్లికూతురు తల్లిదండ్రులకు అందజేసి నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి, జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ అమరేష్, పద్మశాలి సంఘం నాయకులు వావిలాల మురళి, వెల్ది కుమార్,ఆడెపు శ్రీకాంత్, పులికంటి ప్రభాకర్, కనుకుంట్ల శ్రీనివాస్, ఆడెపు సురేష్, కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి..






**జమ్మికుంట మార్చి 2 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగనేత దుద్దుల్ల శ్రీపాద రావు 88వ జయంతిని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మలుగూరి సదయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని శివాలయం లో శ్రీపాదరావు గారి జయంతి సందర్భంగా అన్నదానం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మలుగూరి సదయ్య సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడెం సారంగపాణి మదన్ రావు మాజీ ఐ ఎన్ టి యు సి నాయకులు లింగంపల్లి లింగారావు యూత్ కాంగ్రెస్ నాయకులు పాతకాల రమేష్ దొడ్డ నవీన్ పంజాల అజయ్ గౌడ్ రాజు రమేష్ సుధాకర్ అనిల్ కమలాకర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రామగిరి మండల కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 02:** రామగిరి మండల కెమిస్ట్ డ్రగ్జిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం మండలంలోని స్థానిక సెంటినరీ కాలనీలో జరిగిన సమావేశంలో జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కెమిస్ట్ డ్రగ్గిస్ట్ గౌరవ అధ్యక్షునిగా బొద్దుల జగదీశ్వర్ ను, అధ్యక్షులుగా ఇల్లందుల బాపు, ప్రధాన కార్యదర్శిగా బొడిగె శ్రీధర్, కోశాధికారిగా చింతం కిరణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంజరిగింది. ఎన్నుకోబడినసభ్యులుమాట్లాడుతూతమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్క కెమిస్ట్ సభ్యునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి మెడికల్ షాపుల యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాపుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాదూరి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి కజంపురం రాజేందర్, కోశాధికారి పోలు సతీష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోట సంపత్ గౌడ్, తొడుపునూరి శ్రీధర్, సంతోష్, బొద్దుల సురేష్, సిహెచ్ మాణిక్యం, నాగుల వెంకటేష్, నాగుల కుమార్, నరసింహారెడ్డి, వారాల హరీష్, సంతోష్, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు సేవలు మరువలేనివి

- ఆర్.జీ-త్రీ జీ.ఎం నరేంద్ర సుధాకరరావు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 02:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు సేవలు మరువలేనివని రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. ఆదివారం జిఎం కార్యాలయం నందు నిర్వహించిన స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు మంథని నియోజవర్గ శాసన సభ్యులుగా ఆ ప్రాంత అభివృద్ధి తో పాటు, అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని అన్నారు. అంతే కాకుండా వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ గా పని చేసినప్పుడు స్వపక్షం, విపక్షం అనే తేడా లేకుండా అన్ని పార్టీలకు అవకాశం కల్పించి అందరి మన్ననలు పొందారని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం వారు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని మంచి బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం నాయకులు కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం ప్రతినిధి జి.శ్రీనివాస్, అధికారులు కె.ఐలయ్య, షబ్బీరిద్దీన్, సునీల్ ప్రసాద్, రాజేంద్ర ప్రసాద్, మతీన్ హుస్సేన్, బి.మురళి, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్న సస్పెండ్ ఒక దుర్మార్గం

- సస్పెండ్ ఎత్తివేయకుంటే ఆందోళనలు తప్పవు
- టిఎంటి మండల అధ్యక్షుడు ఎర్రం సంజీవ్



**ధర్మారం,మార్చి 2 (ది క్రైమ్ న్యూస్):** తీన్మార్ మల్లన్న కు గత నెల 6 న షోకాజ్ నోటీసు పంపించి కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం చాలా దుర్మార్గగంగా భావిస్తూ సస్పెండ్ వేటను ఎత్తివేయకపోతే రానున్న రోజులలో బీసీ లు అందరం ఏకమై మరింత ఆందోళనలు చేపడతామని టిఎంటి ధర్మారం మండలం అధ్యక్షుడు ఎర్రం సంజీవ్ అన్నారు. జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం తీన్మార్ మల్లన్న ముఖ్య పాత్ర పోషించినందుకా ఈ రోజు సస్పెండ్ చేశారు అన్నారు. ప్రజా పాలనలో కుల గణన చేపట్టి బీసీలను అవమానించేలా సర్వే నిర్వహించిన లెక్కలు తప్పుల తడక అని ప్రభుత్వాన్ని నిలదీసినందుకా సస్పెండ్, లేక బీసీ బిడ్డగా బీసీ ల పక్షన నిలబడి బీసీల కోసం కొట్లాడుతున్నడని చేశారా... తీన్మార్ మల్లన్న ను సస్పెండ్ చేసినట్టు కాదు రాష్ట్రంలో ఉన్న బీసీ ల అందరినీ అవమణించినట్టేనని అన్నారు. బీసీలంతా ఓట్లు వేస్తేనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది ఇప్పటికైనా తీన్మార్ మల్లన్న సస్పెండ్ వేటును వెనుకకు తీసుకోవాలి లేని యెడల బీసీలం అందరం తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీని అధికారం లేకుండా చేస్తామని అదేకాకుండ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరినీ సస్పెండ్ చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ తమ గోతుని వాళ్లే తవ్వుకుంటున్నారు అని సస్పెండ్ వేటను ఎత్తివేయకుంటే రానున్న రోజులలో మరిన్ని ఆందోనలు తప్పవని హెచ్చరిస్తూ తీన్మార్ మల్లన్న టీం ధర్మారం తరపున మండల అధ్యక్షుడు ఎర్రం సంజీవ్ డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు.

## పద్మశాలి మహాసభలను విజయవంతం చేయాలి

- ధర్మారం సంఘం అధ్యక్షుడు వోడ్నాల శంకరయ్య



**ధర్మారం, మార్చి 2 (ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో పద్మశాలి మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. పద్మశాలి మహాసభలు విజయవంతం చేయాలని ధర్మారం మండలం పద్మశాలి సంఘం అధ్యక్షుడు వడ్నాల శంకరయ్య కోరారు. ఈ నెల మార్చి 9 న ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ నాంపల్లి హైదరాబాద్ లో జరిగే 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ మరియు 8 వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలకు కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి భూర్ల లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకుడు గ్యాజంగి లక్ష్మణ్, అడక్ కమిటీ సభ్యుడు డి రామ్మూర్తి, ధర్మారం సంఘం సభ్యులు రవి, రాజ్ కుమార్, సతీష్ , కడారి మోహన్, మహేష్, గంగాధర్, కుల బాంధవులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

- గన్నేరువరం ఎస్ఐ తాండ్ర నరేష్



**గన్నేరువరం(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని కోర్టు కేసులతో సతమతమౌతున్న ప్రజలు ఈనెల 8వ తేదీన కరీంనగర్ జిల్లాకేంద్రంలోని ప్రత్యామ్నాయ జిల్లా మున్సిఫ్ కోర్టులో నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని గన్నేరువరం పోలీసులు ఆదివారం ఒక ప్రకటనను జారీ చేశారు.పోలీస్ స్టేషన్‌లో కరోనా కాలంలోని కేసులే కాక చాలా రోజుల నుండి పెండింగ్లో ఉన్న వాహన ప్రమాదం, చీటింగ్, భార్యాభర్తల తగాదాలు, చిన్నచిన్న దొంగ తనాలు ,డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ మద్యపానం కేసులతో పాటు రాజీపడే కేసులకు సంబంధించి జాతీయ లోకదాలత్ కు హాజరై రాజీ చేసుకుంటే కేసు పూర్తిగా కొట్టివేయబడుతుందని ఈ అవకాశాన్ని కేసు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ దీనికోసం కక్షిదారులు తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని ప్రత్యామ్నాయ జిల్లా మున్సిఫ్ కోర్ట్ కరీంనగర్ లేదా నేరుగా గన్నేరువరం పోలీస్ స్టేషన్ కు రావాలని ఎస్ఐ తాండ్ర నరేష్ తెలిపారు.

## గాలిపెల్లి రెడ్డి సంఘానికి వైకుంఠ రథం వితరణ



**ఇల్లంతకుంట (ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపెల్లిలోని రెడ్డి సంఘానికి రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ వారు 25,00,000 విలువగల వైకుంఠ రథాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ వైకుంఠ రథాన్ని అందించిన రెడ్డి అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక దన్యవాదములు తెలియజేస్తూ రెడ్డి సంఘంలో బెస్ట్ అచివ్మెంట్ సాధించిన ముస్కు రమణా రెడ్డితో పాటు మరో10 మందిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మల్లుగారి రవీందర్ రెడ్డి, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, పుల్లుగారి చంద్రా రెడ్డి, మాధవ రెడ్డి, రెడ్డి అసోసియేషన్ సభ్యులు మనోహర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ధనుంజయ్‌రెడ్డి,మధూకర్‌రెడ్డిజలంధర్‌రెడ్డితో పాటుసంఘ డైరెక్టర్‌లు, సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకుని కరీంనగర్‌లో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు....

- పోటీలను ప్రారంభించిన ప్రభుత్వవిప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కరీంనగర్ టౌన్, మార్చ్2(ది క్రైమ్ న్యూస్):** మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు ఎనభై ఎనిమిదవ జయంతిని పురస్కరించుకుని నగరంలోని రంగినేని గార్డెన్స్ లో ఘనంగా రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు.టోర్నమెంట్ కమిటీ చైర్మన్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కరీంనగర్ నియోజక వర్గ ఇన్చార్జి పురుమళ్ళ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బీమేడిపల్లి సత్యం మాట్లాడుతూ శ్రీపాద రావు అజాత శత్రువు అని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారని వారి ఆశయాలను శ్రీధర్ బాబు కొనసాగిస్తున్నారని సూర్య చంద్రులున్నంత వరకు ప్రజలు వారిని మరచిపోరని అన్నారు.శ్రీపాద రావు జయంతి సందర్భంగా రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి కరాటే చీఫ్ ఆర్గనైజర్లు వసంత్ కుమార్ కు సురభి వేణు గోపాల్ కు అభినందనలు తెలియజేశారు.ఈ





కార్యక్రమంలో రెండవ డివిజన్ మాజీ కార్పోరేటర్ కాశెట్టి లావణ్య శ్రీనివాస్, ఎండి తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ష మల్లేశం, నగేష్ ముదిరాజ్, ఆకారపు భాస్కర్ రెడ్డి,దన్న సింగ్, సుదర్శన్, బొబ్బిలి విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా గంగిపల్లి యేదుగుట్ట మల్లన్న జాతర





**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం గంగిపల్లిలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ యేదుగుట్ట భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి 35వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం చివరి రోజు కావడంతో యాదవ సంఘం ఆధ్వర్యంలో జాతర మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.భక్తులు మల్లన్నకు పట్నాలు వేసి,బోనాలు చేసి సాయంత్రం డప్పు చప్పుల్లు, శివసత్తుల పూనకాలతో మహిళలు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామికి నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు.వివిధ గ్రామాల్లో పెళ్ళిళు ్ళ జరుగుతున్న కారణంగా భక్తులు మధ్యాహ్నం తక్కువ సంఖ్యలో వచ్చినా రాత్రి రథోత్సవం నిర్వహించగా జాతరను చూడడానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతరకు గొర్రెలు మేకల పెంపకదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్, గొర్ల కొంరయ్య యాదవ్,జినుక రాజయ్య యాదవ్ లు ముఖ్య అతిథిలుగా హాజరవడంతో గంగిపల్లి యాదవ సంఘం అధ్యక్షుడు జిల్లాల పర్శరాములు యాదవ్,ప్రదాన కార్యదర్శి చౌదరి ఐలయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్ జెట్టి కొంరెల్లి యాదవ్ లు ఒగ్గు డప్పు చప్పుళ్లతో స్వాగతం పలికి సురేష్ యాదవ్ కు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సురేష్ యాదవ్ మాట్లాడుతూ...... ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లుతూ స్వామివారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని పాడి, పంటలు సుభిక్షంగా పండాలని స్వామివారిని కోరుకున్నట్టు తెలిపారు.2025 సంవత్సరం వేసవిలో అత్యదిక వేడి ఉంటుందని వాతావరణ శాఖ నిపుణుల హెచ్చరికలను దృష్టిలో పెట్టుకుని రానున్న వేసవిలో గొర్ల కాపరులు జాగ్రత్తగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రెడ్డి సంపత్ రెడ్డి, యాదవ సంఘం నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి నేత మాసం గణేష్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు...

**కరీంనగర్ టౌన్, మార్చ్2(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ 9వ డివిజన్ బిజెపి నాయకులు , కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ ఆధ్వర్యంలో స్నేహపూర్వక క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ లు నిర్వహించారు. నాలుగు జట్ల కోతిరాంపూర్ యూత్ తో క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ లు జరిగాయి. ఇట్టి క్రికెట్ టోర్నమెంట్లో భిక్షు టీం విజేతగా నిలువగా, రాఖీ 11 టీం రన్నరప్ గా నిలిచింది. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి వాణిజ్య సేల్ కన్వీనర్ పసుపులేటి శివానందం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలు



**ఇల్లంతకుంట (ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ సభాపతి స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ మాట్లాడుతూ..... దుదిల్ల శ్రీపాదరావు మంథని నియోజకవర్గంలోని ధన్వాడ సర్పంచ్ గా, 1983లో తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొంది మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికై శాసనసభలో సభాపతిగా పని చేసిన మహోన్నతమైన వ్యక్తి శ్రీపాదరావని కోనియడారు.ఆయన మరణానంతరం వారి తనయుడు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎమ్మెల్యేగా ఎన్నికై వివిధ పదవులు నిర్వర్తించి తెలంగాణ ప్రస్తుత ప్రభుత్వంలో ఐటి,పరిశ్రమల శాఖ,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేస్తున్నారన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల వెంకన్న, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాలపోచయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జమాల్, మార్క్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మచ్చ రాజేశం, అల్లెపు రజనీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి రాజు, ఒగ్గు మధు , కుంటాల శేఖర్ యాస నిఖిల్, హరీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముత్తారంలో శ్రీపాదరావు జయంతి వేడుకలు





**ముత్తారం.మార్చి.02.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలో శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేశనపల్లిలోని శ్రీపాదరావు విగ్రహానికి మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేకు కోసి,మిఠాయిలు పంచారు.రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా 50 మందికి పైగా రక్తదానం చేసినట్లు మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీపాదరావు సేవలు మరువలేనివి అని ప్రతి ఒక్కరూ శ్రీపాదరావు ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,కాంగ్రెస్ నాయకులు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ముత్తారం మండలంలో పులి సంచారం..

**ముత్తారం.మార్చి.02.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలోని కోయ చెరువు పరిసరాల్లో ఆదివారం పులి కదలికలను అటవీ శాఖ అధికారులు గుర్తించారు.పంట పొలాల్లో పులి పాద ముద్రలను గుర్తించిన రైతులు ఆటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో ముత్తారం ఆటవీశాఖ అధికారి నర్సయ్య తన సిబ్బందితో కలిసి పులి పాద ముద్రలను పరిశీలించి వాటిని పులి పాద ముద్రలుగా నిర్ధారించినట్లు తెలిపారు. కోయ చెరువు నుండి పాతరాతి గుట్ట వైపు పులి వెళ్లినట్టు ఉందని ఆయన అన్నారు.గతంలో కుడా ఈ పరిసరాల్లోనే పులి సంచరించిందని ఆయన తెలిపారు.మండలంలో పులి సంచరించిన పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.గ్రామ పరిసరాల ప్రాంతాలలో పులి కదలికలు కనిపిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు.

# స్పోర్ట్స్

# ఘోర ఓటమితో కెప్టెన్సీకి జోస్ బట్లర్ గుడ్ బై



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఘోర పరాభవం ఎదుర్కొన్న అనంతరం ఇంగ్లండ్ జట్టులో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. జట్టు వైఫల్యానికి బాధ్యత వహిస్తూ జోస్ బట్లర్ సారథ్య బాధ్యతల నుంచి వైదొలిగాడు. కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నట్లు సంచలన ప్రకటన చేశాడు. గ్రూప్ దశలోనే జట్టు నిష్క్రమించడంతో ఇంగ్లండ్ ఆటగాళ్లతోపాటు ఆ దేశ క్రికెట్ అభిమానులు తీవ్ర నిరాశలో మునిగారు. ఈ నేపథ్యంలోనే బట్లర్ కెప్టెన్సీ నుంచి వైదొలిగాడు. రేపు కెప్టెన్‌గా బట్లర్ చివరి మ్యాచ్ దక్షిణాఫ్రికాతో ఆడనున్నాడు. పరిమిత ఓవర్ల కెప్టెన్‌గా 2022 జూన్‌లో జోస్ బట్లర్ ఇంగ్లండ్ సారథ్య బాధ్యతలు చేపట్టాడు. ఇయాన్ మోర్గాన్ నుంచి బాధ్యతలు చేపట్టిన బట్లర్ 20022 టీ20 ప్రపంచకప్‌ను ఇంగ్లాండ్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే వన్డేల్లో మాత్రం బట్లర్ కెప్టెన్సీలో జట్టు ఘోర ప్రదర్శనను కనబర్చింది. బట్లర్ కెప్టెన్సీలో ఇంగ్లండ్ కేవలం 12 మ్యాచ్‌లు మాత్రమే గెలిచి 22 మ్యాచ్‌ల్లో విఫలమైంది. 2023 వన్డే ప్రపంచకప్‌లో కూడా ఆ దేశ జట్టు ఘోర ప్రదర్శన కనబర్చింది. ఏడో స్థానంలో నిలిచిన ఇంగ్లండ్ జట్టు సెమీస్ చేరకుండానే ఇంటికి వెళ్లింది. వన్డే ప్రపంచకప్ తర్వాత ఇంగ్లాండ్ జట్టు ఆడిన 17 వన్డేల్లో కేవలం నాలుగింట మాత్రమే విజయం సాధించడం చూస్తే బట్లర్ కెప్టెన్‌గా ఎంత విఫలమయ్యాడో అర్థమవుతోంది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా జట్టు పేలవ ప్రదర్శన కనబర్చింది. తొలి మ్యాచ్‌లో భారీ స్కోర్ చేసినా కూడా ఆస్ట్రేలియా చేతిలో ఇంగ్లండ్‌కు పరాభవం తప్పలేదు. రెండో మ్యాచ్‌లో పసికూన అఫ్ఘానిస్థాన్ మ్యాచ్‌ను చేతుల్లో నుంచి లాగేసుకుంది. అఫ్ఘాన్ సంచలన విజయంతో ఇంగ్లండ్ జట్టుపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలోనే జోస్ బట్లర్ కెప్టెన్సీని తప్పుబడుతున్నారు. కొన్నాళ్లుగా తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న బట్లర్ ఎట్టకేలకు సారథ్య బాధ్యతల నుంచి వైదొలిగాడు.

# మొహమ్మద్ షమీకి విశ్రాంతి!!

### హర్షిత్ రాణాతో పాటు అర్షదీప్ సింగ్ ఇన్!
### కివీస్‌తో మ్యాచ్‌లో టీమ్ ఇండియాలో కీలక మార్పు
### దుబాయ్ వేదికగా లీగ్ మ్యాచ్

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమ్ ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ నేడు మార్చ్ 2 ఆదివారం దుబాయ్ వేదికగా లీగ్ మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లపై విజయంతో టేబుల్ టాపర్‌గా నిలిచిన భారత జట్టు కివీస్‌ను ఓడించి పూర్తి ఆధిక్యం ప్రదర్శించాలని చూస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఇప్పటికే టీమ్ ఇండియా సెమీస్ చేరడంతో న్యూజిలాండ్‌తో జరిగే లీగ్ మ్యాచ్‌లో కొన్ని మార్పులకు సిద్ధమౌతోంది భారత జట్టు. ప్లేయింగ్ 11లో మార్పులు చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. మొన్నటి వరకు కండరాల పట్టేయడంతో ఫిట్‌నెస్ లేక ఇబ్బంది పడిన రోహిత్ శర్మ ఇప్పుడు పూర్తిగా రాటుదేలి ఫామ్‌లో వచ్చేశాడు. శుక్రవారం భారీగా ప్రాక్టీస్ చేశాడు. జ్వరంతో బాధపడుతున్న శుభమన్ గిల్ కూడా కోలుకున్నాడు. అయితే ఈ మ్యాచ్‌లో సీనియర్ ఆటగాళ్లు కొందరికి విశ్రాంతి ఇచ్చి బెంచ్‌లో ఉన్న ఆటగాళ్లకు అవకాశం ఇచ్చే ఆలోచన కన్పిస్తోంది. అదే జరిగితే టాప్ పేసర్ మొహమ్మద్ షమీకి విశ్రాంతి ఇవ్వవచ్చు. ఎందుకంటే పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మొహమ్మద్ షమి కాస్త ఫిట్‌నెస్ సమస్యతో ఉన్నట్టు కన్పించింది. అందుకే చివరి లీగ్ మ్యాచ్‌లో విశ్రాంతి కల్పిస్తే సెమీఫైనల్స్ మ్యాచ్‌కు పూర్తిగా కోలుకోవచ్చు. న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌లో మొహమ్మద్ షమీ స్థానంలో మరో పేసర్ అర్షదీప్ సింగ్‌ను ఆడించవచ్చు. ప్రస్తుతం బెంచ్‌లో ఉన్న అర్షదీప్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. హర్షిత్ రాణాతో పాటు అర్షదీప్ సింగ్‌ను మ్యాచ్‌లో ఆడించే అవకాశాలున్నాయి. మార్చ్ 4న జరిగే సెమీఫైనల్‌కు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలంటే రేపటి మ్యాచ్‌లో కొన్ని మార్పులు తప్పవనే ఆలోచన ఉంది. అందుకే అర్షదీప్ సింగ్‌ను ఆడిస్తే మొహమ్మద్ షమీ సెమీస్ మ్యాచ్‌కు పూర్తిగా సిద్ధమౌతాడు. అదే సమయంలో ఎలాంటి మార్పులు లేకుండా అదే జట్టును కొనసాగించవచ్చని కూడా సమాచారం అందుతోంది. రోహిత్ శర్మ, శుభమన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా, మొహమ్మద్ షమీ లేదా అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్

# టోర్నీలో ఢిల్లీకి నాలుగో విజయం

### 9 వికెట్లతో ముంబై చిత్తు

టేబుల్ టాపర్ల మధ్య జరిగిన పోరులో చివరికి ఢిల్లీ క్యాపిటల్స్ జట్టే పైచేయి సాధించింది. బెంగళూరులో శుక్రవారం జరిగిన లీగ్ మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ పై ఘనవిజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై బ్యాటింగ్ లో ఘోరంగా విఫలమైంది. హేమాహేమీలున్నప్పటికీ, దాదాపు బంతికో పరుగు చొప్పున స్కోరు సాధించారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 123 పరుగులు చేసింది. జట్టులో ఓపెనర్ హేలీ మథ్యూస్, కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ చెరో 22 పరుగులతో టాప్ స్కోరర్స్ గా నిలిచారు. జెస్ జొనాసెన్, మిన్ను మణి మూడేసి వికెట్లతో రాణించారు. అనంతరం ఛేదనను కేవలం 14.3 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 124 పరుగులు చేసి ఢిల్లీ పూర్తి చేసింది. ఓపెనర్ కమ్ కెప్టెన్ మెగ్ ల్యానింగ్ మెరుపు ఫిఫ్టీ (49 బంతుల్లో 60 నాటౌట్, 9 ఫోర్లు) అజేయంగా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చింది. అమెలియా కెర్ కు ఒక వికెట్ దక్కింది. ఈ విజయంతో నాలుగు విజయాలతో గ్రూపులో మళ్లీ అగ్రస్థానానికి ఢిల్లీ దూసుకుపోయింది. జొనాసెన్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. లీగ్ లో తర్వాతి మ్యాచ్ ఆర్సబీతో ఢిల్లీ జట్ల మధ్య జరుగుతుంది. ఢీల్లీ వరుసగా రెండోరోజు కూడా లీగ్ మ్యాచ్ ఆడుతుండటం విశేషం..టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన ముంబై.. ఏ దశలోనూ బారీ స్కోరు దిశగా సాగలేదు. ఆరంభంలోనే ఓపెనర్ కమ్ వికెట్ కీపర్ యస్తిక భాటియా (11) వికెట్ కోల్పోయింది. మధ్యలో హీలీ, హర్మన్ ప్రీత్ కౌర్ కాస్త పోరాటం చేసినా, ఢిల్లీ బౌలర్ల ముందు తలవంచక తప్పలేదు. మిగతా బ్యాటర్లు కూడా విఫలం కావడంతో ఓ మాదిరి స్కోరు తోనే ముంబై సరిపెట్టుకుంది. కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన ఢిల్లీ బౌలర్లు.. ముంబై భారీ స్కోరు చేయకుండా అడ్డుకున్నారు. మిగతా బౌలర్లలో శిఖా పాండే, అన్నాబెల్ సదర్లాండ్ లకు తలో వికెట్ దక్కింది. బంతికో పరుగు సాధిస్తే, సునాయసంగా గెలిచే స్థితిలో బ్యాటింగ్ ప్రారంభించిన ఢిల్లీకి ఓపెనర్లు ల్యానింగ్, షెఫాలీ వర్మ (28 బంతుల్లో 43, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) తుఫాన్ ఆరంభాన్ని అందించారు. షెఫాలీ.. బ్యాట్ ఝుళిపించి ముంబై ఎడాపెడా బౌండరీలు బాదింది. ల్యానింగ్ కూడా వీలు చిక్కినప్పుడల్లా వేగంగా పరుగులు చేయడంతో పవర్ ప్లేలోనే 57 పరుగులు వచ్చాయి. అప్పటికే ఫలితం దాదాపు తేలిపోవడంతో మరింత స్వేచ్ఛగా ఆడిన బ్యాటర్లు జోరు ప్రదర్శించారు. తొలి వికెట్ కు 85 పరుగులు జోడించాక షెఫాలీ ఔటయ్యింది. ఈ దశలో జెమీమా రోడ్రిగ్స్ (15 నాటౌట్) తో కలిసి ల్యానింగ్ జట్టును విజయ తీరాలకు చేర్చింది. వీరిద్దరూ అబేధ్యమైన రెండో వికెట్ కు 28 బంతుల్లోనే 39 పరుగులు జోడించారు. ఈ విజయంతో టోర్నీలో నాలుగో విజయాన్ని ఢిల్లీ సాధించగా, ముంబై రెండో ప్లేస్ కు పడిపోయింది.

# ఇదే నా చివరి టోర్నీ!

2025 ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ నేపథ్యంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ వ్యక్తిగత కారణాల వల్ల ఈ మెగాటోర్నమెంట్‌కు దూరంగా ఉండగా, దక్షిణాఫ్రికా కీలక బ్యాటర్ రాస్సీ వాన్ డెర్ డస్సెన్ తన కెరీర్‌లో ఇదే చివరి ఐసిసి టోర్నమెంట్ కావొచ్చని పేర్కొన్నాడు. ఇంగ్లాండ్‌తో కీలకమైన పోరుకు ముందు దక్షిణాఫ్రికా బ్యాటర్ రాస్సీ వాన్ డెర్ డస్సెన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. "ఇది నా చివరి ఐసిసి టోర్నమెంట్ అయ్యే అవకాశం ఉంది. నా లక్ష్యం ఎల్లప్పుడూ ప్రోటీస్ తరపున ఆడటమే. భవిష్యత్తులో లీగ్‌లను ఆడతానా లేదా మరో కాంట్రాక్ట్ వస్తుందా అన్నదానిపై స్పష్టత లేదు," అని డస్సెన్ పేర్కొన్నాడు. అలాగే, ప్రస్తుత టోర్నమెంట్‌లో యువ బ్యాటర్లు ట్రిస్టన్ స్టబ్స్, టోనీ డి జోర్జీ, మాథ్యూ బ్రీట్జ్కే అద్భుతంగా రాణించారని ప్రశంసించాడు. బ్రీట్జ్కే వన్డే అరంగేట్రంలో 150 పరుగులు చేసి రికార్డు సృష్టించగా, ర్యాన్ రికెల్టన్ ఛాంపియన్స్ ట్రోఫీలో సెంచరీ చేసిన తొలి దక్షిణాఫ్రికా ఆటగాడిగా నిలిచాడు. దక్షిణాఫ్రికా నాకౌట్ రేసులో నిలవాలంటే ఇంగ్లాండ్‌పై విజయం సాధించాల్సి ఉంటుంది. ఓడితే, ఆస్ట్రేలియా–ఆఫ్ఘనిస్తాన్ మ్యాచ్ ఫలితంపై ఆధారపడాల్సిన పరిస్థితి. ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియా ప్రాథమిక జట్టులో చోటు దక్కించుకున్న స్టార్క్, ఆ తర్వాత తుది జట్టులో కనిపించలేదు. దీనికి గల ప్రధాన కారణాన్ని వెల్లడించిన స్టార్క్, తన శరీర ఫిట్‌నెస్‌ను మెరుగుపర్చుకోవడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించాడు. "నా చీలమండ నొప్పి ఇబ్బంది పెడుతోంది. టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మరియు వెస్టిండీస్ పర్యటనకు సిద్ధం కావాలనుకుంటున్నాను. కొంత ఐపీఎల్ క్రికెట్ కూడా ఉంది. కానీ నా ప్రాధాన్యత టెస్ట్ క్రికెట్. నా శరీరాన్ని పూర్తిగా సిద్ధం చేసుకోవడానికి ఇప్పుడు విశ్రాంతి అవసరం," అని స్టార్క్ వ్యాఖ్యానించాడు. ఆస్ట్రేలియా తమ తొలి మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై అద్భుత విజయాన్ని సాధించింది. స్పెన్సర్ జాన్సన్, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్ వంటి యువ బౌలర్లు స్టార్క్ గైర్హాజరును ఎలాంటి ప్రభావం లేకుండా ఉంచారు. ఇక గ్రూప్ దశలో ఆఫ్ఘనిస్తాన్ తో జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అవడంతో సెమిస్ కు చేరుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ సమరంలో ఆసీస్, దక్షిణాఫ్రికా జట్లు సుదీర్ఘ ప్రయాణాన్ని ఎదుర్కొంటున్నాయి. మిచెల్ స్టార్క్ విశ్రాంతి తీసుకుంటూ ఐపీఎల్‌లో రీఎంట్రీ ప్లాన్ చేయగా, రాస్సీ వాన్ డెర్ డస్సెన్ తన అంతర్జాతీయ భవిష్యత్తుపై సందేహాలు వ్యక్తం చేశాడు. మరి, ఈ టోర్నమెంట్‌లో ఏ జట్టు మెరుగైన ప్రదర్శన ఇస్తుందో చూడాలి.



# సచిన్ రికార్డులపై కోహ్లీ కన్ను!!

టీమిండియా – న్యూజిలాండ్ మధ్య మ్యాచ్ జరగనున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పటికే విరాట్ కోహ్లీ.. పాకిస్థాన్ పై సెంచరీ బాది ఫామ్ లో వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అతడు కివీస్ తో జరిగే మ్యాచ్ లో.. దిగ్గజ క్రికెటర్ సచిన్ తెందుల్కర్ సాధించిన పలు రికార్డులను బ్రేక్ చేసే అవకాశం వచ్చింది. అవేంటంటే?కోహ్లీ న్యూజిలాండ్ తో జరగబోయే మ్యాచ్ 300వ వన్డే. ఇప్పటి వరకు 299 వన్డే మ్యాచులు 287 ఇన్నింగ్స్ ఆడాడు. 58.21 యావరేజ్ తో, 9.42 స్ట్రైక్ రేట్ తో 14,085 పరుగులు చేశాడు. అందులో 51 సెంచరీలు, 73 అర్ధ శతకాలు ఉన్నాయి. వన్డేల్లో న్యూజిలాండ్ పై అత్యధిక పరుగులు చేసిన టీమిండియా ఆటగాడిగా నిలుస్తాడు కోహ్లీ. ప్రస్తుతం సచిన్ తెందూల్కర్ కివీస్ పై 1750 పరుగులతో భారత్ తరఫున అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. న్యూజిలాండ్ పై అతడు 42 వన్డేల్లో ఐదు శతకాలు, ఎనిమిది అర్ధ శతకాలు బాదాడు. కోహ్లీ.. 31 వన్డేల్లో 6 సెంచరీలు, 9 హాఫ్ సెంచరీలతో 1645 రన్స్ సాధించాడు. కాబట్టి మరో 106 పరుగులు విరాట్ చేస్తే సచిన్ రికార్డ్ బ్రేక్ అవుతుంది. మొత్తంగా రికీ పాంటింగ్ 1971 పరుగులు, 51 మ్యాచ్‌లతో అగ్ర స్థానంలో ఉన్నాడు. న్యూజిలాండ్ మ్యాచ్‌లో మరో 85 పరుగులు సాధిస్తే న్యూజిలాండ్‌పై 3 వేల పరుగులు పూర్తి చేసుకున్న ఐదో బ్యాటర్ గా నిలుస్తాడు కోహ్లీ. టీమిండియా తరఫున సచిన్ తెందుల్కర్ (3,345) ఒక్కడే ఈ మార్క్ ను అందుకున్నాడు. ఓవరాల్ గా ఈ జాబితాలో రికీ పాంటింగ్ (3,145) టాప్ లో ఉన్నాడు. న్యూజిలాండ్‌పై ఇప్పటివరకు అన్ని ఫార్మాట్లలో కలిపి 55 మ్యాచ్‌లు ఆడాడు కోహ్లీ. 47.01 యావరేజ్ తో 2,915 పరుగులు సాధించాడు. ఇందులో తొమ్మిది శతకాలు, 15 అర్ధ శతకాలు ఉన్నాయి. కాగా, ఈ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో గ్రూప్ ఏ నుంచి ఇప్పటికే న్యూజిలాండ్ – ఆసీస్ జట్లు సెమీస్ కు అర్హత సాధించాయి. తాజా మ్యాచ్‌లో విజయం సాధించిన జట్టే గ్రూప్–ఎలో అగ్రస్థానాన్ని దక్కించుకుంటుంది.

# వరుసగా 10వ మ్యాచ్‌లో టాస్ ఓడిన రోహిత్ శర్మ..

### బ్రియాన్ లారా ఎన్నిసార్లంటే..!

భారత జట్టు కెప్టెన్, హిట్ మ్యాన్ రోహిత్ శర్మ ఖాతాలో ఓ బ్యాడ్ రికార్డు చేరింది. వరుసగా 10 వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో టాస్ ఓడిన కెప్టెన్‌గా శర్మ నిలిచాడు. రోహిత్ శర్మ 2023 నవంబర్ నుంచి 2025 మార్చి వరకు వరుసగా 10 వన్డే మ్యాచ్‌లలో టాస్ ఓడాడు. ఆయనకంటే ముందు వరుసలో మరో ఇద్దరు ఉన్నారు. వెస్టిండీస్ మాజీ కెప్టెన్ బ్రియాన్ లారా 1998 అక్టోబర్ నుంచి 1999 మే వరకు వరుసగా 12 సార్లు టాస్ ఓడాడు. ఆ తర్వాత రెండో స్థానంలో న్యూజిలాండ్ కెప్టెన్ పీటర్ బోరెన్ ఉన్నారు. ఆయన మార్చి 2011 నుంచి ఆగస్టు 2013 వరకు వరుసగా 11 వన్డే మ్యాచ్‌లలో టాస్ ఓడిపోయాడు. కాగా రోహిత్ శర్మ వరుసగా మరో మూడు మ్యాచ్‌లలో టాస్ ఓడితే బ్రియాన్ లారా రికార్డు కూడా బద్దలు కానుంది.



# మాథ్యూ షార్ట్‌పై ఆస్ట్రేలియా ఆందోళన

### సెమీఫైనల్స్‌లో ఆడడంపై సందిగ్ధం

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆస్ట్రేలియా సెమీఫైనల్‌కు చేరుకుంది. ఫిబ్రవరి 28న ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దీనితో ఆస్ట్రేలియా ఒక పాయింట్ సాధించింది. గ్రూప్ బీ నుంచి నాలుగు పాయింట్లతో ఫైనల్–4లోకి ప్రవేశించిన తొలి జట్టుగా ఆస్ట్రేలియా నిలిచింది. 2009 తర్వాత సెమీఫైనల్‌కు చేరుకోవడం ఇదే తొలిసారి. ఇంతలో 2013, 2017 ఈవెంట్లలో ఒక్క విజయం కూడా సాధించలేదు. 2009లో ఆస్ట్రేలియా సెమీఫైనల్స్‌కు చేరుకుని టైటిల్ గెలుచుకుంది. అంతకుముందు 2006 లో కూడా విజేతగా నిలిచింది. కానీ 2025 లో, ఫైనల్–4 మ్యాచ్ ముందు ఇబ్బందిని ఎదుర్కొంది.ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దైన తర్వాత ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ మాట్లాడుతూ, ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ మాథ్యూ షార్ట్ గాయపడ్డాడని వార్తలు వస్తున్నాయి. అతని శరీరంపై భాగంలో గాయాలయ్యాయి. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో షార్ట్ గాయపడ్డాడు. మార్చి 1న అతన్ని పరీక్షించి, అతను ఆడగలడా లేదా అనేది ఇంకా తేలలేదు. అయితే, సెమీ–ఫైనల్స్‌కు షార్ట్ ఫిట్‌గా ఉండటం కష్టమని ఆస్ట్రేలియా కెప్టెన్ అంగీకరించాడు. "అతను కష్టపడుతున్నాడని నేను అనుకుంటున్నాను" అంటూ అతను తెలిపాడు. అతను సరిగ్గా కదలలేకపోతున్నాడు. మ్యాచ్‌ల మధ్య చాలా తక్కువ అంతరం ఉన్నందున అతనికి కష్టం అవుతుందని నేను భావిస్తున్నాను.ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో షార్ట్ 15 బంతుల్లో 20 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 3 ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. అతను ఆఫ్ఘనిస్తాన్ బ్యాటింగ్ సమయంలో కూడా బౌలింగ్ చేశాడు. 7




ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 21 పరుగులు మాత్రమే ఇచ్చాడు. అతను సెమీ–ఫైనల్స్‌లో ఆడలేకపోతే, ఆస్ట్రేలియా జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్‌ను ట్రావిస్ హెడ్‌తో కలిసి ఓపెనింగ్‌గా పంపవచ్చు. సెమీ–ఫైనల్స్‌లో ఆస్ట్రేలియా ఎవరితో ఆడుతుందో ఇంకా నిర్ణయించలేదు. దీని కోసం అతను మార్చి 1న జరిగే ఇంగ్లాండ్ %–% దక్షిణాఫ్రికా మ్యాచ్ కోసం వేచి ఉండాల్సి ఉంటుంది. దక్షిణాఫ్రికా గెలిస్తే, ఆస్ట్రేలియా రెండవ స్థానంలో ఉంటుంది. అప్పుడు అతను గ్రూప్ ఏ లోని అగ్రశ్రేణి జట్టుతో తలపడతాడు. దక్షిణాఫ్రికా ఊహించని విధంగా ఆఫ్ఘనిస్తాన్ చేతిలో భారీ తేడాతో ఓడిపోవడంతో ఆస్ట్రేలియా గ్రూప్ బిలో అగ్రస్థానంలో నిలిచింది. ఇటువంటి పరిస్థితిలో, గ్రూప్ ఏలో రెండవ స్థానంలో ఉన్న జట్టు ఆడుతుంది. మొదటి సెమీఫైనల్ మార్చి 4న దుబాయ్‌లో, రెండవది మార్చి 6న లాహోర్‌లో జరుగుతాయి.

# విశ్వజ

# మహిళా ఎన్ఆర్ఐ 'చెత్త' బిజినెస్.. రూ.1000 కోట్లు టార్గెట్



ఉన్నత చదువులు చదువుకుంది. కానీ ఆశించిన ఉద్యోగమేదీ రాలేదు. రిస్క్ చేయాల్సిందే అని నిర్ణయించుకుంది. ఆ నిర్ణయమే ఆమెను రూ. 800 కోట్ల కంపెనీకి అధిపతిగా మార్చింది. గట్టి కృషి, పట్టుదలతో వ్యాపార వేత్తగా రాణిస్తోంది. ఎంతోమంది మహిళా పారిశ్రామిక వేత్తలకు, పర్యావరణవేత్తలకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఎన్ఆర్ఐ వ్యాపారవేత్త, పూనమ్ గుప్తా స్ఫూర్తిదాయక గాథను తెలుసుకుందాం రండి..! ఎన్ఆర్ఐ వ్యాపారవేత్త పూనమ్ గుప్తా ఢిల్లీలో 1976, ఆగష్టు 17న ఢిల్లీలో పుట్టింది. లేడీ ఇర్విన్ స్కూల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో విద్యాభ్యాసం. ఆ తర్వాత, ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి గ్రాడ్యుయేషన్, ఢిల్లీ %ఖీూ=జు% స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, హాలెండ్‌లోని మాస్ట్రిక్ట్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఇంటర్నేషనల్ బిజినెస్ అండ్ మార్కెటింగ్‌లో ఎంబీఏ పట్టాలు పుచ్చుకుంది. 2002లో వివాహం కావడంతో భర్త పునీత్ గుప్తాతో కలిసి స్కాట్లాండ్‌కు వెళ్లారు. స్కాట్లాండ్‌లో ఆమెకు ఉద్యోగం దొరక లేదు. అర్హతలున్నప్పటికీ, పదేపదే తిరస్కరణలను ఎదుర్కొంది. సాధారణంగా ఎన్ఆర్ఐలకు ఎదురయ్యే అనుభవమే ఇది. ఇదే సమయంలో అనారోగ్యంతో తల్లి ఆకాల మరణం ఆమెను మరింతషాక్‌కు గురిచేసింది. అయినా ఎక్కడా నిరాశ చెందకుండా విభిన్నంగా ఆలోచించింది. వ్యాపారంవైపు అడుగులు వేసింది. అలా 2003లో స్కాట్లాండ్‌లోని కిల్మార్కోమ్‌లోని కేవలం రూ. లక్ష పెట్టుబడితో పర్యావరణ స్పృహతో, రీసైకిలింగ్ బిజినెస్ పీజీ పేపర్ కంపెనీ లిమిటెడ్‌ను స్థాపించింది. స్క్రాప్ పేపర్‌ను రీసైక్లింగ్ చేయాలనే ఆలోచనతో స్కాటిష్ ప్రభుత్వ అనుమతి తీసుకొని మరీ దీన్ని స్థాపించింది. మొదటి రెండేళ్లు పూనమ్ ఒంటరిగానే పనిచేసింది. రెండేళ్ల తర్వాత, ఒక స్నేహితుడు ఆమెతో పార్ట్ టైమ్ ప్రాతిపదికన చేరాడు. వ్యాపారం విస్తరించడంతో భర్త రూ. 1.5 కోట్ల ప్యాకేజీతో కంపెనీలో చేరడం విశేషం. యూకేలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పేపర్ కంపెనీలలో ఒకటిగా ఉంది. ఈ కంపెనీ ప్రస్తుతం ఏడాదికి 800 కోట్ల టర్నోవర్‌ను కలిగి ఉంది. ముఖ్యంగా యూరప్, అమెరికాలోని కంపెనీల నుంచి చిత్తు కాగితాలను కొనుగోలు చేసి, దాన్నుంచి మంచి నాణ్యమైన కాగితాన్ని కూడా తయారు చేసి ఇతర దేశాలకు ఎగుమతిచేస్తుంది. ఇలా పీజీ పేపర్ ప్రపంచంలోని 53 దేశాల నుండి వస్తువులను దిగుమతి, ఎగుమతులను చేస్తుంది. పీజీ కంపెనీ ఉత్పత్తులను తొలుత ఎగుమతి చేసింది ఇండియాకే. ఇక్కడితో ఆగిపోలేదు. హాస్పిటాలిటీ, రియల్ ఎస్టేట్. మెడికల్‌తో సహా ఐటీ రంగంలోకి కూడా ప్రవేశించింది. దాదాపు 350 మంది ఉద్యోగులతో స్కాట్లాండ్ ప్రధాన కార్యాలయం వేదికగా తన సేవల్ని అందిస్తోంది. 7 దేశాలలో ఉన్న అనేక కార్యాలయాలతో 9 కంపెనీలున్నాయి. రానున్న కాలంలో పీజీ పేపర్ ఆదాయం రూ. 1000 కోట్లను అధిగమించాలనేది పూనమ్ గుప్తా టార్గెట్. పీజీ పేపర్ సీఈవో, యూకేలో ఉమెన్స్ ఎంటర్‌ప్రైజ్ స్కాట్లాండ్ అంబాసిడర్, అత్యంత గుర్తింపు పొందిన పారిశ్రామిక వేత్తలలో ఒకరు, యూ?కే-ఇండియా సంబంధాలలో అత్యంత ప్రభావవంతమైన 100 మంది నాయకులలో ఒకరిగా పేరొందారు పూనమ్. స్థానిక, జాతీయ , అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలకు వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తారు. భారత్‌లోని యువతుల విద్యకోసం, మహిళలను సాధికారతకు తప్పకుండా మద్దతు నిస్తున్న గొప్ప దాత కూడా. ఈమెకు ఇద్దరు కుమార్తెలు సాన్వి, అన్య, "వ్యాపారం చేయాలనే ఆలోచన మాత్రమే సరిపోదుబీ రంగంలోకి దిగాలి. పరిశోధన చేయాలి, ఎక్కడో ఒక చోట మొదలు ప్రారంభించండి లక్ష్యాలకు కట్టుబడి ఉండండి. అలాగే మీ లాభాలను కంపెనీకి తిరిగి ఇవ్వడం మర్చిపోవద్దు" – పూనం గుప్తా



## యూఎస్‌లోనే అత్యంత సంపన్న మహిళగా..ఏకంగా రూ. 75 వేల కోట్లు..!

భారతదేశంలోనే పుట్టి, పెరిగిన ఒక మహిళ ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి అక్కడే అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించింది. ఆహర్నిశలు కష్టపడి కంపెనీని వృద్ధిలోకి తీసుకొచ్చింది. యూఎస్‌లోనే అత్యంత పిన్నవయస్కురాలైన మహిళా ?వ్యాపారవేత్తగా నిలవడమే గాక ఫోర్బ్స్‌లో కూడా చోటు దక్కించుకుంది. ఎవరీమె అంటే.. భారత్‌కి చెందిన నేహా నారే?డే పుట్టింది, పెరిగింది పూణేలోనే. ఆ తర్వాత యూఎస్‌లోని జార్జియా టెక్‌లో కంప్యూటర్ సైన్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. అక్కడే లింక్డ్ఇన్, ఒరాకిల్ వంటి కంపెనీల్లో పనిచేసి కాన్ఫ్లూయెంట్ అనే కంపెనీని స్థాపించింది. ప్రారంభంలో గణనీయమైన ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ అనతి కాలంలోనే రూ. 75 వేల కోట్ల టర్నోవర్‌తో దూసుకువెళ్లడం ప్రారంభించింది. అలా నేహా అత్యంత పిన్న వయస్కురాలైన పారిశ్రామిక వేత్తగా, అమెరికాలో ఎనిమిదొవ అత్యంత సంపన్న మహిళగా అవతరించింది. చిన్నతనంలో తాను ఇందిరా గాంధీ, కిరణ్‌బేడి, ఇంద్రానూయి వంటి ప్రముఖులు గురించి చదవడం వల్ల విజయవంతమైన వ్యాపారవేత్తగా రాణించగలిగానని చెబుతోంది. ఆమె కంపెనీ పబ్లిక్‌గా మారిన తర్వాత 2021 నాటికల్లా రూ. 13 వేల కోట్లకు చేరుకుంది. అనూహ్యంగా ఆమె సంపద 2022లో దారుణంగా పడిపోయి దాదాపు రూ. 8 వేల కోట్ల నష్టాన్ని నష్టాలను చవిచూసింది. అయినప్పటికీ మళ్లీ కంపెనీని లాభాల బాటపట్టించింది. ప్రస్తుతం నేహా కంపెనీ నికర విలువ ఏకంగా రూ. 75 వేల కోట్లు. అంతేగాదు మార్చి 2023లో నారే?డ్ మోసాలను గుర్తించే సంస్థ ఓస్కిలార్ అనే కొత్త కంపెనీను కూడా స్థాపించింది. అంతేగాదు ఫోర్బ్స్ మ్యాగ్జిన్‌లో స్వీయ సంపన్న మహిళల జాబితాలో నేహా చోటు దక్కించుకోవడం విశేషం.

## వెల్లుల్లితో మొటిమలు మటుమాయం? నిపుణులు ఏమంటున్నారు?



వెల్లుల్లి గురించి దాదాపు తెలియని వారుండరు. మరో విధంగా చెప్పాలంటే వెల్లుల్లి లేని మసాలా వంట ఉండదు. కొంతమందికి వెల్లుల్లి వానస నచ్చనప్పటికీ, అల్లంవెల్లుల్లి మిశ్రమం వేసిన తరువాత ఏ రెసిపీ అయినా రుచి రెట్టింపు అవ్వడమేకాదు వాసన కూడా ఘుమ ఘుమ లాడాల్సిందే. వెల్లుల్లి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అలాగే సౌందర్య పోషణగా కూడా పనిచేస్తుందంటారు. మరి ఈ విషయంలో నిపుణులు ఏమంటున్నారో చూద్దాం. ఆరోగ్యానికి వెల్లుల్లి సంజీవని: ముఖ్యంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో పచ్చి వెల్లుల్లి తినడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. దీనిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల, మధుమేహం, బీపీ నియంత్రణలో ఉంటాయి. శరీరంలోని ఎర్రరక్తకణాలు వెల్లుల్లిలో ఉండే సల్ఫైడ్స్‌ను హైడ్రోజన్ సల్ఫైడ్ గ్యాస్‌గా మారుస్తుంది. ఈ గ్యాస్ రక్తపోటును నియంత్రిస్తుంది.అందేకాదు ఇది చర్మాన్ని కాపాడుతుంది. మొటిమలు, యాక్నె, నల్లమచ్చలు వంటివి బాధిస్తున్నా, చర్మం మెరవాలన్నా పచ్చి వెల్లుల్లి మంచి ఉపశమనంగా పనిచేస్తుంది.వెల్లుల్లికి రక్తాన్ని శుద్ధిచేసే గుణం ఉంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. ఖాళీ కడుపుతో నాలుగు వెల్లుల్లి రెబ్బలు తినటం వల్ల మధుమేహాన్ని నయం చేస్తుంది. అలాగే రోజుకు కొన్ని వెల్లుల్లి రెమ్మలు తింటే జిమ్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే బరువు తగ్గవచ్చుట. వెల్లుల్లి జీర్ణాశయంలోని ఎంజైములను ఉత్తేజపరచడం వల్ల బరువు తగ్గుతారు. కొవ్వును కరిగించడంలో వెల్లుల్లికి కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. మ్యాజిక్ క్యూర్.. పచ్చి వెల్లుల్లి మోటిమలకు మ్యాజిక్ క్యూర్‌గా పనిచేస్తుందని ఇటీవల ఒక .బ్యూటీ ఇన్‌ఫ్లుయెన్సర్ ఇన్‌స్టా వీడియో వైరల్ అయిందితన 'రాత్రిపూట చర్మ సంరక్షణ దినచర్య'లో భాగంగా పచ్చి వెల్లుల్లి రెబ్బను తీసుకొని నేరుగా తీసుకుంది. పచ్చి వెల్లుల్లిని తీసుకోవడం చాలా మొండి సిస్టిక్ మొటిమలకు కూడాపనిచేస్తుందని కొంతమంది పేర్కొన్నారు. కొంతమంది కూడా సానుకూలంగా స్పందించగా మరికొందరు మాత్రం తమ సమస్యమరింత ఎక్కువైందని కమెంట్ చేయడం గమనార్హం.

## అరటి ఆకులతో హల్వా ట్రై చేశారా?

హల్వా అంటే ఎవరికి ఇష్టం ఉండదు. అలాంటి హల్వాని సంప్రదాయ పద్ధతిలోనే కాకుండా వివిధ పండ్లతో, కూరగాయాలతో చేయటం చూశాం. ఎన్నో రకాల మేళవింపులతో కూడిన హల్వాలను రుచి చూశాం. అయితే ఇలా ఆకులతో చేసే హల్వాని మాత్రం చూసి ఉండరు. అందులోనూ అరటి ఆకులతో చేయడం గురించి విన్నారు. ఎలా చేస్తారంటే..అత్యంత ప్రజాధరణ పొందిన స్వీట్సలో హల్వా ఒకటి. దాని రుచే అదిరిపోతుంది. అలాంటి హల్వాని ఆకులతో చేయడం ఏంట్రాబాబు అనుకుంటున్నారా..!. అందుకు సంబంధించిన ఆసక్తికర వీడియో ఒకటి నెట్టింట చక్కెర్లు కొడుతోంది. అందులో ఒక వ్యక్తి ఈ వైరైటీ హల్వాని చేసి చూపించాడు. అతను అరటి ఆకులను చక్కగా శు భ్రం చేసి మద్యలోని కాండాన్ని తొలగించాడు. ఆ తర్వాత ఆకులన్నింటిని చక్కగా చదును చేసి రోల్ చేశాడు. ఇక దాన్ని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేశాడు. వాటన్నింటిని మిక్సీలో వేసి మెత్తగా గ్రైండ్ చేసి జ్యూస్‌లా. ఆ తర్వా స్టవ్‌పై కడాయి పెట్టి నెయ్యి వేసి, అందులో ఈ జ్యూస్‌ని వేసి పచ్చి వాసన పోయి దగ్గర పడేలా మరిగించాడు. ఆ తర్వాత పంచాదర కలిపి మరింత దగ్గర పడేలా చేశాడు. ఈలోగా కార్న్‌ఫ్లోర్‌ని చక్కగా నీటిలో కలిపి పేస్ట్ చేసుకున్న మిశ్రమాన్ని ఈ మిశ్రమంలో కలపాడు. ఇకి హల్వాల దగ్గర పడుతుందనంగా డ్రైఫ్రూట్స్‌తో అలంకరించాడు. చివరిగా ఆ హల్వాని టేస్ట్ చేసి వ్యక్తి పైకి బాగుందని అన్నా..అతని ఎక్స్‌ప్రెషన్స్ మాత్రం బాలేదన్నట్లు ఇబ్బందికరంగా ఉన్నాయి. దీంతో నెటిజన్లు బాస్ ఏంటి చెత్త ప్రయోగాలు..బాగుందంటూ హావభావాలు వేరేలా ఉన్నయేంటీ అని చివాట్లు పెడుతూ పోస్టులు పెట్టారు.


## 'ఏదైనా చేయాలి.. అది ఇతరుల కంటే భిన్నంగా ఉండాలి'..



కల ఉన్న చోట కష్టం ఉంటుంది. 'మరింత కష్టపడతాను' అంటూ ముందుకువెళ్లాలి. లక్ష్యం ఉన్న చోట సవాలు ఎదురొస్తుంది. సర్కియైన జవాబు చెప్పి ఆ సవాలును వెనక్కి పంపించాలి. ఇందుకు నిలువెత్తు ఉదాహరణ శృతి మల్హోత్రా. జార?ండ్‌లోని రాంచికి చెందిన శృతి ఎన్నో చిన్న బ్రాండ్‌లను పెద్ద సక్సెస్ చేసింది. సక్సెస్‌కు సర్కియైన అడ్రస్‌గా పేరు తెచ్చుకుంది. శృతి మల్హోత్రా బాల్యంలోకి వెళితే..ప్రతిరోజు రాత్రి నలుగురు అక్కాచెల్లెళ్లు వార్తలు వినడానికి రేడియో ముందు కూర్చునేవారు. కొత్త విషయాలు, ఆసక్తికరమైన విషయాలను రూల్ నోట్ ?ుడ్‌లో రాసుకునేవారు. మరుసటి రోజు తండ్రితో వాటి గురించి చర్చించేవారు. తండ్రి వాటి గురించి మరిన్ని కొత్త విషయాలు వివరంగా చెప్పేవాడు. శృతి తండ్రి పిల్లలకు తరచుగా చెప్పే మాట.. 'స్వతంత్రంగా ఉండండి' 'పెద్ద కలలు కనడానికి వెనకాడ వద్దు' 'ఈ ప్రపంచంలో మీకు అత్యున్నత స్నేహితుడు.. విద్య' తండ్రి మాటలు అక్షరాలా ఆచరించడం వల్లే పదిమందీ మెచ్చుకునే స్థాయికి ఎదిగింది శృతి మల్హోత్రా. మిషనరీ స్కూల్ నుంచి దిల్లీ యూనివర్శిటీలో చదువుకోవడం వరకు 'స్వతంత్రంగా ఉండడం' అనే లక్షణాన్ని ఎప్పుడూ వదులుకోలేదు. దీనివల్ల ఆమె చాలామందికి'రెబెల్'గా కనిపించేది. 'ఏదైనా చేయాలి. అది ఇతరుల కంటే భిన్నంగా ఉండాలి' అనే లక్ష్యాన్ని కాలేజీ రోజుల్లోనే నిర్దేశించుకుంది మల్హోత్రా. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీలో చదువు పూర్తయిన తరువాత ఫ్యాషన్ కంపెనీ 'బెనెటన్'తో ప్రొఫెషనల్ ఇన్నింగ్స్ ప్రారంభించింది. నైకీ, ప్లానెట్ స్పోర్ట్స్‌లో కూడా అద్భుతమైన ఇన్నింగ్స్‌ను ప్రదర్శించింది. స్థూలంగా చెప్పాలంటే ఫ్యాషన్, లైఫ్ స్టైల్ జైనింగ్‌లలో ప్రత్యేకమైన పేరు తెచ్చుకుంది. 2007లో ఎథికల్ బ్యూటీబ్రాండ్ 'ది బాడీ షాప్'లో చేరింది. ఇది తన ప్రయాణ గతిని మార్చేసింది. రిటైల్, సేల్స్, డిస్ట్రిబ్యూషన్‌లలో అడుగడుగునా పురుషాధిక్యత కనిపించే కాలంలో మహిళలు అడుగు వేసి నిలదొక్కుకోవడం అంత సులభం కాదు. 'వేరే వారి కంటే ఒక మెట్టుకింద ఉండడానికి నేను ఎప్పుడూ ఇష్టపడలేదు. సవాలుగా తీసుకున్నాను. రెట్టింపు కష్టపడ్డాను' అంటుంది మల్హోత్రా. ఆ కాలంలో బ్యూటీప్రొడక్ట్స్‌కు సంబంధించిన రిటైల్ బిజినెస్ ఫార్మసీ, డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లలో మాత్రమే కనిపించేది. దీన్ని దృష్టిలో పెట్టుకొని 'జీరో నుంచి ప్రయాణంప్రారంభించాను' అంటుంది మల్హోత్రా. 'ఈ రంగాన్ని ఎందుకు ఎంచుకున్నావు?' అనే సన్నాయి నొక్కుల నుంచి 'ఈ రంగంలో పెద్ద పేరున్న మహిళ' అనే ప్రశంస వరకు శృతి మల్హోత్రా ఎంతో ప్రయాణం చేసింది. ఎన్నో పాఠాలు నేర్చింది. ఎందరికో గుణపాఠాలు చెప్పింది. 'క్వెస్ట్ రిటైల్' గ్రూప్ సీయీవోగా ఎంతో పేరు తెచ్చుకుంది. 'శృతి మల్హోత్రా సీయీవో మాత్రమే కాదు ఎన్నో బ్రాండ్స్‌ను విజయవంతం చేసిన డ్రైవింగ్ ఫోర్స్' అంటాడు ఫ్యాషన్ కంపెనీ లకొస్టే ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, సీయీవో రాజేష్ జైన్. తన సక్సెస్‌కు కారణం తల్లిదండ్రులు అని చెబుతుంది మల్హోత్రా. చదువు చెప్పించడం నుంచి కలల సాధనలో వెన్నుదన్నుగా నిలవడం వరకు వారి పాత్ర ఎంతో ఉందని చెబుతోంది. 'వృత్తి జీవితంలో ఎంతోమంది మేల్ కొలీగ్స్‌తో పనిచేశాను. ఎప్పుడూ ఎవరితోటీ సమస్య రాలేదు. పురుషులతో సమానంగా స్త్రీలకు అవకాశం లేకపోవడమే అసలు సమస్య. మహిళలకు సమానావకాశాలు కల్పించడం విషయంలో ఎన్నోసార్లు పోరాడాను' అంటుంది మల్హోత్రా. 'మీరు ఎక్కడి నుంచి వచ్చారు అనేది ముఖ్యం కాదు. మీరు ఎక్కడికి వెళుతున్నారన్నది ముఖ్యం'అనేది శృతి మల్హోత్రాకు ఇష్టమైన మాట.

## నిద్రలేమి సమస్యా? అయితే ఇలా చేయండి!

ఆరోగ్యంగా ఉండటానికి సరైన తిండి, శరీరానికి తగిన వ్యాయామాలతో పాటు కంటినిండా నిద్ర కూడా అంతే అవసరం. అయితే కొంతమంది జీవన శైలి, మానసిక ఒత్తిడి కారణంగా సరిగా నిద్రపోవడం లేదు. అటువంటి వారు నిద్రమాత్రలకు బదులు ఆరోగ్య నిపుణులు సూచించిన కొన్ని పండ్లు తీసుకుంటే సరిపోతుంది. ఈ పండ్లను తీసుకోవడం వల్ల నిద్రలేమి సమస్య నుంచి సులభంగా ఉపశమనం పొందవచ్చు. అంతేకాకుండా దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా కూడా శరీరాన్ని రక్షించుకోవచ్చు.అరటి పండు..నిద్రలేమితో బాధపడుతున్న వారు పడుకునే సమయంలో అరటిపండును తీసుకోవడం మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిపండులో ఉండే గుణాలు శరీరంలోని ఒత్తిడిని సులభంగా తగ్గించి నిద్రను మెరుగుపరిచేందుకు సహాయపడతాయి. అంతేకాకుండా జీర్ణ వ్యవస్థను కూడా ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈరోజు అరటి పండ్లతోపాటు చెర్రీలను కూడా తీసుకోవడం వల్ల నిద్రలేమి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. కొంతమంది తరచుగా నిద్ర పోయినట్లే పోయి మేల్కొంటారు. అయితే ఇలాంటివారు చెర్రీస్‌తో తయారు చేసిన రసాన్ని తాగడం వల్ల మంచి ఫలితాలు పొందుతారు. అంతేకాకుండా ఈ రసాన్ని తాగడం వల్ల చర్మం కూడా ఎంతో ఆరోగ్యంగా ఉంటుంది.నిద్రను మెరుగుపరిచేందుకు పైనాపిల్ జ్యూస్ ఎంతగానో సహాయపడుతుంది. కాబట్టి నిద్రలేని సమస్యలతో బాధపడేవారు తప్పకుండా ఈ జ్యూస్‌ను తీసుకోవాలి. పైనాపిల్‌లో మెలటోనిన్, విటమిన్ సి, మెగ్నీషియం అధిక పరిమాణంలో లభిస్తాయి. కాబట్టి ప్రతిరోజు దీనితో జ్యూస్‌ని తీసుకోవడం వల్ల మంచి ప్రయోజనం ఉంటుంది. బొప్పాయి.. బొప్పాయిలో విటమిన్ సి, ఇ, ఫోలేట్, పొటాషియం వంటి పోషకాలు హాయిగా నిద్ర పోయేలా చేస్తాయి. నిద్ర లేమి సమస్యలతో ఇబ్బంది పడేవారు రాత్రి పూట బొప్పాయి తింటే మంచి ఫలితం ఉంటుంది.



# బడ్జెట్ అంచనాల్లో కోతలే తప్ప నిధులు ఏవీ

## సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు



విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో మాటల కోతలు, నిధుల కోతలు తప్ప ప్రజలకు ప్రాధాన్యత లేదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. శనివారం విజయవాడలోని బాలోత్సవ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో కలిసి ఆయన మాట్లాడారు. బడ్జెట్ అంచనాల్లో ప్రజలను పట్టించుకోలేదని, నిజాయితీ లేదని తెలిపారు. ఆదాయం పెరుగుతుందని చెప్పిన లెక్కలన్నీ మోసపూరితమని అన్నారు. అంచనాలు ఎక్కువచేసి చూపించి సవరణ అంచనాల్లో తగ్గించేస్తున్నారని, ప్రతిసారీ ఇదే జరుగుతోందని, ఇలాంటి లెక్కలు ప్రజలను మోసం చేయడానికి తప్ప మరొకటికాదని విమర్శించారు. రూ.15 వేల కోట్ల సొంత పన్నులు పెరుగుతాయంటే ప్రజలపై భారం వేయడమేనని అన్నారు. పన్నేతర ఆదాయం రూ.7 వేల కోట్ల నుండి రూ.19 వేల కోట్లకు పెంచారని, వాటికోసం భూములు అమ్ముతారా ఎర్రచందనం అమ్ముతారా ? సారా తాగించి తెస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని రాఘవులు నిలదీశారు. మొత్తం పన్నుల్లో కేంద్రం వాటా రూ.52 వేల కోట్ల నుండి రూ. 57 వేల కోట్లకు పెరుగుతుందని తెలిపారని, 15 ఏళ్లలో ఐదువేల కోట్ల రూపాయలు ఎప్పుడూ పెరగలేదని వివరించారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూ.10 వేల కోట్లు పెరుగుతున్నట్లు లెక్కల్లో చూపించారని గతంలోనూ ఇలా పెంచి చూపించడం సంవత్సరాంతంలో తగ్గించడం ప్రజలను మభ్యపెట్టడానికి కాదా ? అని ప్రశ్నించారు. సూపర్‌సిక్స్ పథకంలో బ్జడెట్ ప్రారంభంలోనే మూడు ఎగిరిపోయాయని, మిగిలిన మూడు పథకాలు సగం నిధులకే పరిమితం అయ్యాయని విమర్శించారు. అంటే లబ్ధిదారుల్లో కోత పెట్టడం, సంక్షేమ పథకాలు కుదించడం, లేదా బకాయిలు పెట్టడం వంటి చర్యలకు దిగుతారని అన్నారు. మహిళల నిధులు లేవని, యువతకు ఉపాధి లేదని అన్నారు. మొదటి సంతకం పెట్టిన డిఎస్‌సి ని మళ్లీ వాయిదా వేసిన ప్రభుత్వం వర్గీకరణను సాకుగా చూపడం సరికాదన్నారు. మొత్తం ఉద్యోగాలు ఎగ్గొంటేందుకు సాకుగా దీన్ని ఉపయోగించుకుంటున్నారని రాఘవులు ఆరోపించారు. రూ.48 వేల కోట్లు వ్యవసాయ బ్జడెట్ చూపించి 22 శాతం గ్రోత్‌రేట్ ఉంటుందని చెప్పడం ద్వారా కడుపునింపే మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టులో పోలవరానికి ఆరు వేల కోట్ల రూపాయలు చూపించారని, అది పూర్తవ్వాలంటే రూ.60 వేల కోట్లు అవసరం ఉంటుందని తెలిపారు. నిర్వాసితులకు రూ.30 వేల కోట్లపై బడి ఇవ్వాలని, అంచనాల పెరుగుదల ఉందని దానికి తగిన విధంగా కేటాయింపులు లేవని వివరించారు. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే వెలిగొండ, హంద్రీనీవా కూడా కేటాయింపులు సరిగా లేవని అన్నారు. రూ.1400 కోట్లు ఖర్చు పెడితే వెలిగొండ టన్నెల్ పూర్తవుతుందని, అలా చేయకుండా కాంట్రాక్టర్లకు కట్టబెట్టే కేటాయింపులు చేశారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మార్చి నుండి మే నెల వరకూ పొయ్యిమీద పెనంలా ఉంటుందని వార్తలు వస్తున్నాయని, ఇప్పటికే 54 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని, అంతేకాదని కోస్తా సహా తీవ్రపరిస్థితిని ఎదుర్కోబోతోందని?. అయినా బ్జడెట్లో ఎక్కడా ప్రజలను ఆదుకునే లెక్కలు కనిపించడం లేదని రాఘవులు ధ్వజమెత్తారు. ఐదేళ్లు వాళ్లు దోచుకున్నారు, ఇప్పుడు మేము దోచుకుంటామనే విధంగా ప్రభుత్వ తీరు ఉందని ఎద్దేవా చేశారు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కేంద్రం నుండి రాష్ట్రాలకు రావాల్సిన నిధుల్లో వాటాను పెంచాలని బ్జడెట్లో ఎక్కడా కేంద్రాన్ని కోరలేదని అన్నారు. ప్రస్తుతం కేంద్రం రాష్ట్రాలకు 32 శాతం వాటా ఇస్తోందని, దీన్ని 50 శాతానికి పెంచాలని అలా చేయకుండా రాష్ట్రాలను మోసం చేస్తుంటే నిధులు ఇవ్వాలని బ్జడెట్లో ప్రస్తావించకపోవడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. కేంద్రం 50 శాతం వాటా రాష్ట్రాలకు ఇస్తే ఎపిలో చాలా వరకూ సమస్యలు తీరుతాయని చెప్పారు. అయినా రాష్ట్రాల హక్కులను కేంద్రం కాలరాస్తున్నా దాని గురించి మాట్లాడకపోవడం అన్యాయమని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రజలకు ఉపయోగపడే పద్ధతిలో బ్జడెట్‌ను సవరించి నిధులు కేటాయింపులు చేయాలని రాఘవులు కోరారు. మూలధన వ్యయాన్ని తగ్గించుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, గత ప్రభుత్వంలోనూ ఇదే పద్ధతి అనుసరించారని రాఘవులు అన్నారు. పి 4 పేరుతో పేదవాళ్లను ధనవంతులు దత్తత తీసుకునే కార్యక్రమం పెట్టారని, అక్కడ ఒక 'పి' ఎగిరిపోయిందని తెలిపారు. రూ.20 వేల కోట్లు వయబులిటీగ్యాప్ ఫండిరగ్ పేరుతో మరో 'పి'ని ఎత్తేశారని అన్నారు. మొత్తంగా పి4 పేరుతో ప్రభుత్వం ప్రజల బాధ్యత నుండి తప్పుకునే కార్యక్రమం చేస్తోందన్నారు. పైగా వయబులిటీ గ్యాప్ ఫండిరగ్‌కు రూ.20 వేల కోట్లు కేటాయించారని, ఇవి ఉద్దేశపూర్వకంగా పెట్టుబడిదారులకు అప్పగించడమేనని స్పష్టం చేశారు. ఇది క్రోనీ క్యాపిటలిజానికి నిదర్శనమని రాఘవులు విమర్శించారు.

# బడ్జెట్‌లో సూపర్ సిక్స్‌కు నిధులేవీ

## మాజీ ఎంపి మార్గాని భరత్ విమర్శలు

అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కు మ్యాటర్ ఎక్కువ.. మీటర్ తక్కువ అని మాజీ ఎంపీ మార్గాని భరత్ అన్నారు. సూపర్ సిక్స్ హామీలకు అనుగుణంగా బడ్జెట్ ఎందుకు రూపొందించలేకపోయారు అని ప్రశ్నించారు. గత బ్జడెట్లో ప్రవేశ పెట్టిన అన్నదాత సుఖీభవ పథకంలో 20 వేల రూపాయలు రైతులందరికీ ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వలేదు అని క్వశ్చన్ చేశారు. 50 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ అందించాలంటే 11 వేల కోట్ల రూపాయలు ఖర్చవుతుంది.. మీరెంత కేటాయించారు అని మాజీ ఎంపీ భరత్ అడిగారు. ఇక, తల్లికి వందనం పథకంలో భాగంగా ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ ద్వితియ సంవత్సరం స్టూడెంట్స్ వరకు ఉన్న 87 లక్షల మంది విద్యార్థులకు .. 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది అని మాజీ ఎంపీ భరత్ రామ్ అన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం కేవలం 9400 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు.. ఎవరికి కోత విధిస్తారు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 20 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు.. నిరుద్యోగ భృతి ఎక్కడ.. దావోస్ లో ఒక్క రూపాయి అయినా పెట్టుబడులు సాధించారా అని మండిపడ్డారు. మహారాష్ట్ర ప్రభుత్వం 61 ఎంవోయూలు చేసుకుంది.. పక్కనే తెలంగాణలో 20 ఎంవోయూలు చేసుకున్నారు.. 1,61,000 కోట్లు రూపాయలు పెట్టుబడి సాధించారు అని మార్గాని భరత్ రామ్ అన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు

విజయవాడ : కూటమి ప్రభుత్వం తొలి బ్జడెట్ సంఖ్య ఘనం - కేటాయింపులు శూన్యమంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు గుప్పించారు. అంతా అంకెల గారడి అని - అభూత కల్పనగా చెప్పుకొచ్చారు. దశ - దిశ లేని.. పస లేని బడ్జెట్ ఇది అంటూ వ్యాక్యలు చేశారు. రాష్ట్రం గుల్ల.. బడ్జెట్ అంతా డొల్ల అని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారంటూ మండిపడ్డారు. ఇతర హామీలకు ఎగనామం పెట్టారని అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కాదని.. ముంచే ప్రభుత్వం అని తొలి బ్జడెట్‌తనే నిరూపితం అయ్యిందని తెలిపారు. సూపర్ సిక్స్ - సూపర్ ఎ÷-లాప్ అంటూ దుయ్యబట్టారు. అన్నదాత సుఖీభవ పథకానికి కేవలం రూ.6,300 కోట్లు కేటాయించడం అరకొరనే అని అన్నారు. రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఎదురుచూస్తుంటే రూ.11 వేల కోట్లు నిధులు కావాల్సి ఉంటే.. కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కోసం రైతులను నిరీక్షణకు గురి చేయడం అన్యాయమన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే ..ము ష్టి రూ.300 కోట్లు ధరల స్థిరీకరణ నిధికి ఇవ్వడం ద్రోహమే అని అన్నారు. తల్లికి వందనం పథకానికి నిధుల్లో కోత పెట్టారని. రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులకు కావాల్సింది రూ.12,600 కోట్లు అయితే.. రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. అంటే దాదాపు రూ.3 వేల కోట్ల మేర విద్యార్థుల సంఖ్య తగ్గించదలుచుకున్నారా అని ప్రశ్నించారు. దీపం 2 పథకానికి ఏడాదికి అవసరం అయిన నిధులు సంఖ్య రూ.4500 కోట్లుఅని తెలిపారు. బ్జడెట్‌లో ఉచిత సిలిండర్ల పథకానికి కేటాయింపులు రూ.2601 కోట్లు అని.. అంటే కోటిన్నర లబ్దిదారులు ఉండగా సగం మేర కోత పెట్టదలుచుకున్నారా అని నిలదీవారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదన్నారు. రూ.3 లక్షల కోట్ల బ్జడెట్‌లో నెలకు రూ.350 కోట్లు కేటాయించే పథకానికి నిధులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వానికి మనసు రాలేదన్నారు. నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకాన్ని మాయం చేశారన్నారు. కోటిన్నర మంది మహిళలను అన్యాయం చేశారని కామెంట్స్ చేశారు. రూ.10 లక్షల వరకు ఉచిత రుణాలు అని చెప్పి ఒక్క రూపాయి కేటాయించకుండా డ్వాక్రా మహిళలను మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతి పథకం ఊసే లేదని... జాబ్ క్యాలెండర్ ప్రస్తావనే లేదన్నారు. నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఇస్తామని చెప్పి బ్జడెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించ కుండా 50 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను వంచించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధానికి ఒక్క రూపాయి కేటాయించకుండా అప్పులతోనే అమరావతి కట్టాలని చూడటం ప్రభుత్వ అవివేకానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసి , ఎన్నికల హామీలను గాలికి వదిలేసి మసి పూసి మారేడు కాయ చేశారన్నారు. ఈ బ్జడెట్‌లో విజన్ లేదని.. విజ్డం లేదని.. కేవలం ఇంద్రజాలమే అని అన్నారు. మిషన్ లేదు మీనింగ్ లేదు కేవలం మహేంద్రజాలమే అంటూ షర్మిల వ్యాఖ్యలు చేశారు.

# భాజాపా పాలనలో అణచివేత విధానాలు

హైదరాబాద్ : సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్య్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. భాజపా పాలనలో దేశంలో అన్ని విధాలుగా అణచివేత కొనసాగుతోందని ఆరోపించారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తమ్ మాట్లాడారు. ఇప్పుడు జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమం అవసరమని వివరించారు. రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. కుటుంబ సర్వేలో పాల్గొనని కేసీఆర్ కుటుంబం కూడా సామాజిక న్యాయం గురించి మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు. ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని.. ప్రచారం చేయడంలో కొంత వెనుకబడిపోయామని తెలిపారు. దేశం మొత్తంలో తెలంగాణలోనే ఈ ఏడాది ఎక్కువ ధాన్యం పండించినట్లు పేర్కొన్నారు. అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని.. ఇవన్నీ జనంలోకి తీసుకెళ్లి ప్రచారం చేసుకోవాలని వివరించారు. పీసీసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డీ లిమిటేషన్‌పై అమిత్‌షా ప్రకటన మోసపూరితం

## సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు

విజయవాడ : పార్లమెంటు సీట్ల పునర్విభజనపై అమిత్‌షా చేసిన ప్రకటన పచ్చి మోసపూరితమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ సహా దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గించబోమన్న మాటలో నిజాయితీ లేదని, దీనిపై అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఉమ్మడి అభిప్రాయం మేరకు అమోదయోగ్య పక్రియ చేపట్టాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు పిలుపునిచ్చారు. బిజెపి పాలకులు వారు కోరుకున్న రాష్ట్రాలకు సీట్లు పెంచుకోవడానికే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. జానాభా ప్రాతిపదికన విభజన చేస్తామని చెబుతున్నారని, అలా చేస్తే దేశం కోసం జనాభాను నియంత్రించి అభివఅద్ధికి దోహదపడిన రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, దేశాన్ని పట్టించుకోకుండా జనాభాను పెంచిన రాష్ట్రాలకు ఇన్సెంటివ్ ఇచ్చినట్లు అవుతుందని వివరించారు. దీనిపై ఇప్పటికే పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, తమిళనాడు సిఎం కూడా అదే ఆందోళన వ్యక్తం చేశారని, అంతకుముందు ఇతర ముఖ్యమంత్రులూ ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారని తెలిపారు. 'మీ సీట్లు తగ్గవు, ఇతరులకు పెరుగుతాయి' అని షా చెప్పడం పచ్చిమోసమన్నారు. పార్లమెంటు సీట్లు పెంచాలనుకుంటే నిష్పత్తి ప్రకారం పెంచొచ్చని, లేదా ఇతర పద్ధతులు ఏమైనా ఉంటే వాటిని కూడా పరిశీలించొచ్చని రాఘవులు సూచించారు. ఈ విషయంలో కేంద్రం ఏకపక్షంగా ముందుకు వెళుతోందని అన్నారు. మన రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కూడా వాటి వైఖరి ప్రకటించాలని, ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీలు బిజెపికి వంతపాడుతారా ? లేదా పార్లమెంటు సీట్లు తగ్గినా ఫర్వాలేదంటారా ? ప్రజలకు చెప్పాలని అడిగారు. గత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా తన వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని తెలిపారు. ఈ విషయంలో కేంద్రం అందరికీ న్యాయమైన పద్ధతి అనుసరించాలని తెలిపారు. సీట్ల పెంపు సంఖ్యలో దామాషా పద్ధతి అనుసరిస్తే అన్ని రాష్ట్రాలకు మంచిదని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీట్లు పెరుగుతాయని చెబుతున్నారని, ఎక్కడ పెరుగుతాయో ? ఎలా పెరుగుతాయో చెప్పాలని ప్రశ్నించారు. అమిత్‌షా చెప్పిన దానిలో దామాషా పద్ధతి లేదని రాఘవులు స్పష్టం చేశారు.

# ప్రజల వద్ద రూ.6400 కోట్ల విలువైన 2వేల నోట్లు

న్యూఢిల్లీ : దేశంలో రూ.2వేల విలువైన కరెన్సీ నోటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉపసంహరించుకుని దాదాపు 20 నెలల పైనే అయినా ఇంకా రూ.6400 కోట్ల విలువైన నోట్లు ప్రజల చేతుల్లోనే ఉన్నాయని తాజాగా ఆర్‌బీఐ వెల్లడించింది. చలామణీలో ఉన్న వాటిల్లో 98.18 శాతం నోట్లు తిరిగి బ్యాంకుల వద్దకు చేరినట్లు కేంద్ర బ్యాంకు తెలిపింది. రూ.2వేల విలువైన నోటును ఉపసంహరించు కుంటున్నట్లు 2023 మే 19న ఆర్‌బీఐ ప్రకటించింది. ఆ నిర్ణయం వెలువడే నాటికి రూ.3.56 లక్షల కోట్ల విలువైన నోట్లు చలామణీలో ఉన్నాయి. తొలుత బ్యాంకుల్లో నోట్ల మార్పిడి/డిపాజిట్‌కు ప్రజలకు 2023 సెప్టెంబర్ 30 వరకు అవకాశం ఇచ్చారు. అనంతరం అదే ఏడాది అక్టోబర్ 7 వరకు ఆ గడువును పొడిగించారు. ఆ తర్వాత నుంచి ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను స్వీకరిస్తున్నారు. అలా ఫిబ్రవరి 28, 2025 వరకు 98.18 శాతం నోట్లు బ్యాంకులను చేరినట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. ఇంకా రూ.6471 కోట్ల నోట్లు ప్రజల వద్దే ఉన్నట్లు తెలిపింది. ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాల వద్ద నోట్లను మార్పిడి/ డిపాజిట్ చేసుకోవచ్చని కేంద్ర బ్యాంక్ తెలిపింది. రీజనల్ ఆఫీసులకు చేరుకోలేనివారు పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఆయా కార్యాలయాలకు పంపొచ్చని పేర్కొంది. హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, బేల్‌పుర్, భోపాల్, భువనేశ్వర్, ఛండీగఢ్, చెన్నై, గువాహటి, జైపుర్, జమ్మూ, కాన్పుర్, కోల్‌కతా, లఖ్‌నవూ, ముంబయి, నాగ్‌పుర్, దిల్లీ, పట్నా, తిరువనంతపురంలో ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి.

# మామునూర్ ఎయిర్‌పోర్ట్ ఘనత మాదే

## కాంగ్రెస్, బిజెపిల పరస్పర ఘర్షణ

వరంగల్ : మామునూర్ ఎయిర్‌పోర్టు ప్రాంగణం దగ్గర తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. మామునూరు ఎయిర్ పోర్ట్‌కు ఆమోదం రావడంతో కాంగ్రెస్, బీజేపీ ఆధ్వర్యంలో వేరువేరుగా సంబరాలు చేసుకుంటున్నారు. ఒకే సమయంలో ఎయిర్ పోర్ట్ ప్రధాన గేటు వద్దకు కాంగ్రెస్, బీజేపీ నేతలు.. కార్యకర్తలు చేరుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాలు భారీగా వచ్చారు. దీంతో.. ఇరు పార్టీల నేతలు ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు. కాగా.. కార్యకర్తలు, నాయకుల మధ్య తోపులాట, ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న పోలీసులు.. అక్కడికి చేరుకుని శాంతింప చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరోవైపు.. బీజేపీ నేతలు ప్రధాని మోడీకి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. అటు.. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి అదే చోట పాలాభిషేకం చేసేందుకు కాంగ్రెస్ నేతలు యత్నించారు. దీంతో.. రెండు వర్గాల మధ్య వాగ్వాదం తోపులాట జరిగింది. కాగా.. మామునూరులో కొత్త విమానాశ్రయం నిర్మాణానికి కీలక ముందడుగు పడిన సంగతి తెలిసిందే.. ఎయిర్‌పోర్ట్ అభివృద్ధిపై గత కొంతకాలంగా కొనసాగుతున్న కసరత్తులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మామునూరును విమానాశ్రయంగా అభివృద్ధి చేయాలని గతంలోనే ప్రతిపాదనలు పంపగా, తాజాగా కేంద్రం దీనికి అంగీకారం తెలిపింది. ఈ నిర్ణయంతో వరంగల్ ప్రాంతానికి ప్రయాణ సౌకర్యాలు మరింత పెరగనున్నాయి. విమాన ప్రయాణాల విస్తరణ, వ్యాపారం, పర్యాటకం అభివృద్ధికి మామునూరు ఎయిర్‌పోర్ట్ కీలకంగా మారనుంది. కేంద్రం అనుమతినిచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని పనులను వేగంగా ప్రారంభించనున్నట్లు సమాచారం.

# కూటమి ప్రభుత్వ వంచన బయటపడింది

## మాజీమంత్రి గుడివాడ విమర్శలు

విశాఖపట్టణం : ఎన్నికల ముందు హలో ఏపీ.. బైబై వైసీపీ అని విస్తృత ప్రచారం చేసిన కూటమి పార్టీలు వంచన చూసిన తర్వాత హలో ఏపీ.. కూటమి పెట్టింది టోపీ అని ప్రజలు మాట్లాడుకునే పరిస్థితి ఏర్పడిందని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చేందుకు చేసిన అసాధ్యమైన వాగ్దానాలు మోసపూరితమైనవని బ్జడెట్ కేటాయింపులతో తెలిపోయిందని పేర్కొన్నారు. ఏపీ మ్యాప్ లో అమరావతి తప్ప వెనుకబడ్డ రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలు లేవు అనే విధానంలో కేటాయింపులు చేయడం అభ్యంతరకరమని వైసీపీ నేత అమర్నాథ్ అన్నారు. ఇక, ఉచిత బస్సు సంక్రాంతికి వస్తుందని చెబితే ఆ పేరు మీద సినిమా వచ్చిందే తప్ప బస్సు మాత్రం రో÷-డడెక్క లేదని గుడివాడ అమర్నాథ్ ఆక్షేపించారు. ప్రజలకు జీవిత కాలం గుర్తుండిపోయే విధంగా చంద్రబాబు వాత పెట్టారని ఎద్దేవా చేశారు. గ్రామాల్లోకి వెళితే మహిళలు తిరగబడేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కేసులకు భయపడి ఇంట్లో కూర్చునే పరిస్థితి వైసీపీ నాయకత్వానికి లేదన్నారు అమర్నాథ్.

# ముగిసిన శ్రీశైలం బ్రహ్మోత్సవాలు

శ్రీశైలం : శ్రీశైలంలో ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1 వరకు 11 రోజులపాటు జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిశాయి. అశ్వవాహన సేవ, పుష్పఉత్సవం, శయనోత్సవం, ఏకాంత సేవలు చివరి రోజు చేశారు. అందరి కృషితో శివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యాయని శ్రీశైల దేవస్థానం ఇఒ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. పరిపాలన విభాగ భవనంలో నిర్వహించిన ముగింపు సమావేశంలో ఇఒ మాట్లాడుతూ.. ఉత్సవాల్లో యాత్రికులకు అన్ని సదుపాయాలూ కల్పించామని తెలిపారు. మహాశివరాత్రి ఒక్కరోజే 1,05,906 మంది యాత్రికులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారని తెలిపారు. గత ఏడాది 1,00,950 మంది దర్శించుకున్నారన్నారు. మహాశివరాత్రి రోజున ఇంత ఎక్కువ సంఖ్యలో భక్తులు ఆలయాన్ని సందర్శించడం ఇదే మొదటిసారి అని తెలిపారు. సమావేశంలో దేవస్థానం వైదిక కమిటీ, దేవస్థానం అన్ని శాఖల అధికారులు, అన్ని విభాగాల పర్యవేక్షకులు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజామోదంగా బడ్జెట్ పద్దు: కందుల దుర్గేశ్

రాజమండ్రి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ ప్రజామోదంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాజమండ్రిలో మంత్రి కందుల దుర్గేష్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్ పై ప్రతిపక్షాలు ఏదో విమర్శించాలని తప్ప ఏమీ లేదని పేర్కొన్నారు.. అలాగే, అన్ని రంగాలకు, పథకాలకు బ్జడెట్ లో కేటాయింపులు ఆశోధనకంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. గతంలో పర్యాటక శాఖ మంత్రులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లను దూషించడానికి పని చేశారు అని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఇక, పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి నేను కృషి చేస్తున్నాను అని మంత్రి దుర్గేష్ చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక పాలసీ ద్వారా పెట్టుబడులు భారీగా వచ్చే అవకాశం ఉంది.. ఇందు కోసం ప్రాంతాల వారీగా సమ్మిట్ లు పెడుతున్నాం అన్నారు. ఈ నెల నాలుగు, ఐదు, ఆరు తేదీల్లో జర్మనిలో పర్యటక శాఖ సమ్మిట్ ఉంది.. ఆ మీటింగ్ లో పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

# శరవేగంగా బులలెట్ ట్రైన్ పనులు

న్యూఢిల్లీ : బుల్లెట్ రైలు సహా, అహ్మదాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులు త్వరితగతిన జరుగుతున్నాయని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణ అన్నారు. శనివారం గుజరాత్‌లోని ఆనంద్‌లో బుల్లెట్ రైలు ప్రాజెక్టు పనులను అధికారులతో కలిసి సమీక్షించిన ఆయన.. నిర్మాణ పనులు వేగంగా చేపడుతున్న కార్మికులను ప్రశంసించారు. 360 కిలోమీటర్ల మేర ప్రాజెక్ట్ పూర్తయ్యిందన్న ఆయన.. బుల్లెట్ ట్రైన్ ఎప్పుడు పట్టాలెక్కనుందనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ముంబయి- అహ్మదాబాద్ బు÷-లలెట్ రైలు ప్రాజెక్ట్ కోసం నిర్మిస్తున్న 200 మీటర్ల పొడవైన స్టీల్ వంతెనను కేంద్ర మంత్రి సందర్శించారు. ఈ బ్రిడ్జ్ బరువు 1100 టన్నులకు పైగా బరువు ఉంటుందని తెలిపారు. టాటా, జేఎస్‌డబ్ల్యూ, సెయిల్ వంటి ప్రముఖ తయారీదారుల నుంచి ఉక్కును సేకరించి ఈ అధిక నాణ్యత గత సామగ్రిని ప్రాజెక్ట్ కోసం వినియోగించినట్లు ఆయన తెలిపారు. ఈ వంతెన కోసం పని చేస్తున్న శ్రామికులు, ఇంజనీర్లు గతంలో చీనాబ్, అజీ బ్రిడ్జ్ నిర్మాణంలో పనిచేశారని తెలిపారు. ఉద్ధవ్ ఠాక్రే హయాంలో ఈ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ఎటువంటి సహకారం అందలేదన్న ఆయన.. ప్రస్తుతం ఉన్న దేవేంద్ర ఫడణవీస్ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. ఉద్ధవ్ ప్రభుత్వం వల్ల ఈ ప్రాజెక్ట్ రెండున్నరేళ్లు ఆలస్యం అయ్యిందన్నారు. బు÷-లలెట్ ప్రాజెక్ట్ కారిడార్ పొడవు 508 కిలోమీటర్లు.

# కడుపు నొప్పి పేరుతో పోసాని డ్రామా: సిఐ

రాజంపేట : కడుపు నొప్పి పేరుతో పోసాని డ్రామా ఆడారని రైల్వేకోడూరు సిఐ తెలిపారు. అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్‌జైలులో ఉన్న సినీనటుడు పోసాని కృష్ణమురళి స్వల్ప అస్వస్థతకు గురయ్యారని, ఆయనను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే దీనిపై రైల్వే కోడూరు రూరల్ సీఐ వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడారు. కడుపు నొప్పి అని పోసాని డ్రామా ఆడారని సీఐ తెలిపారు. 'పోసాని అడిగిన అన్ని పరీక్షలు చేయించాం. తనకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి, కడప రిమ్స్ వైద్యులు ధ్రువీకరించారు'.. అని సీఐ చెప్పారు. అందుకే పోసానిని తిరిగి రాజంపేట సబ్‌జైలుకు తరలించినట్లు వెల్లడించారు.

# ఢిల్లీలో కాలుష్య నివారణకు చర్యలు

## 15 ఏళ్లు పైబడ్డ వాహనాలకు నో పెట్రోల్


న్యూఢిల్లీ : దేశ రాజధాని దిల్లీ లో కాలుష్య నివారణకు చ ర్యలు మొదలయ్యాయి. ఇందులో బాగంగా కొత్తగా కొలువుదీరిన కొత్త ప్రభుత్వం కీలక నిర్ణయాలు ప్రకటించింది. కాలుష్య కట్టడి చర్యల్లో భాగంగా శనివారం పర్యావరణ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో అధికారులు భేటీ అయ్యారు. 15 ఏళ్లు పైబడిన వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో ఇంధనం పోయకూడదంటూ ఈ సందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. 'పెట్రోల్ బంకుల వద్ద గాడ్జెట్‌లు ఏర్పాటు చేస్తాం. 15 ఏళ్లు పైబడిన వాహనాలను అవి గుర్తిస్తాయి. దాంతో వాటికి ఇంధనం అందదని మంత్రి వెల్లడించారు. ఈ ఆంక్షలకు సంబంధించి కేంద్ర పెట్రోలియం శాఖకు సమాచారం ఇస్తామని తెలిపారు. అలాగే ఎత్తైన భవనాలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాల్లో తప్పకుండా యాంటీ స్మోగ్ గన్లను అమర్చాలని వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 90 శాతం సీఎన్‌జీ బస్సులను దశలవారీగా ఉపసంహరించుకొని, ఎలక్ట్రిక్ బస్సులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతిఏటా శీతాకాలం సమయంలో దిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుపోతోంది. వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాత్కాలిక చర్యలకే ప్రాధాన్యమిస్తున్నాయి తప్పితే శాశ్వత చర్యలపై దృష్టి సారించడం లేదు. దాంతో నగరవాసులు స్వచ్ఛమైన గాలి అందక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విద్యా సంస్థలను మూసి వేయాల్సి వస్తోంది. విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దాంతో జనజీవనం అస్తవ్యస్తమవుతోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే ప్రధాన అంశమైంది. కాలుష్య కట్టడికి ఆప్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదంటూ ప్రచారంలో భాగంగా భాజపా విమర్శలు గుప్పించింది. ఇప్పుడు అధికారంలోకి రాగానే ఆ దిశగా పలు చర్యలు ప్రారంభించింది. కొత్త ప్రభుత్వం కేంద్రం తీసుకువచ్చిన తుక్కు విధానాన్ని సమర్థవంతంగా అమలుచేయనున్నట్లు తెలుస్తోంది. తుక్కు విధానం వల్ల ఫిట్‌నెస్ లేని వాహనాలకు స్వస్తి పలకడంతో పాటు కాలుష్యం తగ్గడానికి దోహదపడనుంది.




# రౌడీ బాయ్.. శ్రీలీలతో భారీ కాంబినేషన్

## వీడి.12తో ప్రేక్షకుల ముందుకు..?

రౌడీ బాయ్ 'విజయ్ దేవరకొండ' హీరోగా గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న సినిమా 'వీడి12'. ఈ సినిమాలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. 2025 సమ్మర్‌లో రిలీజ్ కానున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇప్పటికే రిలీజైన ఓ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ లుక్ అందరిని తెగ ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే మూవీ టీమ్ అప్డేట్స్‌తో హైప్ క్రియేట్ చేయాలనీ భావిస్తోంది. అయితే ఈ చిత్ర మేకర్స్ చేసిన ప్లాన్‌కి మీ మైండ్ బ్లైండ్ కావాల్సిందే. ఇంతకీ ఈ మూవీ మేకర్స్ ఎం ప్లాన్ చేశారంటే.. ఈ సినిమా టైటిల్ కూడా ఇంకా రివీల్ కాకపోవడంతో మేకర్స్ టైటిల్ టీజర్‌ని విడుదల చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే ఈ టీజర్‌కి గాడ్ ఆఫ్ మాసెస్ బాలకృషని వాయిస్ ఓవర్ ఇచ్చేందుకు సంప్రదించారట మేకర్స్. దీనికి ఆయన కూడా సానుకూలంగా స్పందించారట. దీంతో రౌడీ బాయ్ ప్లస్ గాడ్ ఆఫ్ మాసెస్ కాంబినేషన్‌లో టీజర్ ఊహించుకుంటేనే గూస్ బంప్స్ వస్తున్నాయి అంటున్నారు ఫ్యాన్స్. 'మళ్ళీ రావా', 'జెర్సీ' వంటి సినిమాలతో ఫీల్ గుడ్ ఎమోషనల్ సినిమాలు అందించిన గౌతమ్ తిన్ననూరి ఈ సారి యాక్షన్ జోనర్ లోకి షిఫ్ట్ అయ్యాడు. ఈ సినిమా పోస్టర్ చూస్తేనే తెలిసిపోతుంది. ఇక విజయ్ దేవరకొండ కూడా ఈ సినిమాపై ఫుల్ కాన్ఫిడెన్స్‌తో ఉన్నాడు. ఇది మంచి కంబ్యాక్ ఫిల్మ్ కాబోతుందని విశ్లేషకుల మాట. ఈ గ్యాప్‌లో గౌతమ్ మరో చిన్న ప్రాజెక్ట్ తో థియేటర్ల ముందుకి రానున్నాడు. నూతన నటీనటులతో 'మ్యూజిక్' అనే సరికొత్త చిత్రాన్ని ఈ ఏడాది డిసెంబర్ చివర్లో తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. కానీ.. వాయిదా పడే అవకాశాలు ఉన్నాయి. ఈ సినిమాకి సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందించనుండటం విశేషం.



# కడపకు వెళ్లనున్న రాంచరణ్.. కారణమిదే..!

టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ ప్రస్తుతం గేమ్ ఛేంజర్ సినిమాతో ఫుల్ బిజీగా ఉన్నాడని తెలిసిందే. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లోస్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం 2025 జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటికే ప్రమోషనల్ ప్లాన్‌తో ఫుల్ బిజీగా ఉంది గేమ్ ఛేంజర్ టీం. కాగా రాంచరణ్ ప్రఖ్యాతి గాంచిన ఏపీలోని కడప దర్గాను సందర్శించనున్నాడు. తాజా సమాచారం ప్రకారం నవంబర్ 18న జరుగనున్న 80వ దర్గా నేషనల్ ముషైరా ఘజల్ ఈవెంట్‌కు రాంచరణ్ ముఖ్యఅతిథిగా హాజరుకాబోతున్నాడు. ఈవెంట్‌కు సంబంధించిన పూర్తి వివరాలపై త్వరలోనే క్లారిటీ రానుందని టాక్. మరోవైపు రాంచరణ్ ఉప్పెన డైరెక్టర్ బుచ్చిబాబు సానతో చేయబోయే ఆర్‌సీ 16 షూటింగ్‌లో జాయిన్ కావాల్సి ఉంది. ఆర్‌సీ 16 మైసూర్ షెడ్యూల్‌కు సంబంధించిన కొత్త అప్‌డేట్ రావాల్సి ఉంది. గేమ్ ఛేంజర్‌లో బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాజోలు సుందరి అంజలి, నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# సూర్య 44పై ఎంతో ఎక్జయింటింగ్

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు డైరెక్ట్ చేస్తున్న సూర్య 44. ఈ సినిమా ఎలా ఉండబోతుందో ఓ ఇంటర్వ్యూలో కార్తీక్ సుబ్బరాజు క్లారిటీ ఇచ్చేశాడు. సూర్య 44 గ్యాంగ్‌స్టర్ మాత్రమే కాదు. ఇది చాలా యాక్షన్ పార్ట్‌తో కూడిన ప్రేమకథ. సూర్య అండ్ పూజా హెగ్డే లాంటి నటీనటులతో లవ్ స్టోరీ చేస్తున్నానని చాలా ఎక్జయిట్ అయ్యానంటూ చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ కామెంట్స్ సినిమా ఎలా ఉండబోతుందో చెప్పకనే చెబుతూ సినిమా క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తుండగా.. పాపులర్ మాలీవుడ్ యాక్టర్ జోజు జార్జ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రానిక ఇసంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పీరియాడిక్ వార్ అండ్ లవ్ నేపథ్యంలో రాబోతున్న ఈ మూవీకి తిరు, 24, పేటా ఫేం సినిమా టోగ్రఫర్‌గా పనిచేస్తున్నాడు. సూర్య హెూంబ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనున్నారు. ఈ చిత్రాన్ని మేకర్స్ 2025 పొంగళ్ కానుకగా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు . ఈ మూవీకి సంబంధించి ఇప్పటికే అండమాన్ ఐలాండ్‌లో లాంగ్ షెడ్యూల్‌ను పూర్తి చేసిన టీం.. పోర్ట్ బ్లెయిర్‌లో యాక్షన్ సీక్వెన్స్‌తోపాటు సూర్య, పూజాహెగ్డేపై వచ్చే సాంగ్స్‌ను చిత్రీకరించినట్టు ఇన్‌సైడ్ టాక్.

# తమిళ సినిమా రికార్డుగా ది గోట్


కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం ది గోట్. దళపతి 68గా తెరకెక్కిన ఈ చిత్రానికి వెంకట్ ప్రభు దర్శకత్వం వహించాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. ఈ మూవీ సెప్టెంబర్ 5న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టింది. ది గోట్ 2024 (ఇప్పటివరకు)లో హయ్యెస్ట్ గ్రాసర్ సాధించిన తమిళ సినిమాగా రికార్డుల్లో నిలిచింది. ఓవర్సీస్, కర్ణాటక, నార్తిండియా, వరల్డ్‌వైడ్‌గా ఇదే ట్రెండ్‌ను క్రియేట్ చేయడం విశేషం. ఆడియో లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్స్, ప్రమోషనల్ టూర్స్, ఓవర్సీస్ ప్రమోషన్స్, నార్తిండియా మల్టీప్లెక్స్ విడుదల లాంటివేమీ లేకుండా.. 4 వీక్ ఓటీటీ అగ్రిమెంట్‌తో వరల్డ్‌వైడ్‌గా రూ.460 కోట్లు గ్రాస్ సాధించి అరుదైన రికార్డుతో వార్తల్లో నిలిచింది ది గోట్. విజయ్ క్రేజ్ ఎలా ఉందో చెప్పేందుకు ఈ ఒక్క ఉదాహరణ చాలనడంలో ఎలాంటి సందేహం లేదు. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కించగా.. యువన్ శంకర్ రాజా మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించాడు.





# నయన ప్రేమకథ అలా మొదలైంది..?

అగ్ర నాయిక నయనతారను ఆమె అభిమానులు లేడీ సూపర్‌స్టార్ అని గర్వంగా పిలుచుకుంటారు. బుల్లితెర ప్రయోక్తగా కెరీర్‌ను మొదలుపెట్టి అగ్ర కథానాయికగా ఎదిగిన ఆమె ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. ఈ నేపథ్యంలో 'నయనతార: బీయాండ్ ది ఫెయిరీటేల్' పేరుతో ఆమె విజయవంతమైన సినీ ప్రస్థానాన్ని ఆవిష్కరిస్తూ రూపొందిన డాక్యుమెంటరీ త్వరలో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది. ఇందులో ఆమె వ్యక్తిగత, సినీ జర్నీకి సంబంధించిన అనేక ఆసక్తికరమైన అంశాలను పొందుపరిచారు. తమిళ దర్శకుడు విఘ్నేష్ శివన్‌తో నయనతార ప్రేమాయణం, పెళ్లి వరకు సాగిన వారి ప్రయాణాన్ని కూడా ఈ డాక్యుమెంటరీలో వివరించారని తెలిసింది. ఈ సందర్భంగా విఘ్నేష్ శివన్‌తో తాను ప్రేమలో పడిన క్షణాలను నయనతార గుర్తు చేసుకుంది. విఘ్నేష్‌శివన్ దర్శకత్వం వహించిన 'నానుమ్ రౌడీదాన్' (2015) సెట్స్‌లో తొలిసారి వీరిద్దరూ కలుసుకున్నారు. నయనతార మాట్లాడుతూ 'పాండిచ్చేరిలోని ఓ మారుమూల ప్రాంతంలో షూటింగ్ పెట్టారు. విజయ్ సేతుపతి మీద సీన్స్ షూట్ చేస్తున్నారు. అప్పుడే నేను దూరంగా విఘ్నేష్ శివన్‌ను గమనించా. మోముపై చెరగని చిరునవ్వు, సన్నివేశాన్ని వివరించే శైలి, దర్శకుడిగా అతని ప్రత్యేకమైన పనితీరు నన్ను ఆకట్టుకుంది. ఆ క్షణంలోనే అతని ప్రేమలో పడిపోయా' అని నయనతార చెప్పింది. దాదాపు ఏడేళ్ల సుదీర్ఘ ప్రేమాయణం అనంతరం 2022 జూన్ 9న ఈ జంట వివాహం చేసుకున్నారు. ఈ దంపతులు సరోగసీ విధానం ద్వారా ఉయిర్, ఉలగం అనే కవల పిల్లలకు తల్లిదండ్రులయ్యారు.




# దేవర-2పై అనుమానాలొద్దు

ఎన్టీఆర్ 'దేవర' సినిమా థియేటర్ రిలీజ్ 50 రోజులు పూర్తి చేసుకుంది. ఓటీటీ స్ట్రీమింగ్ తర్వాత థియేటర్‌లలో రన్ అయ్యి 50 రోజులు పూర్తి చేసుకున్న 'దేవర' సినిమా అరుదైన రికార్డ్‌ను సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద రూ.500 కోట్లకు పైగా వసూళ్లు చేసిందని సమాచారం అందుతోంది. టాలీవుడ్ టాప్ చిత్రాల జాబితాలో నిలిచిన 'దేవర' సినిమాకు పార్ట్ 2 అవసరం లేదనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. దర్శకుడు కొరటాల శివ, హీరో ఎన్టీఆర్ సైతం అదే ఫీల్ అవుతున్నారేమో అంటూ కొందరు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్ మాత్రం ఆ ప్రచారంను తిప్పి కొడుతున్నారు. రూ.500 కోట్ల వసూళ్లు సాధించిన సూపర్ హిట్ సినిమాకి సీక్వెల్ చేయకుండా ఎలా వదిలేస్తారంటూ వారు ప్రశ్నిస్తున్నారు.


Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com